ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 157 పేజీలు: 10+4 వెల: 6.50

## టెక్సాస్‌లో జలప్రళయం: 82 మంది మృతి

పంజాబ్‌లో ఘోరప్రమాదం: ఎనిమిది మంది మృతి

5లో

# శాంతిభద్రతల్లో ఏపి ఆదర్శం



సోమవారం టెక్నాలజీ, రియల్ టైమ్ గవర్నెన్స్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## టెక్నాలజీతో క్రైమ్‌రేట్ తగ్గించాలి

### పిడుగులుపడేచోట ముందుగా సైరన్ హెచ్చరికలు

### ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

### రియల్‌టైమ్ గవర్నెన్స్ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సాంకేతిక సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం, దర్యాప్తు నిమిత్తం, షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ టెక్నాలజీని అన్ని విభాగాల్లో వినియోగించాలన్నారు, నేర నియంత్రణలో డ్రోన్ల వినియోగం మంచి

>>2

# ప్రపంచశాంతిలో 'బ్రిక్స్' కీలకం

### ఉగ్రవాదులపై ఆంక్షలకు వెనుకంజ వేయలేం

### గ్లోబల్‌సౌత్‌లో ఉగ్రనిర్మూలన ఉమ్మడి లక్ష్యం

### 'బ్రిక్స్' ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోడీ

### 2026లో భారత్‌లో శిఖరాగ్ర సదస్సు



బ్రిక్స్ దేశాధినేతలతో ప్రధాని మోడీ

2లో

## మన్యం జిల్లాలో భారీ వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, జూలై 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మన్యం జిల్లలో వర్షాలు కురుస్తున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆ జిల్లా ఇంచార్జ్ మంత్రికింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు.ఆ మేరకు ఇక్కడి ఆయన కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు అనుక్షణం జాగ్రత్తగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. వరద నిర్వహణ

>>2



## నేడు తేరుచుకోనున్న శ్రీశైలం క్రస్ట్‌గేట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,జులై 7,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్ రెడియల్ క్రస్ట్‌గేట్లు నేడు తెరుచుకోనున్నాయి.జలాశయంకు అత్యధిక క్యూసెక్కుల నీరు చేరడంతో గరిష్టస్థాయి చేరుకుంటున్నాయి.ఈ నేపథ్యంలోనే డ్యాం క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలంకు రానున్నారు.ఈ క్రమంలోనే నీటినిల్వలు సోమవారం సాయంత్రం 6గంటల సమాయానికి 880.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 192.5300 టియంసిలుగా నమొదు అయింది.ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జలాశయాల నుండి వరద నీరు వచ్చి చేరుతుండడంతో

>>2




## జనగణన అంతా డిజిటల్!

### ప్రత్యేక యాప్, ప్రత్యేక పోర్టల్ రూపకల్పన

**న్యూఢిల్లీ, జూలై 7:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన జన గణనలో ప్రజలే స్వయంగా వివరాలు పొందుపుచుకునే సౌలభ్యం కల్పిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. దేశ ప్రజల ఇళ్ల వివరాల సేకరణకు సంబంధించిన హెచ్ఎల్ఓ గణనతో పాటు జనగణన సమాచారాన్ని సేకరించేందుకు ఇదే పోర్టల్‌ను వినియోగించనుంది. జనగణనలో భాగంగా తొలి విడతలో హెచ్ఎల్ఓ గణన జరుగుతుంది. హెచ్ఎల్ఓ అంటే హౌజ్ లిస్టింగ్ అండ్ హౌజింగ్ సెన్సస్. ఈ గణనలో దేశ

>>2

## రూ.100కే వారసత్వ భూముల రిజిస్ట్రేషన్

### ఆస్తి విలువ రూ.10లక్షలు పైన ఉంటే వెయ్యి రూపాయలు స్టాంప్ డ్యూటీ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్‌లు ) రిజిస్ట్రేషన్‌లు గ్రామ/వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో త్వరలో జరగనున్నాయి. ఈ దిశలో ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ సమీక్షా సమావేశంలోను తక్షణం ఈ విధానం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్‌లపై సీఎం చంద్రబాబు మేరకు అధికారులు కార్యచరణకు సన్నద్ధమవుతున్నారు.సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ.10లక్షల లోపు ఉంటే రూ.100, ఆపైన ఉంటే రూ.1,000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ/వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. మిగిలిన వాటిని యథావిధిగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు తహసీల్దారుకు దరఖాస్తుచేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. వీటికి మ్యుటేషన్‌లు సకాలంలో జరగడం లేదని, తహసీల్దారు కార్యాలయాల సిబ్బంది పదేపదే తిప్పుతున్నారన్న ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతున్నాయని సీఎం చంద్రబాబే రెవెన్యూశాఖ సమీక్షలో స్పషర్టుం చేసారు.గత ఏడాదిలో సుమారు 55 వేల ఫిర్యాదులు ఇలా ప్రభుత్వానికి అందాయి. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలి అనే ఉద్దేశంతో కొందరు ఉంటున్నారు. దీనివల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. ఫలితంగా పలు సమస్యలు తలెత్తుతున్నాయి. గ్రామ/వార్డు సచివాల యాల ద్వారా మరణ ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ

>>2

## యేడాదిలో రెండుసార్లు పేరెంట్లు, టీచర్ల భేటీ

### పి-4లో భాగమైన స్కూళ్ల అభివృద్ధికి సహకరించాలి: మంత్రి లోకేష్



సోమవారం విఆర్ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి లోకేష్

**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త-విద్య :** రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తసుకు వస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటీశాఖమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం నగరం లోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లో ఆధునీకరించిన విఆర్‌పాఠశాల ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలగావించి పాఠశాలను ప్రారంభించారు. తొలుత లోకేష్ ఆయన సహచర మంత్రులైన నారాయణ, ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్మేలతో కలిసి పాఠశాల భవనాలను, అక్కడ అందిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. హైడ్రోఫోనిక్స్ ల్యాబ్, కంప్యూటర్‌ల్యాబ్, ప్లేగ్రౌండ్స్, తదితరాలను సందిర్శంచి సిబ్బందితో మాట్లాడారు. ఆట స్థలంలో క్రికెట్, వాలీబాల్ ఆడి సరదాగా గడిపారు. అనంతరం ఆయన విద్యార్థుల తల్లిండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. 150ఏళ్ల చరిత్ర గలిగిన విఆర్‌సి పాఠశాల గత పాలకుల నిర్లక్ష్యంతో మూతపడిందన్నారు. పట్టుదలకు మారు పేరుగా ఉన్న మంత్రి నారాయణకృషితో నేడు విఆర్‌సి ఎంతో అద్భుతంగా రూపు దిద్దుకోవటం జరిగిందన్నారు. ప్రైవేట్,

>>2

# రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి

### పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందించిన సిఎం చంద్రబాబు: మంత్రి అనగాని




సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి కలెక్టరేట్, జూలై7 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ 2047 సంవత్సరం నాటికి అభివృద్ధిలో నెం.1 కానుందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా డిస్ట్రిక్ విజన్‌యాక్షన్ ప్లాన్ యూనిట్, పీ4పై జిల్లాలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్వీయూ పద్మావతి యూనివర్శిటీల వైస్ చాన్సనర్లు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు గత ఏడాది డిసెంబరు 13న ఆవిష్కరించారన్నారు. దేశ ప్రధాని మోదీ దేశాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు వికసిత్ భారత్‌కు రూపకల్పన చేశారన్నారు. అందులో భాగంగానే 2047 నాటికి రాష్ట్రాన్ని నెంబర్ 1గా ఉండేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్‌కు రూపకల్పన చేశారన్నారు. సీఎం చంద్రబాబు 2020 విజన్ రూపొందించినపుడు కూడా చాలా మంది హేళన చేశారని కానీ తదనంతరం దాని ఫలితాలు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా అందరం చూశామన్నారు. అలాగే నేడు 2029 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని ఏప రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపాలో చర్యలు తీసుకునేలా కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లా, నియోజక వర్గ అభివృద్ధి చేపట్టేందుకు విజన్ ప్లాన్‌ను ఎలా తయారు చేస్తున్నామో జిల్లా కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో తీసుకెళ్ళేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. శాసన సభ్యులు సైతం తమ నియోజక వర్గాల్లో ఏవిధంగా అభివృద్ధి చేయాలో ప్రణాళికలు రూపొందించేందుకు అధికారుల సహాయం తీసుకుని ముందుకు వెళ్ళాలన్నారు. తిరుపతి జిల్లాలో 46 శాతం పరిశ్రమల నుంచి 30 శాతం సర్వీస్ రంగం నుంచి 18 శాతం వ్యవసాయ రంగం ద్వారా ఆదాయం వస్తోందన్నారు. తిరుపతి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు. పీ4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేయాలని, పీ4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపు మాపాలని పలు వేదికల ద్వారా సీఎం అవగాహన కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

>>2

## వ్యవసాయం అభివృద్ధికి సహకరించండి

### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరిన మంత్రి అచ్చెన్నాయుడు

### రాష్ట్రంలో 3.5లక్షల మె.టన్నుల మామడిపంట కొనుగోలు చేశాం

### బంగారుపాళ్యం మార్కెట్‌కు జగన్ వెళ్లడానికి అనుమతిస్తాం: మంత్రి



**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వ్యవసాయరంగం అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయమంత్రి కింజరపు అచ్చెన్నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేసారు. రెండు రోజుల పాటు ఢీల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో సోమవారం ప్రత్యేక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యససాయ రంగానికి తొడ్పాటు నివ్వాలని, గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు కారణంగా రాష్ట్రంలో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని కేంద్ర మంత్రికి వివరించారు. పెద్ద మనసుతో రాష్ట్రాన్ని ఆదుకోవాలని, సహయ, సహకారాలు అందించాలని విన్న వించారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్రప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయం అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. కానీ గత వైకాపా ప్రభుత్వం మాత్రం ఈ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు జగన్ రెడ్డి చిన్నా భిన్నం చేశారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైందని ధ్వజమెత్తారు. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని గరివిడిలో ఉన్న కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో 2022-23, 2023-24విద్యా సంవత్సరాలకుగానూ మూడవ, నాల్గవ సంవత్సరాల బీవీఎస్సీ, ఏహెచ్ కోర్సులు పునరుద్ధరణ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపామన్నారు. కేంద్రం అందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. 2022 సంవత్సరం నుండి ఈ కోర్సులకు అనుమతి లేదు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత కోర్సులకు అనుమతులను పునరుద్ధరిస్తూ లేఖను విడుదల చేశారు. మంగళవారం కేంద్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి లాలన్ సింగ్ ను కలసి మరిన్ని విషయాలు చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

చిత్తూరు మామిడి రైతుల దగ్గర 3.5 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాం, మామిడి ధరపై జగన్ నీచమైన రాజకీయం చేస్తున్నారు. తోతాపురి మామిడి సేకరణను కిలోకు రూ. 12/ ధరను ప్రభుత్వం నిర్ణయించిందని,అందులో రూ. 8/ ప్రాసెసర్లు/వ్యాపారులు భరించాలని, అదనపు మద్దతు ధరగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4/ చెల్లిస్తుందని, దీనికి సంబంధించి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద రూ.130 కోట్ల కేంద్ర వాటాను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపా దనలను సమర్పించడం జరిగిం

>>2

## అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. జీవో ఆర్టీ నెంబర్ 23ను ఐటీ ఎలక్ట్రనిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని సోమవారం ఈ కీలక ఉత్తర్వులను జారీ చేసారు. జూన్ 30న విజయవాడలో అమరావతి క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌ను నిర్వహిం చినట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా

>>2



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు

# వ్యవసాయం అభివృద్ధికి సహకరించండి

>> దన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్ల జగన్ చిన్నాభిన్నం చేశాడు. ఓదార్పు అని మళ్లీ బల ప్రదర్శనకు దిగుతున్నారు. చంద్రబాబు ఏడాదిలో 9లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే మళ్లీదండయాత్ర మొదలెట్టాడు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడన్నారు. 2019- 2024 మధ్యకాలంలో తోతాపురి మామిడి ధర కిలో రూ. 6 రూపాయిలు నుంచి రూ. 4 రూపాయిలకు పడిపోయిందన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం రైతులకు ఒక్కరూపాయి కూడా సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు అదనంగా కేజీకి రూ.4సబ్సిడి మద్ధతు ధరను ఇచ్చి రైతులను ఆదుకుంటుందని తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లా రైతుల నుంచి 3.5 మెట్రిక్ టన్నుల మామిడి సేకరించామని, మామిడి ధరపై జగన్ రెడ్డి నీచమైన రాజకీయం చేస్తున్నారని, మూడు వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి ఐదేళ్లలో రైతులకు ఒక్కరూపాయి కూడా చెల్లించలేని అసమర్ధ నాయకుడు జగన్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. మామిడి రైతులకు ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసేందుకే జగన్ రెడ్డి మామిడి రైతులపై దండయాత్రలు చేసేందుకు వెళుతున్నారని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్, రౌడీ షీట్స్‌లో ఉన్న వారు జగన్ యాత్రల్లో పాల్గొంటున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లా రైతులు జగన్ ను ప్రశ్నించాలి.. లేదంటే ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది అని అన్నారు. విచ్చిన్న మైన రాష్ట్రం వికాసం వైపు పయనిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన అంతా డిజిటల్!

>> ప్రజల ఇళ్ల స్థితిగతులు ఎలా ఉన్నాయి ఇళ్లలో ఉన్న సౌకర్యాలు ఏమిటి దేశ ప్రజల ఆస్తిపాస్తుల సమాచారం ఏమిటి అనే సమాచారాన్ని సేకరిస్తారు. తదుపరి దశలో జనగణన జరుగుతుంది. భారతదేశంలో జరగబోతున్న తొలిసారిగా డిజిటల్ సెన్సస్ కూడా ఇదే. ఎందుకంటే ఈ గణనను నిర్వహించే ఎన్యుమరేటర్లు తమతమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని యాప్‌లు, యాపిల్ ఫోన్‌లలోని యాప్‌లలో దేశ ప్రజల సమాచారాన్ని సేకరించి నిక్షిప్తం చేయనున్నారు. వారు నమోదు చేసే సమాచారం ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ విధానంలో సెంట్రల్ సర్వర్‌కు చేరిపోయి, అందులో స్టోర్ అవుతుంది. దీనివల్ల జనగణన పూర్తికాగానే సమాచారాన్ని విడుదల చేసేందుకు ఆస్కారం కలుగుతుందని కేంద్ర అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఎన్యుమరేటర్లు జనగణన సమాచారాన్ని సేకరించడం దగ్గరి నుంచి దాన్ని సెంట్రల్ సర్వర్‌కు పంపడం, అందులో స్టోర్ కావడం దాకా ప్రతీచోటా పకడ్బందీ సమాచార భద్రతా చర్యలను అమలు చేస్తామని తెలిపాయి. దేశవ్యాప్తంగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నియమించే దాదాపు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లకు ఎక్కడికక్కడ జనగణన నిర్వహించడంపై ట్రెనింగ్ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు జాతీయ స్థాయిలో నేషనల్ ట్రైనర్లు, తదుపరిగా మాస్టర్ ట్రైనర్లు, చివరగా ఫీల్డ్ ట్రైనర్లు ఉంటారు. జనగణనకు అనుగుణంగా రాష్ట్రాల పాలనా యూనిట్ల సరిహద్దుల్లో ఈ ఏడాది డిసెంబరు 31లోగా మార్పులను పూర్తి చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. రాష్ట్రాలు, యూటీలలో పాలనా యూనిట్ల ఫ్రీజింగ్ జరిగిన 3 నెలల తర్వాతే జనగణన నిర్వహించాలని రూల్స్ చెబుతున్నాయి. పాలనా యూనిట్లు అంటే జిల్లాలు, ఉప జిల్లాలు, తహసీల్‌లు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల పరిధులు. హౌజ్ లిస్టింగ్ అండ్ హౌజింగ్ సెన్సస్ 2026 ఏప్రిల్ 1న ప్రారంభమవుతుంది. 2027 ఫిబ్రవరి 1 నుంచి జరగనున్న రెండోవిడత గణనలో జనాభా వివరాలను సేకరిస్తారు. ప్రతీ కుటుంబానికి చెందిన సభ్యుల కులాల సమాచారాన్ని నమోదు చేస్తారు. కేంద్ర హోంశాఖ గతనెల 16న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో దేశంలో జనగణన నిర్వహణకు రెఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1ని ప్రస్తావించారు. హిమాలయ ప్రాంతాలైన లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉండే ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాటికి 2026 అక్టోబర్ 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించారు. సగటున ఈ రెఫరెన్స్ తేదీల్లోనే జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. మనదేశంలో జరగబోతున్న 16వ జనగణన ఇది. స్వాతంత్ర్యం సిద్ధించాక జరుగుతున్న 8వ జనగణన అని కేంద్ర అర్థగణాంకశాఖప్రకటించింది. స్థితిగతులు ఎలా ఉన్నాయి ఇళ్లలో ఉన్న సౌకర్యాలు ఏమిటి దేశ ప్రజల ఆస్తిపాస్తుల సమాచారం ఏమిటి అనే సమాచారాన్ని సేకరిస్తారు. తదుపరి దశలో జనగణన జరుగుతుంది. భారతదేశంలో జరగబోతున్న తొలిసారిగా డిజిటల్ సెన్సస్ కూడా ఇదే. ఎందుకంటే ఈ గణనను నిర్వహించే ఎన్యుమరేటర్లు తమతమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని యాప్‌లు, యాపిల్ ఫోన్‌లలోని యాప్‌లలో దేశ ప్రజల సమాచారాన్ని సేకరించి నిక్షిప్తం చేయనున్నారు. వారు నమోదు చేసే సమాచారం ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ విధానంలో సెంట్రల్ సర్వర్‌కు చేరిపోయి, అందులో స్టోర్ అవుతుంది. దీనివల్ల జనగణన పూర్తికాగానే సమాచారాన్ని విడుదల చేసేందుకు ఆస్కారం కలుగుతుందని కేంద్ర అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఎన్యుమరేటర్లు జనగణన సమాచారాన్ని సేకరించడం దగ్గరి నుంచి దాన్ని సెంట్రల్ సర్వర్‌కు పంపడం, అందులో స్టోర్ కావడం దాకా ప్రతీచోటా పకడ్బందీ సమాచార భద్రతా చర్యలను అమలు చేస్తామని తెలిపాయి. దేశవ్యాప్తంగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నియమించే దాదాపు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లకు ఎక్కడికక్కడ జనగణన నిర్వహించడంపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు జాతీయ స్థాయిలో నేషనల్ ట్రైనర్లు, తదుపరిగా మాస్టర్ ట్రైనర్లు, చివరగా ఫీల్డ్ ట్రైనర్లు ఉంటారు. జనగణనకు అనుగుణంగా రాష్ట్రాల పాలనా యూనిట్ల సరిహద్దుల్లో ఈ ఏడాది డిసెంబరు 31లోగా మార్పులను పూర్తి చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. రాష్ట్రాలు, యూటీలలో పాలనా యూనిట్ల ఫ్రీజింగ్ జరిగిన 3 నెలల తర్వాతే జనగణన నిర్వహించాలని రూల్స్ చెబుతున్నాయి. పాలనా యూనిట్లు అంటే జిల్లాలు, ఉప జిల్లాలు, తహసీల్‌లు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల పరిధులు. హౌజ్ లిస్టింగ్ అండ్ హౌజింగ్ సెన్సస్ 2026 ఏప్రిల్ 1న ప్రారంభమవుతుంది. 2027 ఫిబ్రవరి 1 నుంచి జరగనున్న రెండోవిడత గణనలో జనాభా వివరాలను సేకరిస్తారు. ప్రతీ కుటుంబానికి చెందిన సభ్యుల కులాల సమాచారాన్ని నమోదు చేస్తారు. కేంద్ర హోంశాఖ గతనెల 16న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో దేశంలో జనగణన నిర్వహణకు రెఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1ని ప్రస్తావించారు. హిమాలయ ప్రాంతాలైన లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉండే ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాటికి 2026 అక్టోబర్ 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించారు. సగటున ఈ రెఫరెన్స్ తేదీల్లోనే జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. మనదేశంలో జరగబోతున్న 16వ జనగణన ఇది. స్వాతంత్ర్యం సిద్ధించాక జరుగుతున్న 8వ జనగణన అని కేంద్ర అర్థగణాంకశాఖప్రకటించింది.

## లిక్కర్ స్కామ్‌లో చాణక్య బెయిల్ పిటిషన్ కొట్టేసిన ఏసీబీ కోర్టు

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యం కుంభకోణం కేసులో నిందితుడుగా ఉన్న చాణక్య బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎసిబి కోర్టు సోమవారం కొట్టివేసింది. మద్యం కేసులో కీలక పాత్రధారిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు చాణక్య పని చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మద్యం కేసులో చాణక్య ఏ8 గా ఉన్నాడు. ప్రస్తుతం చాణక్య విజయవాడ జిల్లా జైలులో జ్యూడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు.చాణక్య గతంలో ఈ కేసులో ముందస్తు బెయిల్‌కు ప్రయత్నించి ఎదురుదెబ్బ తిన్నారు.ఈ కేసులో కీలక సూత్రదారిగా ఉన్న రాజ్ కసిరెడ్డి అత్యంత సన్నిహితునిగా ఉంటూ లిక్కరాయణం నడిపారన్నది సిట్ ఆరోపణ.చాణక్య బెయిల్‌పై బయటకు వస్తే కేసులో కీలక సాక్షులపైన ప్రభావం చూపే అవకాశం ఉందని సిట్ తరపున న్యాయవాదులు కోర్టులో వాదించారు. నిందితుడు విచారణలో సిట్‌కు సహకరించలేదని న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ క్రమంలో చాణక్య బెయిలన పిటిషన్ కోర్టు కొట్టివేసింది.ఈ కేసులో చాణక్య.రాజ్ కసిరెడ్డితో పాటు మరో తొమ్మిది మంది నిందితులుగా ఉన్నారు.

## పోలవరం స్పిల్‌వే నుంచి 2,23,309 క్యూసెక్కుల నీరు విడుదల

**విజయవాడ,జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. దీంతో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలోకి చేరుకున్న 2,23,309 క్యూసెక్కుల అదనపు నీటిని అధికారులు దిగువకు విడుదలచేశారు. ఇరిగేషన్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 28.220 మీటర్లు, దిగువన 18.740 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్‌కి ఎగువన 28.370 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్‌కి దిగువన 17.770 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యామ్‌కి మధ్య 15.680 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు దిగువన 6.66 మీటర్లు నమోదైందని, ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుతూ వస్తోందని సిడబ్ల్యూసి అధికారులు తెలిపారు.

# శాంతిభద్రతల్లో ఎపి ఆదర్శం

>> ఫలితాలు ఇస్తుందని అధికారుల నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. టెక్నాలజీవివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని, ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్ధంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన:** ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అంశంలో మనం లక్ష్యాలను నిర్దేశించుకున్నాం,ఆ దిశలో మన కార్యచరణ వేగవంతంగా ఉండాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.మనం వారం,వారం ఆర్టీజీఎస్‌పై వరుసగా విభాగాల వారిగా సమీక్షించుకుంటున్నాం,అయితే ఇతర విభాగాల్లో పనితీరు మెరుగుదలపై మనకు అవగాహన ఉండాలన్నారు.ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ,సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రపంచశాంతిలో 'బ్రిక్స్' కీలకం

**రియోడీజెనీరో(బ్రెజిల్),జూలై 7:** ఉగ్రవాదులపై ఆంక్షలు విధించడంలో వెనుకాడకూడదని ఉగ్రవాద బాధితులు, మద్దతుదారులను ఒకే త్రాసులో తూకం వేయలేమని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి బ్రిక్స్ దేశాలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని భారత ఆత్మ, గుర్తింపు, గౌరవంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా ప్రధాని మోడీ అభివర్ణించారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి కేవలం భారత్‌కు మాత్రమే కాదు, మానవాళికి ఎదురుదెబ్బ అని ప్రధాని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఖండించడం మన బాధ్యత అంటూ పేర్కొన్నారు. శాంతియుతమైన, సురక్షితమైన వాతావరణంలో మాత్రమే మానవాళి అభివృద్ధి సాధ్యమని ఈ లక్ష్యాన్ని నెరవేర్చడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బ్రిక్స్ దేశాలు ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యంగా ఉండాలన్నారు. భారత్ అన్ని స్నేహపూర్వక దేశాలతో సహకారం, భాగస్వామ్యానికి కట్టుబడి ఉందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బ్రిక్స్ కూటమి గ్లోబల్ సౌత్ అంచనాలను అందుకోవాలని అభిప్రాయపడ్డారు. భారత్ వ్యవసాయం, ఆరోగ్యం, పాలన విద్య వంటి రంగాలలో ఏఐని విస్తృతంగా ఉపయోగిస్తోందని ప్రధాని వెల్లడించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండించడంలో భారత్‌కు మద్దతు ఇచ్చిన దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రిక్స్ సదస్సులో ప్రపంచ నాయకులను ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ భారత్ ఉగ్రవాద బాధిత దేశమని.. పాకిస్థాన్ దానికి మద్దతుదారు అని.. కాబట్టి బాధితులు, మద్దతుదారులను ఒక స్థాయిలో తూచలేమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ లాభాల కోసం ఉగ్రవాదం వ్యాప్తికి వ్యతిరేకంగా మాట్లాడని లేదా చర్యలు తీసుకోని వారిని కూడా ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. ఉగ్రవాదులకు మౌన సమ్మతి ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని ఎత్తి చూపారు. బ్రిక్స్ కూటమి దేశాలు రియో డి జనీరో డిక్లరేషన్ పేరుతో సంయుక్త ప్రకటనను చేశాయి. ఈ ప్రకటన 2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, దాని ప్రేరణ ఏదైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరు పాల్పడినా అది నేరమేనని, అన్యాయమేనని తీవ్రంగా ఖండించింది. సరిహద్దులు దాటి వచ్చే ఉగ్రవాదులను, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటామని బ్రిక్స్ దేశాలు సంయుక్తంగా ప్రకటించాయి. బ్రిక్స్ 2026 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్ భారతదేశం 2026లో బ్రిక్స్ సదస్సును నిర్వహించనుంది. అంతేకాకుండా వచ్చే ఏడాది బ్రిక్స్‌కు భారత్ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నది. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదంపై తన నిబద్ధతను, సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది.

# రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి

>> జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లతో జిల్లా రూపు రేఖలు మారుస్తామన్నారు. ఏపీ రాష్ట్రంలో తిరుపతి జిల్లా జీడీపీలో మూడవ స్థానంలో ఉన్నదని, వ్యక్తిగత తలసరి ఆదాయంలో నాలుగవ స్థానంలో ఉన్నదన్నారు. మండల స్థాయిలో 31 శాఖలలో 258 ఇండికేటర్స్ అభివృద్ధిలో భాగంగా జిల్లా అధికారులను రాష్ట్ర స్థాయిలో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పీ4 సర్వేలో 80331 బాటమ్ 20 శాతం కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పీ4 చాలా చక్కనైనా కార్యక్రమం అని, సంపాదించడమే కాదు, సమాజానికి తమ వంతు సహాయ చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయికి తీసుకుని వెళ్ళాలని పిలుపునిచ్చారు. గూడూరు ఎమ్మెల్యే పి. సునీల్ కుమార్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, చంద్రగిరి ఎమ్మెల్యే వెంకట ముని ప్రసాద్ పులివర్తి నాని, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ , రాష్ట్ర హస్త కళ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ హరిప్రసాద్, తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఓ విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కూటమి హయాంలో రాష్ట్రాభివృద్ధి శరవేగంతో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువాని, సూళ్ళూరుపేట, వెంకటగిరి ఎమ్మెల్యేలు ఎన్. విజయశ్రీ, రామకృష్ణ, ఎస్వీయూ, పద్మావతి మహిళా యూనివర్శిటీల రిజిస్ట్రార్లు ప్రొఫెసర్ వీఎం. భూపతినాయుడు, ప్రొఫెసర్ ఎన్. రజిని, జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీఆర్వో నరసింహులు, జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. త

## అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ

>> ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త టెక్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు జరిగాయన్నారు. అమరావతిని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్‌ను జూన్ 30న ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ డిక్లరేషన్‌పై నేడు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు వెల్లడించారు. దేశంలోనే అతి పెద్ద క్వాంటం బెడ్‌గా క్వా చిప్ ఇన్‌ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటం కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో తెలిపారు. 2026లో ప్రారంభం అయ్యే అమరావతిక్వాంటం అకాడమీ ద్వారాశిక్షణ, ఫెలోషిప్‌లు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు

## ఆర్టీసీ ఛైర్మన్ కొనగళ్ల ..వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, జూలై 7 ప్రభాతవార్త:** ప్రజారవాణా సంస్థ ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనగళ్ల నారాయణ, వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ భవన్‌లో వారు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమల రావు, జోనల్ ఛైర్మన్‌లతో సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సేవల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. సామాన్య ప్రయాణీకులను సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సైతం సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో జోనల్ ఛైర్మన్లు రెడ్డి అప్పలనాయుడు, సురేష్‌రెడ్డి, దొన్నుదొర, నాగరాజు పాల్గొన్నారు.



సోమవారం విఆర్ పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న మంత్రి లోకష్

# యేడాదిలో రెండుసార్లు పేరెంట్లు, టీచర్ల భేటీ

>>కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఈ పాఠశాలను తయారు చేసేందుకు కృషిచేసిన మంత్రి నారాయణ కుమార్తె షరణిని అభినందించారు. ప్రభుత్వ పాఠ శాలల ముందు అడ్మిషన్లు లేవు అనే బోర్డులు చూ స్తుంటే విద్యాశాఖమంత్రిగా తనకెంతో సంతృప్తి వచ్చిందని, రాష్ట్రంలో 9600 పాఠశాలలను ఏర్పా టుచేశామని, విలువలతో కూడిన విద్యా బోధన అవసరమని గ్రహించి చాగంటి వారి రచ నలను పాఠపుస్తకాల్లో పొందుపరచటం జరిగిం దన్నారు. ఉపముఖ్యమంత్రి పదేపదే చెప్పినట్లుగా విద్యార్థులకు మొక్కల ఆవశ్యకత తెలిసేలా చెయ్యాలన్నారు. చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమౌతుందని, విద్యార్థులు చెడు వ్యవనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ రకాల వ్యాపారాల్లో, రంగాల్లో అభివృద్ధి చెందిన వారు పి4లో భాగమై రాష్ట్రంలోని పాఠ శాలల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖలో మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల్లో మార్పులు తీసుకురావాలనే ఈ విద్యాశాఖను తాను స్వీకరించటం జరిగిందని తెలిపారు. విద్యార్థులు చదువు, ఆటలు పాటలు తదితర వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించేందుకు ఏడాదికి రెండు సార్లు మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్స్‌ను నిర్వహించటం జరుగుతుం దన్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పించమని కమిషనర్‌ను కోరిన పిల్లలను దత్తత తీసుకుని తాను ప్రత్యేక చోరవతో చదివిస్తామని హామీ ఇచ్చారు. విఆర్‌సి తోపాటూ సంస్కృత పాఠశాలను దత్తత తీసుకున్న డిఎస్ఆర్, ఆర్ఎస్ఆర్‌ను దత్తత తీసుకున్న ఎంపీ వేమిరెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి నారాయణ మాట్లాడుతు గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్తం చేసిందని, విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇందుకు నిదర్శనమే విఆర్‌సి పాఠశాల అని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా మూసివేసిన విఆర్‌సిని ఆధునీకరించి ప్రారంభించటం జరిగిందన్నారు. పి4లో భాగంగా ఎన్‌సిసి అధినేత రాజు, తమ కుమార్తె షరణిలు ముందుకు వచ్చి ఆదునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో నగరంలోని 94వేల ఇళ్లలో 84వేల్ల ఇల్లు తిరిగి పేదల కష్టాలను స్వయంగా పరిశీలించామని,వీరికి మంచి చేయ్యాలనే విఆర్‌ను పునఃప్రారంభింపచేశామన్నారు. తానుకూడా ఇదే పాఠశాలలో 6నుండి డిగ్రీ వరకు చదివానని, అనంతరం ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించామన్నారు. సుమారు 6800మంది ఇక్కడ చదువుకునే వారిని వారి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ పాఠశాల పునఃప్రారంభంగురించి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్‌లకు చెప్పగానే అనుమతులు మంజూరుచేయటం జరిగిందన్నారు. అందరూ పి4లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జ్‌మంత్రి ఫరూక్ మాట్లాడుతు పేదలకు సేవ చేయ్యాలని మంత్రి నారాయణ విఆర్‌ను పునఃప్రారంబించటం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే మెగా డిఎస్సీని నిర్వహించి 16వేల పోస్టులను భర్తీచేసేందుకు మంత్రి లోకేష్ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యావ్యవస్థలో మంత్రి లోకేష్ సమూల మార్పులు తీసుకువచ్చి నూతర ఒరవడికకు శ్రీకారం చుట్టారని, ఇదుకు నిరద్శనమే విఆర్ పాఠశాల ఆదునీకరణ అని తెలిపారు. విఆర్ మానేజ్‌మెంట్‌లో 45 సంవత్సరాలుగా ఉంటూ విద్యార్థుల అభివృద్ధికి కృషిచేశామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిమాట్లాడుతు విద్యాశాఖ మంత్రిగా లోకేష్‌కు అన్నీ విషయాల్లో లోతైన అధ్యయనం, అవగాహ ఉందన్నారు. తాము కూడా దత్తత తీసుకున్ని ఆర్ ఎస్ఆర్‌ను సుందరంగా అభివృద్ది చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమెహన్‌రెడ్డి, కావ్యకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాన్‌చక్రవర్తి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, సివిల్‌సప్లయిస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాబి రామిరెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ఇంటిపై దాడి

**నెల్లూరు క్రైమ్ జూలై 7, ప్రభాతవార్త :** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం దాడికి పాల్పడ్డారు. స్థానిక సుజాతనగర్ లోని ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం సాయంత్రం రాళ్ల దాడి చేయడంతో పాటు లోపలికి ప్రవేశించి కొన్ని వస్తువులను పగలగొట్టారు. కోవూరులో జరిగిన వైసిపి కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన కొన్ని వ్యాఖ్యలే ఈ దాడికి కారణంగా అందరూ భావిస్తున్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై ఈ సమావేశంలో ప్రసన్న కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీంతో మనస్థాపానికి గురైన కొందరు టిడిపి కార్యకర్తలు, ఈ దాడికి పాల్పడినట్లు అందరూ భావిస్తున్నారు. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న దర్గామిట్ట పోలీసు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## మన్యం జిల్లాలో భారీ వర్షాలు

>> అధికారులు గట్టి జాగ్రత్తలు తీసుకోవాలి, వర్షపు నీటితో, మురుగు కాలువలతో ప్రజలకు ఇబ్బందులు తెలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీలకు ఆదేశం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల దగ్గర ఉండకూడదు. తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది మత్స్యకారులు చేపట వేటకు వెళ్లొద్దని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## నేడు తేరుచుకోనున్న శ్రీశైలం క్రస్ట్‌గేట్లు

>> జలశయం కలకళను సంతరించుకుంటుంది.ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల గుండా 79,200 క్యూసెక్యుల నీరు,విద్యుత్ ఉత్పత్తి అనంతరం 26,159 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి మొత్తం 1,71,550 క్యూసెక్యుల నీరు ఇన్‌ప్లోగా వచ్చిచేరుతుంది.

## భూముల రిజిస్ట్రేషన్

>>అవుతున్నాయి. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలు చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో అది కూడా నామ మాత్ర ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆటోమేటిగ్గా మ్యుటషన్ విధానం అమలు చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం .ఆ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాల నమోదు (మ్యుటేషన్) ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఈపాస్‌బుక్ కూడా జారీ అవుతుంది. వారసులుగా ఉన్న వారి నుంచి ఈకేవైసీ సైతం తీసుకుంటారు. ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు జారీచేసిన ఆదేశాల ప్రకారం రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. దీనికి అనుగుణంగా రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. ఇందుకు కనీసం రెండు, మూడు నెలల సమయం పట్టనుంది. గతంలో విధానాలకు భిన్నంగా ఇప్పుడు వారసత్వ భూములకే రిజిస్ట్రేషన్‌చేస్తారు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ రిజిస్ట్రేషన్‌లు ఎలా చేయాలన్న దానిపై డిజిటల్ అసిస్టెంట్లకు మరోదఫా శిక్షణ ఇవ్వనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి రా. 12.36
జ్యేష్ఠ రా. 3.14
వర్జ్యం సా. 4.17-5.59
దు.ఉ. 8.18-9.10, 2) రా. 11.59-12.51
శుభసమయం: ఉ. 6.15-7.00, సా. 6.30-7.00
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. పోగొట్టుకున్న వస్తువులు, పత్రాలు లభ్యమవుతాయి.

**వృషభం :** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి.

**మిథునం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుండును. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచు కొంటారు.

**కర్కాటకం:** స్థిరమైన ఉద్యోగం లభిస్తుంది. కాంట్రాక్టులు దక్కించు కొంటారు. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**సింహం:** భూములు, గృహం కొనుగోలు చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభవార్తలు.

**కన్య :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** చాకచక్యంగా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొంటారు. ప్రముఖుల నుండి కీలకసమాచారం అందుతుంది.

**ధనుస్సు:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**మకరం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. స్వల్పధనలాభం.

**కుంభం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో చురుకుగా పాల్గొంటారు. విందు,వినోదాలు శుభకార్యాలలో చురుకగా పాల్గొంటారు.

**మీనం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా వుండును. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## 16న ఆణివార ఆస్థానం
### - 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం 16వతేదీ బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయం లోపల ఈ వేడుక జరిపిస్తారు. ఈ సందర్భంగా 15వతేదీ మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడ తారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞులా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేయనున్నారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రం చేయనున్నారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు, అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. 16వతేదీ ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుంది. ఆ రోజు సాయంత్రం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి సువాసనల పుష్పపల్లకిపై ఊరేగుతారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి :తమిళనాడు గవర్నర్ రవి



**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, శుభాలు కలగాలని ప్రార్థించినట్లు తమిళనాడు రాష్ట్ర గవర్నర్ రవీంద్ర నారాయణన్ రవి తెలిపారు. సోమవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ రవి కుటుంబసభ్యులకు టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు మహాద్వారం వద్ద స్వాగతం పలికారు ఆలయంలోనికి చేరుకున్న ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందరాజు ఉత్సవర్లకు కవచప్రతిష్ఠ



**తిరుపతి,జూలై 7 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకాల్లో రెండవరోజు సోమవారం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లకు కవచప్రతిష్ట చేశారు. సోమవారం ముధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లను కల్యాణమండపంలోకి వేంచేపు చేశారు. అక్కడ వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నీలాసూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో ఉత్సవమూర్తులను అభిషికించారు. కవచప్రతిష్ట చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలోనికి చేర్చారు. ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్స్వామి,చిన్నజీయర్స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ విఆర్ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఆలయఅర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఆర్మీ విశ్రాంత అధికారి యాదవ్
### ప్రభుత్వ సలహాదారు ఠాకూర్



**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విశ్రాంత ఆర్మీ అధికారి పరమవీరచక్ర యోగేంద్రసింగ్యాదవ్, ఏపి ప్రభుత్వ సలహాదారుడు ఆర్పి ఠాకూర్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతిలో కత్తులు,కర్రలతో సైకో వీరంగం : యాచకుడు మృతి

**తిరుపతి,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం యాత్రికులతో, భక్తులతో వాహనాలతో రద్దీగా ఉండే తిరుపతిలోని కపిలతీర్థం కూడలిలో సోమవారం ఉదయం ఓ మతిస్థిమితం లేని (40)వ్యక్తి కత్తులు,కర్రలతో వీరంగం చేశాడు. పుట్పాత్లపై ,కపిలతీర్థంముందు రోడ్డుపై కూర్చునివున్న యాచకులు,కొందరు భక్తులపై దాడికి పాల్పడ్డాడు. చేతిలోని కత్తి,కర్రలు పట్టుకుని వీరంగంతో కనిపించిన వారిపై దాడిచేశాడు. కత్తితో దాడిచేయడంతో అక్కడే ఉన్న యాచకుడు శేఖర్(55)తలకు బలమైన గాయాలయ్యాయి. మరో ముగ్గురు భక్తులు గాయపడ్డారు.స్థానికులు పోలీసు కంట్రోల్ రూమ్కు సమాచారం ఇవ్వడంతో అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీస్, అలిపిరి పోలీసులు అక్కడకు చేరుకుని సైకోను వల సాయంతో అదుపులోకి తీసుకున్నారు, కనిపించిన వారందరిపై దాడిచేస్తూ భయంగొల్పించాడు. నగరవాసులు పరుగులుతీశారు. తీవ్రంగా గాయపడిన వారిని రుయాకు తరలించగా చికిత్సపొందుతూ శేఖర్ మృతి చెందాడు. మరో ఇద్దరు భక్తులు చికిత్సపొందుతున్నారు. సోమవారం కావడం, కపిలతీర్థం భక్తులతో రద్దీగా ఉంటుంది. సైకో వీరంగంతో అక్కడ ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. సైకోను అలిపిరి పోలీసులు అదుపులోకి తీసుకుని రుయా మానసిక వార్డులో చేర్చారు.

## విజయవాడ హెల్త్ యూనివర్సిటీ వద్ద విద్యార్థుల ఆందోళన

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సిపి విద్యార్థి విభాగం ఆందోళన చేపట్టింది...సోమవారం చేపట్టిన నిరసన సందర్భంగా విద్యార్థి నేతలను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించాల్సి వచ్చింది. దాంతో ఆ ప్రాంతంలో స్వల్ప ఉద్రిక్తత నెలకుంది. ఈ క్రమంలో వర్సిటీ ప్రధాన ద్వారా వదేద భైఠాయించి తమ నిరసన కొనసాగించారు. వైఎస్సార్ సిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య అధ్వర్యంలో పార్టీ నేతలు విద్యార్థులు,యువకులు,గుణదల నుండి హెల్త్ యూనివర్సిటీ దాకా భారీగా ర్యాలీకి వచ్చారు. అయితే ఈ సమాచారంతో అప్పటికే పోలీసులు భారీగా మొహరించారు. యూనివర్సిటీ వద్దకు చేరుకోగానే వాళ్ళను లోపలికి వెళ్ళనీయకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో వాగ్వాదం, తోపులాటతో స్వల్ప ఉద్రిక్తత చోటు చసుకుంది. దీంతో విద్యార్థి నాయకులు యూనివర్సిటీ ప్రధాన ద్వారా వద్ద భైఠాయించి నిరసన తెలిపారు. వారిని అక్కడ నుంచి వెళ్ళిపోవాలని పోలీసులు హెచ్చరించారు. తమ నిరసన నిర్దిష్ట సమయం వరకు వ్యక్తం చేసి వెళ్తామని విద్యార్థినాయకులు బదులిచ్చారు. కొద్దిసేపటికి పోలీసుల సూచనల మేరకు వారు ఆందోళన నిర్వహించి ప్రశాంతంగా వెళ్ళిపోయారు.



గిరిజన రైతులతో చర్చిస్తున్న సిఐ యుగంధర్

## పామిడిలో గిరిజన రైతులు అరెస్ట్
### - కలెక్టర్ భూములను పరిశీలించి రస్తాను చూపించాలని డిమాండ్

**పామిడి, జులై 07 ప్రభాతవార్త** ప్రజాప్రభుత్వంలో గిరిజనులకు రక్షణ కరువైందని మా భూములకు రస్తా చూపించాలని నెలల తరబడి జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను సమర్పిస్తున్నప్పటికీ అధికారయంత్రాంగం అగ్రవర్ణ పెత్తందారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ మా పట్ల వివక్షతను చూపిస్తున్నారని మమ్మల్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేసిన గిరిజన రైతులు రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి ధర్నా చేపట్టడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్స్టేషన్కు తరలించిన సంఘటన అనంతపురం జిల్లా పామిడిలో సోమవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి.. మేమంతా నెలల తరబడి ఇస్తున్న ఫిర్యాదులపై స్పందించని ప్రజాసమస్యల పరిష్కార వేదికలు మాకొద్దని ఇక్కడి వ్యవస్థలన్నీ అగ్రకుల పెత్తందారులకు దాసోహమై గిరిజన రైతుల పట్ల వివక్షతను చూపిస్తున్నాయని మీరైనా మా మెరను

**- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం, ధర్నా**

ఆలకించాలని మండల పరిదిలోని రామగిరి ఎగువతండా గిరిజన రైతులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి ధర్నా చేపట్టారు. రామగిరి రెవెన్యూ పరిదిలోని సర్వేనెంబర్ 46, 51, 52, 53, 54, 61, 62, 75, 76, 77, 106బిలో 42 మంది గిరిజన రైతులకు 106 ఎకరాల భూములు ఉన్నాయని మేమంతా భూముల్లోకి వెళ్ళాలంటే రస్తా లేదని మా భూములకు రస్తా చూపించాలని జిల్లా కలెక్టర్, గుంతకల్లు ఆర్డీఓ, పామిడి తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కార వేధికల ద్వార విన్నవించినప్పటికీ వారంతా స్పందించిన దాఖలాలు లేవన్నారు. జాతీయ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ల ఆదేశాలను గౌరవించి నిర్ణీత గడువులోపు గిరిజన రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని వేడు కుంటున్నా అధికారయంత్రాంగం పట్టించుకోక పోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. ప్రభుత్వ భూములు, రెవెనూ రికార్డు, రస్తా ప్లాన్లు, గ్రామ దేవతల భూములను అగ్రకులాల వారు దౌర్జన్యంగా ఆక్రమించుకోవటం ద్వార మాకు సంబందించిన 106 ఎకరాల భూములకు రస్తా లేక భూములన్నీ బీడుగా మారిపోయాయని వాపోయారు. అధికారులు అగ్రకుల భూస్వాములకే అనుకూలంగా వ్యహరిస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా భూములకు రస్తా చూపించి మాకు తీరని అన్యాయం చేస్తున్న అగ్రకుల పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడకు చేరుకున్న సిఐ యుగంధర్ గిరిజన రైతులతో చర్చించి మీకు న్యాయం చేస్తామని ప్రస్తుతం ఇక్కడే జిల్లా కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేధికను నిర్వహిస్తున్నారని మీరంతా ఆయన వద్దకు వెళ్ళాలని సూచించగా అనేకమార్లు వినతిపత్రా లను అందించినా పట్టించుకోని కలెక్టర్ మాకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదన్నారు.

## అభిప్రాయసేకరణతో తిరుమలలో మెరుగైన సేవలు
### - అన్నదానం, కల్యాణకట్ట, వసతి సదుపాయాలపై భక్తుల సంతృప్తి

**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండేగాక విదేశాల నుండి ప్రతిరోజూ కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల నుండి తీసుకుంటున్న అభిప్రాయసేకరణతో తిరుమలలో అన్నదానం, కల్యాణకట్ట,వసతి విభాగాల్లో సదుపాయాలు మెరుగుపడ్డాయని భక్తులు తమ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించేందుకు క్యూలైన్లో వేచివుండటమేగాక క్షురకులకు డబ్బులిచ్చుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడా అవసరం లేకుండా భక్తులు సాఫీగా తలనీలాలు త్వరగా సమర్పించుకునేలా చూడటం బావుందని భక్తులు తమ అభిప్రాయాలను చెబుతూన్నారు. ఇక కొండకు వచ్చిన ధనవంతుల నుండి సామాన్యభక్తులు వరకు వసతి కోసం తాపత్రయం పడటం కనిపిస్తుంది. అయితే తిరుమలలోఎలాంటి సిఫార్సులు లేకున్నా భక్తులు తమ ఆధార్కార్డు ఆధారంగా సిఆర్ఓ కేంద్ర కార్యాలయం వద్ద ఏఆర్పి కౌంటర్లలో తమ పేర్లు నమోదు చేసుకుంటే అర్ధగంటలోపే గది లభ్యత సులభంగా మారింది. ఇక రోజువారీగా తిరుమలకు వస్తున్న 90వేలమంది వరకు భక్తులు దర్శనానికి ముందు, దర్శనానంతరం కూడా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, ఫుడ్కౌంటర్లలో 1.20లక్షల మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం ఆనందం వెలిబుస్తున్నారు. అన్నప్రసాదాల రుచి.నాణ్యత తయారీ శుభ్రత వందరెట్లు



మెరుగైందని భక్తులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ మార్పులన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు ,టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి స్వీయపర్యవేక్షణతోనే సాధ్యమైందనేది టిటిడి వర్గాలు, భక్తులు, శ్రీవారి సేవకులు వ్యక్తం చేస్తున్న అనుభవం. తిరుమలలో ఇంకా ప్రైవేటు హోటళ్ళు, ఫాస్టుఫుడ్లలో కూడా శుచిగా, రుచిగా నాణ్యతతో భోజనం, దక్షిణభారతదేశం వంటకాలతో ఆహారపదార్థాలు వడ్డిస్తుండటం జరుగుతోంది. లక్షలాదిమంది భక్తులు రోజుకు వస్తున్న పుణ్యక్షేత్రంలో ఇంతటి మార్పులు రావడం టిటిడి ఇఒ,అదనపు ఇఒల స్వయం పర్యవేక్షణ,వారి కృషి ఫలితమేనని టిటిడి ఉద్యోగులు చెప్పడం ప్రత్యేకత. ఇక కొండకు చేరుకున్న సామాన్యభక్తులకు ముఖ్యమైన అంశం స్వామివారి దర్శనం వీలైనంత వరకు త్వరగా చేయించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వందమంది భక్తుల్లో 80మంది భక్తులు క్యూలైన్లలో నిరీక్షణ సమయం తగ్గించాలని, ఆలయంలోపలకు నాలుగైదు గంటల్లో చేరుకునేలా చూడాలని అభిప్రాయం వెల్లడిస్తున్నారు. సాధారణరోజుల్లోనే రోజుకు 90వేలమంది వరకు వస్తున్న భక్తుల సంఖ్య వారాంతం, ప్రత్యేకసెలవురోజుల్లో 1.20లక్షలవరకుచేరుకుంటున్నారు. ఇంతభారీగా భక్తులు చేరినా సౌకర్యాలు మెరుగుపడటం ఆనందించదగిన విషయంగా భక్తులు చెబుతున్నారు. అయితే సామాన్యభక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం మరింత త్వరగా చేయించేలా చూస్తే బావుంటుందనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న తాజా అభిప్రాయాలు. ఇందుకు రకరకాల దర్శన విధానాల్లో భక్తులు రావడం కూడా ఉంది. నేరుగా తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోనే తోపులాటలేని, సౌకర్యవంతమైన దర్శనం చేయిస్తే చాలని చెబుతున్నారు. తిరుమలలో ఇప్పటికే అన్ని రకాలుగా మెరుగైన సేవలందించడంలో మార్పులు తీసుకురావడం శుభపరిణామమని వేలాదిమంది భక్తులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు కూడా నిర్మోహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలిగింది. ఐవిఆర్ఎస్, వాట్సాప్(9399399 399), ఈ సర్వే ,శ్రీవారిసేవకులద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 16అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ కోసం ఓ యాప్ను అందుబాటులోకి తీసుకువచ్చారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి
### - ఎన్జిఒ రాష్ట్ర అధ్యక్షుడు, జెఎసి ఛైర్మన్ విద్యాసాగర్

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎపి ఎన్జిఒ రాష్ట్ర అధ్యక్షులు, జెఎసి ఛైర్మన్ ఎ విద్యాసాగర్ కోరారు. ప్రభుత్వం ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యచరణ కమిటీకి ఇచ్చిన వాగ్దానం మేరకు పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని ఎపి ఎన్జిఒ రాష్ట్ర అధ్యక్షులు, జెఎసి ఛైర్మన్ ఎ విద్యాసాగర్ కోరారు. రాష్ట్రస్థాయి పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సమావేశం విజయవాడలోని ఎపి ఎన్జిఒ హోమ్లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించామన్నారు. మొత్తం 6 గ్రేడ్లను 3 గ్రేడ్లకు కుదించాలనే ప్రభుత్వం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులపై రోజురోజుకూ పెరుగుతోన్న ఒత్తిడిని తగ్గించేందుకు సమయపాలనలో మార్పులు చేయాలని కోరారు. పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్లు వీడియో కాలింగ్ చేయాలన్న విధానాన్ని తొలగించాలని, ఈ అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవిడి ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల పరిపాలనా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎపి ఎన్జిఒ రాష్ట్ర కార్యదర్శి డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ నుండి పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్ల రుణం బదలీ
### - మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం నగదు చెల్లింపులపై మరో మూడు రోజులలో మార్క్ ఫెడ్ నుండి పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్ల రుణం బదలీ చేస్తున్నట్లు ఎపి మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. ధాన్యం బకాయిల అంశంపై ఆయన సోమవారం నిర్వహించిన అధికారుల సమావేశంలో గత రబీ 2024- 25 సీజన్ కు సంబంధించి రైతుల నుండి వరి ధాన్యాన్ని సేకరించిన పౌర సరఫరాల సంస్థ కు రైతులకు ధాన్యం నగదు చెల్లింపులకు గాను రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జీవో నెంబర్ 25ను విడుదల చేసిందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ హామీతో, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి ఏపి మార్క్ఫెడ్ రూ.1000 కోట్లు రుణం పొందడానికి అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఏపి మార్క్ఫెడ్, జాతీయ సహకార అభివృద్ధి సంస్థను సంప్రదించడం జరిగినది. ఈ రుణం 2 నుండి 3 రోజుల్లో మార్క్ఫెడ్ సంస్థకు మంజూరు చేయబడుతుంది సదరు రూ.1000 కోట్ల రుణం మార్క్ ఫెడ్ కు అందిన వెంటనే పౌర సరఫరాల సంస్థకు బదిలీ చేయబడతాయని ఢిల్లీ రావు తెలిపారు .తద్వారా పౌర సరఫరాల సంస్థ రైతుల నుండి సేకరించిన ధాన్యం నగదు చెల్లింపులు రైతులకు వెనువెంటనే జరుగుతాయని వివరించారు.

## మామిడి రైతులను ఆదుకోండి
### - సిఎం చంద్రబాబుకు సిపిఎం లేఖ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** మామిడి రైతులను సంక్షోభం నుండి ఆదుకోడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ లేఖలో మామిడి రైతులకు కిలో రూ.12లు చొప్పున ధర ఇవ్వాలని అందులో రూ.4లు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని, మిగతా మొత్తం కిలోకు రూ.8లు మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు అందించాలని ప్రభుత్వం నుండి మీరు ఇచ్చిన ఆదేశాలు ఏమాత్రం అమలు కాలేదు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్గా ఏర్పడి కిలో రూ.4లకు మించి కొనడం లేదు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు రైతులను నిలువునా ముంచుతున్నారు. కాబట్టి పరిశ్రమల గుత్తాధిపత్యం నుండి రైతుల్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్ ఏజెన్సీల ద్వారా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని కొనుగోలు చేయాలి. మీరిచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కర్ణాటక రాష్ట్రం కేంద్రం నుండి మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద కిలో రూ.16లు చొప్పున 2లక్షల 50 వేల టన్నులు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. కేంద్రంలో మీకున్న పలుకుబడి ఉపయోగించి కిలో రూ.16లతో కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కనీసం 500 కోట్లు నిధులు రాబట్టి కర్నాటకలో మాదిరి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మొత్తాన్ని పరిశ్రమల ఖాతాల్లో కాకుండా నేరుగా రైతులకు ప్రత్యక్షంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు" పేర్కొన్నారు. రాష్ట్రంలో మామిడి పంటకు ప్రధాన కేంద్రం ఉమ్మడి చిత్తూరు జిల్లా. సుమారు లక్ష ఎకరాల వరకు రైతులు తోతాపురి రకం సాగు చేస్తున్న విషయం మీకు తెలుసు. ప్రత్యేకించి తోతాపురి (బెంగళూరు) రకం మామిడి పండిస్తున్న రైతులు గత నాలుగు సంవత్సరాలుగా నష్టంలో ఉన్నారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించడం వల్ల మామిడి పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది. మామిడి ఉత్పత్తి పెరగటంతో మామిడి కొనుగోలు ధర కిలో రూ.23లకే పరిమితం చేసి మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్గా ఏర్పడి మామిడి రైతులను దోపిడీ చేసేందుకు పూనుకున్నారన్నారు.

## విద్వేషాలను రెచ్చగొట్టడమే జగన్ పనిగా పెట్టుకున్నారు
### - ఆరోగ్య మంత్రి సత్యకుమార్



**విజయవాడ,జూలై 7,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్వేషాలను రెచ్చగొట్టడమే మాజీ ముఖ్యమంత్రి జగన్ పనిగా పెట్టు కున్నారని ఏపీ ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో మంత్రి పోస్టింగులు పెట్టారు. జగన్కు ఏం అంశంపై అవగాహన ఉందదని, మామిడి గురించి ఆయనకు ఏమీ తెలుసునన్నారు. మామిడిరైతుల పరామర్శ కంటూ వైకాంగ్రెస్ పార్టీ నేతలు సిగ్గు లేకుండా 10 వేల మందితో అనుమతి కోరార న్నారు. రైతులను పరామర్శించడానికి ఇంత మంది ఎందుకు...ఏం చేయాలి అను కుంటున్నారు 10వేల మందితో...దండయాత్ర చేయడానికి వెళ్ళారనుకున్నారు,బల ప్రదర్శననఅ అని ప్రశ్నించారు. మీ 11 ఎంఎల్ఏలు,మీ ఎంపీలతో వెళ్ళండి...పరామర్శ పేరుతో వెళ్ళి రైతుల పంటను తొక్కి నాశనం చేసి,వారిపై రాళ్ళ దాడులు చేస్తారు,కార్యకర్తలను కారుతో తొక్కి చంపేస్తారు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇక,అడిగితే మా కార్య కర్తలు చంపితే మీ అంటారు.

## అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి: శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసేందుకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. వారికి రాత పరీక్ష లేకుండా 3 శాతం రిజర్వేషన్తో ఉద్యోగాలుకల్పిస్తున్నట్లు చెప్పారు. ఉత్తర అమెరికాలో నిర్వహించిన నాట్స్ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏపీ అభివృద్ధి,విపత్తు సమయంలో నాట్స్ తరపున సహకారం మరువలేనిదని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. పి4 విధానం ద్వారా ఏపీలో క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. క్రీడాకారుల తమ తమ ఆటల్లో సాధనకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ప్రతిజిల్లా ,నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మైదానాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.

## చేనేత, జౌళి శాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, జూలై 7, ప్రభాతవార్తప్రతినిధి: జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద స్మాల్ క్లస్టర్ డెవలప్ మెంట్ కార్యక్రమంలో భాగంగా ఎగ్జిక్యూటీవ్ క్లస్టర్ డెవలప్ మెంట్, టెక్స్ టైల్ డిజైనర్స్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని చేనేత,జౌళీ శాఖ కమిషనర్ జి. రేఖా రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ క్లస్టర్ డెవలప్ మెంట్ (5 ఖాళీలు), టెక్స్ టైల్ డిజైనర్స్ (5 ఖాళీలు) పోస్ట్ ల భర్తీకీ ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పోస్ట్ కు దరఖాస్తుదారు హ్యాండ్లూమ్ టెక్నాలజీ, టెక్స్ టైల్ టెక్నాలజీ నందు డిగ్రీ డిప్లొమా తో పాటు రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, ఎంఎస్ వర్డ్, ఎక్సెల్. పవర్ పాయింట్, రికార్డులు, ఖాతా పుస్తకాల నిర్వహణ లో పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. టెక్స్ టైల్ డిజైనర్ పోస్ట్ కు డిజైన్లు రూపొందించే నైపుణ్యం కలిగి నిఫ్ట్ ఎన్ఐడి లేదా ఏదైనా ప్రఖ్యాత సంస్థ / ఇన్స్టిట్యూట్ నుండి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అలాగే కనీసం చేనేత విభాగంలో 2 సంవత్సరాలు టెక్స్ టైల్ విభాగంలో పనిచేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు ఈ పోస్ట్ లకు అర్హత, అనుభవం, వయస్సు, నివాసం మొదలైన వాటి ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయబడును అని తెలిపారు. దరఖాస్తుదారులు ధృవపత్రాల కాపీలతో పాటు బయో డేటాను ప్రకటన వెలువడిన రోజు నుండి 21 రోజుల లోపు సమర్పించాలన్నారు.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ, రక్షణ మంత్రిత్వశాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్: - 500 032

Ref:BDL/CC/OT/GT/001/2025-26 తేది: 08.07.2025

ఇ-ప్రొక్యూర్మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
స్వదేశీ పోటీ బిడ్డింగ్ ఆహ్వానిస్తూ

| క్ర. సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో |
|---|---|---|---|
| 1 | 65963 | BDL-KBU వద్ద EB-VII & స్టోరేజ్ క్యూబికల్స్ వద్ద ప్రస్తుతం వున్న ట్రావెర్స్ వాల్ పటిష్టపరచుట. | 589.07 లక్షలు |

తదుపరి వివరాలకు డ్రాప్ బోర్డ్ పై సెలక్ట్ ఆఫ్లైన్ టెండర్స్ https://bdltenders.abcprocure.com వెబ్సైట్ దయచేసి వీక్షించండి. బిడ్స్ ఆఫ్లైన్లో మాత్రమే దాఖలు చేయవలెను. "సవరణ ఏదైనా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడును. మరియు వార్తా పత్రికలలో కాదు".
• బిడ్డర్లు BDL వెబ్సైట్ https://bdl-india.in/registration-contractors పోస్పెక్ట్స్లో విక్రేత రిజిస్ట్రేషన్ ఆన్లైన్ కొరకు దరఖాస్తు చేయవలసినదిగా కోరుతున్నాము.
అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

స్వార్థం కోసమే జీవించే వ్యక్తి, తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్

# అనుకున్న 'రాజకీయ' మే!


అనుకున్నంతా జరిగింది. అమెరికా రాజకీయ, సామాజిక యవనికపై మరో రాజకీయ పార్టీ పురుడు పోసుకుంది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అన్నంత పనీ చేసారు. అమెరికా రాజకీయాల్లో శూన్యత ఏర్పడితే ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయో ముందుగానే పసిగట్టి, ఏకంగా 'పోల్' నిర్వహించిన మస్క్ అమెరికన్‌ల సంక్షేమం కోసం ముందడుగువేశారు. అమెరికాలో కనీసం 80 శాతం మంది ప్రజానీకం కొత్త పార్టీకి ఆశీస్సులందిస్తారనే ఒకే ఒక నమ్మకంతో ఏర్పడిన 'అమెరికా పార్టీ' మస్క్ అనే మీడియా టైకూన్ ఆలోచనల నుంచి పుట్టింది. అమెరికా అంటేనే డెమొక్రటిక్ పార్టీ, రిపబ్లికన్ పార్టీల మధ్య అటునిటుగా సాగే విన్యాసాల మధ్య ఊగిసలాడే రాజకీయాలు నడిచే దేశం. ఇక్కడ మూడో పార్టీకి చోటుండదని గతంలో ఒకటి రెండు సార్లు తేలిపోయింది. ట్రంప్ మొండితనంతో రూపొందించుకున్న 'బిగ్ బ్యూటిఫుల్ బిల్' అన్ని అవాంతరాలు దాటి ఆయన సంతకంతోనే బాహ్య ప్రపంచాన్ని చూసింది. ఆ బిల్లుకు ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత వస్తుందని, ఆ బిల్లు అమలైతే అమెరికా ఖజానాకు బాగా నష్టం వస్తుందని ఎలోన్ మస్క్ ఎన్నికల ముందు నుంచీ ట్రంప్‌ను హెచ్చరిస్తూనే ఉన్నారు. ఆ బిల్లు అమలులోకి వస్తే తాను అమెరికన్ల సంక్షేమం కోసం అమెరికన్ పార్టీ పెడతానని మస్క్ ముందే ప్రకటించారు. ఎవరి పంతాలను వారు విడిచి పెట్టలేదు. మస్క్ చెప్పినట్లుగానే కొత్త రాజకీయ పార్టీ జూలై 5, 2025న అధికారికంగా ప్రారంభించారు. తొలి సందేశంలోనే ఆయన 'మీ స్వాతంత్ర్యాన్ని వెనక్కి తీసుకురావడానికి ఈ పార్టీ ఏర్పాటైనట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎందుచేతనో అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం కొరవడినందున, ప్రజలకు స్వేచ్ఛనిచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించారు. యునైటెడ్ స్టేట్స్‌లోని సాంప్రదాయ ద్విపార్టీ వ్యవస్థను సవాలు చేసే లక్ష్యమే ఇక్కడ కనపడుతోంది. మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్', ద్వారా పార్టీకి బలమైన ప్రజా మద్దతు కూడగట్టడం సాధ్యమేనని తెల్చుకున్న తర్వాతనే మస్క్ పార్టీని ప్రకటించారు. 1.2 మిలియన్లకు పైగా ప్రతిస్పందనలను సంపాదించిన ఈ పోల్‌లో నిర్ణయాత్మక మెజారిటీ కనిపించింది. కొత్త రాజకీయ పార్టీకి అనుకూలమనే హేతుబద్ధత సూచించింది. అమెరికా పార్టీ అమెరికన్లకు సంపూర్ణ స్వేచ్ఛను పునరుద్ధరించడమే కాదు మధ్యేవాద ఓటర్లకు ప్రాతినిధ్యం వహించడం కూడా అవసరమని సంకల్పించింది. ప్రస్తుత రెండు పార్టీల వ్యవస్థకు చెక్ పెట్టాలని మస్క్ యోచన. తన ఆలోచనకు అమెరికన్ ప్రజల అంతరాంతరాలలో ఉన్న అభిప్రాయాలు కలిసి రాజకీయ పునరేకీకరణ జరుగుతుందని ఆయన నమ్మిక. రుణనియంత్రణ, సైన్యం ఆధునీకరణ, కృత్రిమ మేధలో ప్రపంచం గర్వించే విధంగా అమెరికాను తీర్చిదిద్దడమే అమెరికా పార్టీలక్ష్యంగా ప్రకటించడం విశేషం. ఏ ఉద్దేశ్యంతో మస్క్‌పార్టీ పెట్టినా ఇప్పుడు నేరుగా జరుపుతున్న యుద్ధం శ్వేత సౌధాధిపతి డోనాల్డ్ ట్రంప్ పైనే! మస్క్‌కు అమెరికా అధ్యక్షుడవ్వాలన్న కోరికా లేదు. అమెరికన్ కానందున ఆ అవకాశమూ లేదు. దేశీయ వ్యయ ప్రణాళికపై మస్క్ మాజీ మద్దతుదారు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో విడిపోయిన తర్వాత పార్టీ నిర్ణయం జరిగింది. పెరిగిన జాతీయ రుణం గురించిన ఆందోళన కారణంగానే మస్క్ ట్రంప్‌ను వ్యతిరేకించాడు. అయితే ట్రంప్ ఆలోచనలు వెర్రితలలు వేసి మస్క్ పీకల మీదకు తెచ్చాడు. ట్రంప్ ప్రణాళిక అంతా మస్క్ వ్యాపారాలను దెబ్బతీయడానికేనా అన్నట్లు తయారయ్యింది. చివరకు మస్క్‌కు అమెరికాలో నిలువ నీడలేకుండా తమ దేశాన్నుంచితరిమి కొట్టడానికి కూడా ట్రంప్ సాగిస్తున్నాడు. అంతటిస్థాయిలో వారిద్దరి మధ్య విబేధాలు పొడసూపాయి. రాబోయే ఎన్నికలలో మస్క్ పార్టీ గణనీయమైన పాత్ర పోషించే అవకాశాన్ని కాదనలేం. అమెరికన్ల ఆకాంక్షలను తీర్చాలన్న కృత నిశ్చయం కనపడుతోంది. కానీ కొత్తపార్టీ ఆవిర్భావం ఇప్పటికిప్పుడు చెప్పుకోదగిన ప్రభావం చూపకపోయినా రానురాను ట్రంప్ పాలనపై వ్యతిరేకపవనాలు ఏర్పడడానికి ఒక కారణం కావచ్చు. అంటే అమెరికా రాజకీయాల్లో ఎంతో కొంత అస్థిరతను తీసుకురాగలదు. ఈ పార్టీ నిర్దిష్ట సెనేట్ సీట్లు, హౌస్ జిల్లాలపై దృష్టి పెట్టవచ్చని, 23సెనేట్ సీట్లు, 810 హౌస్ జిల్లాలను లక్ష్యంగా చేసుకోవచ్చని మస్క్ ఇప్పటికే సూచించారు. ముందు ముందు చట్టాలను నిలువరించడంలో ఈ సీట్లు ఘననీయమైన ప్రభావం చూపగలరు. 'అమెరికాయే ఫస్ట్' అనే ఏకైక నినాదంతో ట్రంప్ కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళడం మంచిదే కావచ్చు. కానీ ట్రంప్ దూకుడు, మొండితనం తో తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం అమెరికాయేతర దేశాలకు ముఖ్యంగా భారత దేశానికి చేటు తెచ్చే స్థాయికి చేరింది. ఇవి ఏ మేరకు అమెరికాకు మేలు చేస్తాయో కొంత కాలం వేచి చూడాల్సిందే! సంపన్నులకు ప్రయో జనాలు కల్పించడమే కాదు వృద్ధులకిచ్చే రాయితీల్లో కోత ట్రంప్ బిల్లులో విమర్శల నెదుర్కుంటోంది. మెడ్ ఎయిడ్ ప్రయోజనాల్లో కోత కూడా ప్రజలు హర్షించడం లేదు. పైగా ఈ బిల్లులో అమెరికా ఆర్థిక దివాళా కోరుతనాన్ని కనిపిస్తోంది. స్థూల జాతీయోత్పత్తిలో అమెరికా ప్రపం చంలోనే దేశంగా వెలుగొందుతున్న అమెరికా ఆర్థిక ప్రగతి లో ఏమాత్రం వెనుకబాటుతనం లేదు. కానీ కొత్త' వన్ బిగ్ బిల్లు' చలామణీలోకి వస్తే అమెరికాను అంధకారం లోకి తోసేస్తుందని ఎలాన్ మస్క్ చెప్పిన గతే పట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు!

జీవితానికి విశ్వాసం పునాదిలా ఉండాలి. విశ్వాసం లేకుండా ఏ పని చేసినా వ్యర్థమే.



జి.ముర్రే

ఇతరులలో మంచిచూడలేకపోవడం, మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## పిల్లలను ఆటలాడిద్దాం

క్రీడలు కేవలం ఉల్లాసానికే కాదుమానసిక వికాసం, శారీరక బలానికి ఎంతో అవసరం. తల్లిదండ్రులు తమ పిల్లల బాల్యాన్ని ఆటలకు దూరం చేస్తున్నారు. వసతులు లేమి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకొరత, పాఠశాలల్లో పోటీతత్వం ఇందుకు కారణాలుగా నిలుస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచి చదువులపై ఒత్తిడి అధికమవుతుంది. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు క్లాసులే క్లాసులు. అదనపు బోధనతో వారి విరామ సమయాన్ని ఉపాధ్యాయులు లాగేసుకుంటున్నారు. దొరికిన కాస్త విరామ సమయం స్మార్ట్‌ఫోన్లు ఆకర్షిస్తున్నాయి. ఈ ప్రతికూలతలు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు నియామకం చేసి క్రీడాపరికరాలు అందజేయాలి.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## టైమ్ బోర్డును ఏర్పాటు చేయాలి

పల్లె నుండి పట్నం వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి బస్సు ప్రయాణ మార్గంలో ఉన్న ప్రతి విద్యాసంస్థ వద్ద బస్సు ఆగేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్, బస్సులలో ప్రయాణం చేయడం జరుగుతుంది. ప్రతి విద్యా సంస్థ వద్ద రిక్వెస్ట్ బస్సు స్టాఫ్ ఏర్పాటు కూడా చేయాలి. అవసరమైన చోట బస్ షెల్టర్ కూడా ఏర్పాటు చేయాలి. బస్సుల సమయ పాలన సూపించే బోర్డు కూడా ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు, సిబ్బందికి రాయితీ బస్సు పాసులు జారీ చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

## హామీలను నెరవేర్చాలి

ఎన్నికల సమయంలో వివిధ పార్టీలు మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పక నెరవేర్చాలి. ఎన్నికల సమయంలో మానిఫెస్టోను ఎన్నికల సంఘం నిర్ధారించాలి. హామీలు నెరవేర్చేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి. హామీలు నెరవేర్చని ప్రభుత్వం పార్టీ గుర్తింపును రద్దు చేయాలి. అలాగే ప్రభుత్వం ఏర్పడ్డాక బడ్జెట్ నిధులను ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం పారదర్శకంగా పని చేయాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## మెట్రో స్టేషన్లలో పబ్జీ ఆటలు

హైదరాబాద్‌లోని వివిధ మెట్రో స్టేషన్‌లలో మెట్ల దగ్గర యువత గుంపులుగా చేరి సెల్‌ఫోన్‌లో పేకాట, పబ్జీ లాంటి ఆటలు ఆడి చెడు మార్గంలో పయనిస్తున్నారు. మెట్రో ప్రయాణికులకు దారి ఇవ్వకుండా మెట్ల మీద కూర్చొని ధూమపానం, గంజాయి సేవిస్తున్నారు. సికింద్రాబాద్, కూకట్‌పల్లి మెట్రో స్టేషన్‌లలో వీరి ఆగడాలు శృతి మించి పోతున్నాయి. అమ్మాయిలను కూడా ర్యాగింగ్ చేస్తూ వికృత ఆనందం పొందుతూ వున్నారు. కాలేజీలకు వెళ్లి చదువుకోకుండా మెట్రో స్టేషన్‌లలో టైంపాస్ చేస్తూ వున్నారు. పోలీసుల నిఘా లేకపోవడం వల్ల వీరి ఆగడాలకు అంతులేదు. పోలీసు శాఖ మెట్రో అధికారులు స్పందించి వీరి ఆగడాలకు కళ్లెం వేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ప్రపంచ శాంతికి పాటుపడాలి

క్వాడ్ ఇటీవల ఒకస్పష్టమైన వైఖరిని తీసుకుంటున్నట్లు తోస్తుంది. అది చైనాకి వ్యతిరేకంగా అని మాత్రమే చెప్పవచ్చు. దాని వైఖరి మూలంగానే ఇండో పసిఫిక్ అని అమెరికా తన వాణిజ్య సంబంధాలను మార్చుకుంది. అయితే ఇదేమి కాకతాళీయం కాకపోగా ఇప్పుడు కనపడుతున్న నిజమైన దృశ్యం. ఇకపోతే కోవిడ్ దరిమిలా చైనా తనఉత్పత్తి వ్యవస్థలు అతలాకుతలమయ్యాయి. తద్వారా తన ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం వాటిల్లింది. కానీ తిరిగి పుంజుకొని పాకిస్థాన్ వంటి దేశాల సహాయంతో అది తన ఆధిపత్యం చూపించాలి అనుకుంటుంది. ఇక్కడే భారత్ వంటి దేశాలు తమ అస్తిత్వం కాపాడుకుంటూనే ప్రపంచ శాంతికి సామరస్యాన్ని కాపడవలసి ఉంది.

- భారత అవినాష్, జనగామ

## లింగ సమానత్వం ఆందోళనకరం

మన జనాలకు ముఖ్యగా తెలుగు జనాలకు యాక్టర్ల పిచ్చి, సినిమాల పిచ్చి, ఫోటోల పిచ్చి చాలా ఎక్కువే. అటు పెళ్ళి మర్యాదలైన, ఇటు చామత్కారాలైన అతి కొంచెం కనపడుతూ వుంటుంది. అంలాటి సందర్భంగానే మొన్న శ్రీచాగంటి వారు అనుభవించింది. ప్రవచన కారులను పిలిచి, వారి ప్రవచనాలు విని ఆనందించే సమయములో, అదియును శ్రీ రోశయ్య గారి స్మరణ సభలో. ఫోటోల కోసం అర్రులు చాపే పెద్దలకు కొంచెమైనా ఆలోచన ఉండాలి. అందుకే అయన సుత్తిమెత్తగా మొట్టికాయలు వేశారు. దీన్ని కొందరు పెద్దలు, మీడియా 'ప్రవచనకర్తలఅసహనం'అంటూస్టేట్మెంట్‌లుఇవ్వడం మానుకోవాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మన విన ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ఉపాధి నైపుణ్యావకాశాలకు కొత్త ఊపిరి

**మొత్తం బడ్జెట్ రూ.99,446 కోట్లు. ఈ మొత్తం బడ్జెట్ కేటాయింపు పథక మొత్తం కార్యాచరణ కాలానికి అంటే 2025 ఆగస్టు 1 నుండి 2027 జూలై 31 వరకు ఉత్పాదక రంగానికి విస్తరించిన ప్రయోజనాలతో సహా సంబం ధించినది. ఇది పూర్తిగా కేంద్ర బడ్జెట్ నుండి నిధులు పొందుతుంది. ఈ మొత్తం కేటాయింపు పథక పూర్తి కాలానికి సంబంధించినది, ప్రత్యేకంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి మాత్రమే కాదు అని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ మొత్తం నుండి సంవత్సరాల వారీగా నిధుల పంపిణీ పథక వాస్తవ స్వీకరణ సృష్టించబడిన ఉద్యోగాల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. దీనికి స్పష్టమైన లక్ష్యాలు, నిర్దిష్టమైన అమలు పద్ధతులు, ప్రత్యేకమైన లక్షిత వర్గాలు ఉన్నాయి. ప్రధాన లక్ష్యాలు ఏమిటంటే 2025 ఆగస్టు 1 నుండి 2027 జూలై 31 వరకు రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా 3.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించడానికి ప్రోత్సాహాన్ని అందించడం. మరొక ముఖ్యమైన లక్ష్యం, కార్మికులను అధికారిక రంగంలోకి తీసుకురావడం.**

డి జె మోహన రావు

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఉద్యోగ అనుసంధాన ప్రోత్సాహక పథకం ఒకటి. ఇది కేంద్ర బడ్జెట్ 2024-25లో 4.1 కోట్ల యువతకు ఉపాధి, నైపుణ్య అవకాశాలను సులభతరం చేయడానికి ఉద్దేశించిన ఐదు పథకాల మెగా ప్యాకేజీలో భాగంగా అధికారికంగా ప్రకటించారు. గతంలో వివిధ ఉపాధికల్పన ప్రోత్సాహక పథకాలు (మహమ్మారి సమయంలో ఆత్మ నిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన వంటివి) ఉన్నప్పటికీ ఈ పథకం దీర్ఘకాలిక ఉద్యోగ కల్పన, అధికారికీకరణ, కొత్త ఉద్యోగులకు వారి యజమానులకు ప్రత్యక్ష మద్దతుపై ప్రత్యేక దృష్టి సారించిన ఒక వినూత్న కార్యక్రమం. ముఖ్యంగా ఉత్పాదక రంగానికి బలమైన ప్రాధాన్యత ఇస్తుంది. కేంద్ర మంత్రి వర్గం ఈ పథకాన్ని 2025 జూలై 1న ఆమోదించి బడ్జెట్ 2024-25లో ప్రకటించినప్పటికీ ప్రయోజనాలకు అర్హత, వాస్తవ అమలు 2025 ఆగస్టు 1 నుండి ప్రారంభమవుతుంది. ఈపథకం ప్రయో జనాలు 2025 ఆగస్టు 1 నుండి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తాయి. మొత్తం బడ్జెట్ రూ.99,446 కోట్లు. ఈ మొత్తం బడ్జెట్ కేటాయింపు పథక మొత్తం కార్యాచరణ కాలానికి అంటే 2025 ఆగస్టు 1 నుండి 2027 జూలై 31 వరకు ఉత్పా దక రంగానికి విస్తరించిన ప్రయోజనాలతో సహా సంబం ధించినది. ఇది పూర్తిగా కేంద్ర బడ్జెట్ నుండి నిధులు సమకూరుస్తుంది. ఈ మొత్తం కేటాయింపు పథక పూర్తి కాలానికి సంబంధించినది, ప్రత్యేకంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి మాత్రమే కాదు అని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ మొత్తం నుండి సంవత్సరాల వారీగా నిధుల పంపిణీ పథక వాస్తవ స్వీకరణ సృష్టించబడిన ఉద్యోగాల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. దీనికి స్పష్టమైన లక్ష్యాలు, నిర్దిష్టమైన అమలు పద్ధతులు, ప్రత్యేకమైన లక్షిత వర్గాలు ఉన్నాయి. ప్రధాన లక్ష్యాలు ఏమిటంటే 2025 ఆగస్టు 1 నుండి 2027 జూలై 31 వరకు రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా 3.5 కోట్ల ఉద్యోగాలను సృష్టిం చడానికి ప్రోత్సాహాన్ని అందించడం. మరొక ముఖ్యమైన లక్ష్యం, కార్మికులను అధికారిక రంగంలోకి తీసుకురావడం. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ రిజిస్ట్రేషన్‌తో ప్రయోజనాలను అనుసంధానించడం ద్వారా వారికి సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించడం. ఈ పథకం, కొత్త ఉద్యోగులు అధికారిక శ్రామిక శక్తిలో చేరడానికి యజమానులు అదనపు, స్థిరమైన ఉద్యోగాలను సృష్టించడానికి ఆర్థిక సహాయం అందిస్తూ తద్వారా ఉద్యోగ సామర్థ్యాన్ని, సామాజిక భద్రతను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనితో పాటు ఉత్పాదక రంగంలో ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని ఇవ్వడం ద్వారా ఈ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. మొదటిసారి అధికారిక రంగంలోకి ప్రవేశించే యువకులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడమంటే వారి జీవనోపాధి స్వర్గతుల్యం చేయడమే.



ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాలను సాధించడానికి పథకాన్ని రెండు విభిన్న భాగాలుంటే, వారిలో ప్రథమ భాగం తొలిసారి ఉద్యోగంలో చేరే వారికి ప్రోత్సాహకాలు అందించడంపై దృష్టి సారిస్తుంది. ఇందులో అధికారిక శ్రామిక శక్తిలో చేరి ఈపీ ఎఫ్‌ఓలో నమోదు చేసుకున్న మొదటిసారి ఉద్యోగులను గుర్తింస్తారు. అర్హత కోసం, ఉద్యోగులు నెలకు రూ. 1 లక్ష వరకు సంపాదించాలి. ప్రోత్సాహకం రెండు వాయిదాలలో పంపిణీ చేస్తారు. మొదటి వాయిదా, ఒక నెల ఈపీఎఫ్ వేతనానికి సమానం (గరిష్టంగా రూ. 15,000) ఆరు నెలల సేవ తర్వాత అందించబడు తుంది. రెండవ వాయిదా 12 నెలల సేవ తర్వాత ఉద్యోగి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత విడుదల చేస్తారు. ఈ భాగం కింద అన్ని చెల్లింపులు లబ్ధిదారుడి పాన్ అనుసంధానిత ఖాతాకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా చేస్తారు. కొత్తగా చేరే వారిలో పొదుపును ప్రోత్సహించడానికి ప్రోత్సాహ కంలో కొంత భాగం నిర్ణీత వ్యవధికి తర్వాత నిలిపివేస్తారు. ద్వితీయ భాగం యజమానులకు ముఖ్యమైన సహాయాన్ని అందిస్తుంది. అర్హత పొందడానికి, యజమానులు ఈపీఎఫ్‌ఓలో నమోదు చేసుకుని అదనపు స్థిరమైన ఉద్యో గాలను సృష్టించినట్లు నిరూపించాలి. 50 మంది కంటే తక్కువ ఉద్యోగులు ఉన్న చిన్న సంస్థల కోసం, కనీసం ఇద్దరు అదనపు ఉద్యోగులను కనీసం ఆరు నెలల పాటు నిరంతరంగా నియమించుకోవాలి. 50 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న పెద్ద సంస్థలు, అదే వ్యవధిలో కనీసం ఐదుగురు అదనపు ఉద్యోగులను నియమించుకోవాలి. యజమానులకు అందించే ప్రోత్సాహకం కొత్త ఉద్యోగులకు నెలకు రూ. 1 లక్ష వరకు జీతం ఉన్న వారికి వర్తిస్తుంది. యజమానులు అదనపు ఉద్యోగికి నెలవారీ ఆర్థిక సహాయాన్ని పొందుతారు. ఇది ఉద్యోగి ఈపీఎఫ్ వేతనం స్లాబ్‌పై ఆధారపడి ఉంటుంది. 10,000 రూపాయల వరకు వేతనాలకు రూ. 1,000, 10,000 రూపాయల నుండి 20,000 రూపాయల వరకు వేతనాలకు 2,000 రూపాయల, 20,000 రూపాయల నుండి 1 లక్ష రూపాయల వరకు వేతనాలకు 3,000 రూపాయల. ఈ ప్రోత్సాహకం చాలా రంగాలలో ప్రతి అదనపు ఉద్యోగికి రెండు సంవత్సరాల వరకు వర్తిస్తుంది. అయితే ఉత్పాదక రంగంలోమాత్రం ఇది మూడవ, నాల్గవ సంవత్సరాలకు కూడా కొనసాగిస్తారు. ఈ చెల్లింపులు కూడా యజమానుల పాన్ అనుసంధానిత ఖాతాలకు నేరుగా బదిలీ చేయబడతాయి. ఈ పథకం వ్యూహాత్మకంగా రెండు ప్రధాన వర్గాలను లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా అధికారిక శ్రామిక శక్తిలో ప్రవేశించి ఈపీఎఫ్‌ఓలో నమోదు చేసుకున్న వ్యక్తులకు. ఈ విభాగంలో సుమారు 1.92 కోట్ల మంది లబ్ధి పొందుతారని అంచనా. రెండవది ఇది యజమానులను లక్ష్యంగా చేసు కుంది. ముఖ్యంగా ఉత్పాదక రంగంలో ఉన్న వారితో సహా అన్ని రంగాలలో ఉన్న వారిని. వీరు ఈపీఎఫ్‌ఓలో నమో దు చేసుకుని, కొత్త సిబ్బందిని నియమించుకోవడం, నిలుపుకోవడం ద్వారా అదనపు ఉద్యోగాలను సృష్టించే వ్యాపారాలు, సంస్థలు. ఈ యజమాని ప్రోత్సాహకాల ద్వారా సుమారు 2.6 కోట్ల ఉద్యోగాలను సృష్టించడానికి ప్రోత్సాహం లభిస్తుందని పథకం ఆశిస్తోంది. •

# జనగణన సమాజ నిర్మాణానికి పునాది

వెంకటరమణ గిలకత్తుల

ప్రతి సమాజ అభివృద్ధికి గణాంకాలు ముఖ్యఆధారాలు. ప్రజల జనాభా, వయస్సు, లింగ నిష్పత్తి, విద్యాస్థాయి, ఉపాధి, నివాస పరిస్థితులు వంటి అంశాలపై సమగ్ర సమాచారం లేకుండా పాలనా ప్రణాళికలు రూపుదిద్దుకోలేవు. ఈ నేపథ్యంలో జనగణన అనేది దేశంలోని ప్రతి పౌరుడిని లెక్కించి, వారి వివరాలు సేకరించే సమగ్ర, శాస్త్రీయ ప్రక్రియగా నిలుస్తుంది. ఇది ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి లక్ష్యాల సాధనకు, పారదర్శక పాలనకు ముఖ్యమైన ఆధారంగా మారుతుంది. భారతదేశంలో ఈ ప్రక్రియను హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని రిజిస్ట్రార్ జనరల్ సెన్సస్ కమిషనర్ కార్యాలయం నిర్వహిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించిన వ్యక్తిగత సమాచారం గోప్యతతో నిర్వహించబడుతుంది. జనగణన అనేది ఒక దేశం లేదా ప్రాంతంలో నివసించే ప్రజల గణాంకాలను ఒకే సమయంలో, అధికారికంగా, సులభ పద్ధతిలో సేకరించే వ్యవస్థ. భారతదేశంలో మొట్టమొదటి అధికారిక జనగణన 1872లో లార్డ్ మాయో పాలనలో ప్రారంభమైంది. ఆపై 1948 జనాభా గణనచట్టం ప్రకారం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన నిర్వహించడం చారిత్రక సంప్రదాయంగా మారింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం, ప్రతి జనగణన అనంతరం పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చట్టాన్ని అమలు చేస్తుంది. ఈ డేటా దేశ జనాభాలోని సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ, వృత్తిపరమైన మార్పులను ప్రతిబింబిస్తుంది. స్వీయ లిఖిత ఫారాలు (ఆన్‌లైన్ లేదా పోస్టు), ఇంటింటి గృహాల సర్వేలు, అధికారిక పన్ను, ఓటరు రికార్డుల ఆధారంగా సమాచారం సేకరణ జరుగుతుంది. డీ ఫాక్టో పద్ధతిలో వ్యక్తి జనగణన రోజున ఎక్కడ ఉంటే అక్కడ లెక్కింపు జరుగుతుంది. డీ జ్యూర్ పద్ధతిలో సాధారణ నివాస స్థలాన్ని ఆధారంగా తీసుకుంటారు. ఆధునిక పద్ధతులైన మ్యాపింగ్, రిమోట్ సెన్సింగ్, డిజిటల్ డేటా ప్లాట్‌ఫామ్‌లు లెక్కింపును వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇవి సమాచారాన్ని ఖచ్చితంగా, సమగ్రంగా సేకరించేందుకు మార్గం వేస్తాయి. జనగణన ద్వారా ప్రభుత్వం ప్రజల అవసరాలను అంచనా వేసి విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, పారిశ్రామికీకరణ వంటి రంగాల్లో సంక్షేమ పథకాలను రూపొందించగలుగుతుంది. రాష్ట్రాల సరిహద్దులు, నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ల సవరణ వంటి రాజకీయ నిర్మాణాలకు ఇది బేస్‌లైన్‌గా ఉపయోగపడుతుంది. అలాగే, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు కూడా జనగణన డేటాపైనే ఆధారపడుతుంది. అంతేకాక, అంతర్జాతీయ ప్రమాణాలు, గ్లోబల్ డెవలప్‌మెంట్ ఇండెక్సులు రూపొందించడంలో ఈ గణాంకాల పాత్ర కీలకం. జనగణన ఒక శాస్త్రీయ ప్రక్రియ అయినప్పటికీ, దానిని అమలు చేయడంలో పలు సవాళ్లు ఎదురవుతాయి. వ్యక్తిగత గోప్యత, డేటా భద్రత అత్యంత ప్రాముఖ్యం. వలసదారులు, నిరాశ్రయులు, గిరిజనులు, కొండ, లోయ ప్రాంతాల్లో ఉన్న వర్గాలను లెక్కించడంలో ప్రత్యేక చర్యలు అవసరం. కోవిడ్ వంటి మహమ్మారి పరిస్థితులు జనగణన ప్రక్రియను అంతరాయం కలిగించగలవు. అపోహలు, తప్పుడు సమాచారాలవంటి సమస్యలకు పరిష్కారంగా ప్రజల్లో అవగాహన పెంపు, మీడియా, విబివీలు, ప్రజాపాలకులతో సమన్వయం అవసరం. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పారదర్శకత, వేగం, ఖచ్చితత్వం మెరుగుపరచవచ్చు. జనగణన అనేది కేవలం గణాంక లెక్కింపే కాదు ఇది దేశఅభివృద్ధికి మార్గదర్శి, ప్రజాస్వామ్యానికి పరిపూర్ణ నాంది. ఇది సమాజంలోని మార్పులను అర్థం చేసుకోవడంలో, పాలనను ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చడంలో కేంద్ర బిందువుగా నిలుస్తుంది. ఆధునిక సాంకేతికతతో, చట్టపరమైన భద్రతతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన సమగ్ర జనగణన దిశగా భారత దేశం పురోగమించాలి. ఎందుకంటే గణాంకాలు లేని అభివృద్ధి అనేది దిశా రహిత ప్రయాణం. ఈ ప్రక్రియలో ప్రతి పౌరుడు చురుకైన భాగస్వామిగా ఉండాలి. •





# అన్నదాతల ఆత్మహత్యలు ఇంకెంతకాలం?



డా॥ ఎ. నాగరాజ నాయుడు

నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో రైతులు లాభంలోఉన్నారా? వారు చేసే వ్యవసాయం లాభార్జనతో ఉన్నదా? దేశంలో రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావాల్సింది ఏమిటి? ఒకటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం తద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో 500 శాతం వ్యవసాయ ఉత్పత్తులు పెరిగినాయి. రెండవది వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర అమలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. ఇక్కడనే మన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనేక దశాబ్దాల వెనక్కి తిరిగి చూసుకుంటే హరిత విప్లవం ద్వారా దేశంలో వ్యవసాయ ఉత్పత్తి భారీగా పెరిగినప్పటికీ వ్యవసాయదారుల స్థితిగతులు మాత్రం రానురాను దిగజారిపోతున్నాయి. రైతుకు గనుక స్వామినాథం కమిటీ సూచన తరహాలో గిట్టుబాటు ధర ఇస్తే అది వినియోగదారుల ధరల పెరుగుదల రూపంలో భారం అవుతుందనేది ప్రభుత్వ విధానం. అయితే అసలు సమస్య వినియోగదారులది కాదు. కార్పొరేట్ యాజమాన్యాలది. ఎలాగంటే రైతాంగానికి కనీసం మద్దతు ధర ఇవ్వడం వల్ల నగర ప్రాంతాల్లో వినియోగదారులకు ధరలు పెరగాయనుకుందాం. ఈ వినియోగదారుల్లో అత్యధికులు కార్మికులు ఉద్యోగులే ఉంటారు. వీరి ధరల భారాన్ని భరించలేక తమ యాజమాన్యాలను అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తారు. అది అసలు కథ అంటే రైతుకు మద్దతు ధర ఇవ్వడం వల్ల ఉద్యోగాలు కార్మికులు అధిక వేతనాల కోసం కార్పొరేటర యాజమాన్యం మీద ఒత్తిడి తెస్తారు. కార్పొరేట్లకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టే ప్రభుత్వం మద్దతు ధరలకు సుముఖంగా లేదు. కార్మికులను ఉద్యోగులను సాధ్యమైనంత తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం కార్పొరేట్ల స్వభావం. లాభాలను పెంచుకోవడం కోసం వారికి ఇది అవసరం. దీనికోసం నగర ప్రాంతాల్లో నిత్యవసరాల ధరలు సాధ్యమైనంత తక్కువ ఉండటం కూడా వారికి అవసరం. ఇందుకోసమే కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రైతు ప్రయోజనాలను ఆర్థిక స్థితిగతులను పక్కనపెట్టి వారి ఉత్పత్తులను తక్కువ ధరలకు నగరాలకు తరలిస్తున్నాయి. నేడు అమలు జరుగుతున్న ప్రభుత్వ రైతు విధానాల సారాంశం ఇదే. గ్రామాలను కొట్టి నగరాలకు పెట్టడమే. నగరాలకు పెట్టడం అంటే అంతిమంగా నగర ప్రాంత కార్పొరేట్లకు దోచి పెట్టడమే. ఈ క్రమంలో గత మూడు దశాబ్దాలుగా రైతులు నష్టపోతూనే ఉన్నారు. వ్యవసాయ రంగంలో బతకడం కష్టమైతేనే రైతు వలసకూలీగా మారి నగర బాటపడతాడు. కార్పొరేట్లకూ కావాల్సింది ఇదే. నగరాలలో మానవ వనరుల సరఫరా అధికంగా ఉండాలి. అంటేనే ఉపాధి కోసం పోటీ పెరుగుతుంది. అలా పెరిగితేనే ఉద్యోగాలకు ఇచ్చే వేతనాలను తగ్గించే అవకాశం కార్పొరేటర్లకూ కలుగుతుంది. నేడు



దేశంలో జరుగుతున్న ఆర్థిభివృద్ధి చాలా మటుకు పట్టణ సేవారంగ ఆధారితమైంది. 45 శాతం మంది భారతీయులకు వ్యవసాయం ఉపాధి కల్పిస్తున్నప్పటికీ జిడిపిలో వ్యవసాయ రంగవాటా కేవలం 15శాతమే. అందువలనవ్యవసాయదారుల ఆదాయాలు అత్యల్ప స్థాయిలో ఉన్నాయి. 55 శాతం రైతు కుటుంబాలు అప్పుల బాధతో ఉన్నాయని 2021-22లో నాబార్డ్ తెలియజేసింది. వ్యవసాయ కుటుంబాల సగటు రుణభారం 91231 రూపాయలని 2025లో ప్రభుత్వ నివేదికలు తెలియజేస్తున్నాయి. 13.08 కోట్లమంది రైతులు వాణిజ్య బ్యాంకులకు రూ.2767346 కోట్లు బకాయిలు చెల్లించాలి. సహకార బ్యాంకులకు 3.34కోట్ల రైతులు రూ.2,65,419 కోట్లు బకాయిలు ఉన్నారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు 2.31కోట్ల మంది రైతులు రూ. 3,19,881 కోట్లు బకాయిలు పడ్డారు. ఇలా రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన్ లబ్ధిపొందే రైతులు 2022లో 10.47 కోట్ల మంది కాగా 2023 వాటికి 8.1కోటికి తగ్గిపోయారు. 2025నాటికి 9.85కోట్ల మంది లబ్ధిపొందారని ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. ఇలా రైతుకు అందుతున్న సహాయాలు మాత్రం తగ్గిపోతున్నాయి. ఫలితంగా రైతులకు ఆత్మహత్యలే శరణమయ్యాయి. 2014 నుంచి 2022 వరకు 100474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం గత దశాబ్ద కాలంలో 112000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం దీనిని పాలకులు పట్టించుకోకపోవడం అత్యంత దయనీయమైన పరిస్థితి. ధరల యంత్రాంగాన్ని ఎవరు నియంత్రిస్తారుకార్పొరేట్లు అంటే కార్పొరేట్ల చేతుల్లో రైతులు చావు దెబ్బతింటున్నా పాలకులు కార్పొరేట్‌ల జోలికిపోరు. రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో1990-91 లో వ్యవసాయ రంగం వాటా జిడిపిలో 35శాతం కాగా 2022-23లో 15 శాతానికి పడిపోయింది. వ్యవసాయ రంగంపై ఆధారపడిన శ్రామిక జనాభా మాత్రం 60 శాతానికి తగ్గలేదు. ఆర్థిక అభివృద్ధి జరిగేటప్పుడు శ్రామికజనాభా సాధారణంగా వ్యవసాయ రంగం నుంచి ముందుగా పారిశ్రామిక రంగం వైపు, తరువాత సేవల రంగం వైపు బదిలీ జరగాలి. అలా జరగడం లేదు. ఇది ఆర్థిక అభివృద్ధి ప్రక్రియ కాదు. ప్రభుత్వ నియంత్రణ లేనందువలన ఉత్పత్తి ఉద్యోగిత వస్తు ఉత్పత్తి మార్కెట్ కార్పొరేట్ రంగ నియంత్రణలో ఉన్నందువలన ఉత్పత్తి ప్రక్రియ అంతా కార్పొరేటర్ల లాభాల కోసమే ఇలా జరుగుతున్నది. కరోనా కాలంలో మన రైతులు వారి ఉత్పత్తులను ప్రపంచంలో నూరు దేశాలకు పైగా పంపించి సహాయపడినారు. ప్రధానమంత్రి అనేక సందర్భాల్లో దేశంలోని రైతులను ప్రశంసించినప్పటికీ తమ పంటలకు హామీ ధరలు ఉండాలని దీర్ఘకాలంగా రైతులు చేస్తున్న డిమాండ్నుమాత్రం పట్టించుకోలేదు. వ్యవసాయ రాయితీలను అందించడంలో చైనా అగ్రస్థానంలో ఉంది. భారతదేశం మాత్రం వ్యవసాయ మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు రైతులను వదిలేసింది. ప్రపంచవాణిజ్య సంస్థ ఒప్పందాల ప్రకారం మనవ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుచున్నది. ఎటు చూసినా సరళీకృత ఆర్థికవిధానాల వలన మార్కెట్ శక్తులు మాత్రమే లాభపడుతున్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని చట్టబద్ధత కల్పించాలని రైతులు అడుగుతున్నా కేంద్రప్రభుత్వం ససేమిరా ఒప్పుకోవడం లేదు. కనీసమద్దతు ధర చట్టబద్ధత కోసం ఎంతోమంది రైతులు ప్రాణత్యాగం కూడా చేశారు. గతమూడు దశాబ్దాలలో మూడు లక్షలమంది రైతులు ఆత్మహత్యచేసుకోవడం ఎవరిపాపం? మనది నాలుగవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయినప్పటికీ దేశానికి అన్నం పెట్టే రైతు పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంది. •

# అమెరికాలోని టెక్సాస్‌లో జలప్రళయం

## 82కి పెరిగిన మృతుల సంఖ్య



**టెక్సాస్, జూలై 7:** అమెరికాలోని టెక్సాస్‌లో వరదలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వరదల తీవ్రత ఎంతగా ఉందంటే ఎన్నో ఇళ్లు నీళ్లలో కొట్టుకుపోయాయి. ఈ జల విపత్తులో ఎంతోమంది ప్రాణాలను కోల్పోయారు. కుండపోత వర్షాల కారణంగా సంభవించిన ఈ ఆకస్మిక వరదల్లో చనిపోయిన వారి సంఖ్య 82కు పెరిగింది. మరో 41 మంది గల్లంతయ్యారు. టెక్సాస్‌లోని కెర్ కౌంటీ, టెక్సాస్ హిల్ కంట్రీలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలు వరదల్లో కొట్టుకుపోవడం వల్ల, ఆయా చోట్ల 68 మంది మృతదేహాలు లభించాయి. వీరిలో 28 మంది పిల్లలే ఉండటం విషాదకరమని పోలీసు అధికారి లారీ లీథా తెలిపారు. రాష్ట్రంలోని ట్రావిస్, బర్నెట్, కెండాల్, టామ్ గ్రీన్, విలియమ్సన్ కౌంటీలలోనూ 10 మంది చనిపోయారని చెప్పారు. టెక్సాస్ హిల్ కంట్రీ నదీ తీరంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరానికి హాజరైన 10 మంది బాలికలు, ఒక వ్యక్తి ఆచూకీ గల్లంతైందని పోలీసులు ప్రకటించారు. వారి క్యాబిన్లు వరదల్లో కొట్టుకుపోయాయని తెలిపారు. వారి ఆచూకీని గుర్తించే వరకు సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. వరదలు కారణంగా సెంట్రల్ టెక్సాస్ ప్రాంతం భౌగోళికంగా సమస్యాత్మకంగా ఉంటుంది. అందుకే సహాయక చర్యలు చేపట్టడం రెస్క్యూ టీమ్‌లకు పెద్ద సవాల్‌గా మారిందని అధికారులు తెలిపారు. గ్వాడలూపే నదిపై మిలిటరీ హెలికాప్టర్ సాయంతో సహాయక చర్యలుచేపట్టారు. ఈ విపత్తుపై టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ తొలిసారిగా కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల్లో 41 మంది గల్లంతయ్యారని, ఈ సంఖ్య మరింత పెరగొచ్చని ఆయన వెల్లడించారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని టెక్సాస్ ప్రజా భద్రతా విభాగం కల్నల్ ఫ్రీమన్ మార్టిన్ వెల్లడించారు. తదుపరి మంగళవారం వరకు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, వాటి వల్ల మరోసారి భీకర వరదలు సంభవించవచ్చని ఆయన హెచ్చరించారు. నదులు కూడా ఉప్పొంగి ప్రమాదకర వరదలను సృష్టించే అవకాశం ఉందంటూ కెర్ కౌంటీలోని ప్రజల ఫోన్లకు అత్యవసర సందేశాలు అందాయి. ప్రజలను అప్రమత్తం చేసేందుకు కెర్ కౌంటీలో ఉన్న క్యాంప్ మిస్టిక్ వద్ద ఈ అంశంపై లౌడ్ స్పీకర్లతో అనౌన్స్‌మెంట్లు చేయించారు. వెంటనే క్యాంప్ మిస్టిక్ పరిసరాలను వదిలి వెళ్లాలని ప్రజలకు సూచించారు. కాగా, టెక్సాస్ వరదల్లో చిక్కుకున్న 850 మందిని రక్షించామని అధికారులు ప్రకటించారు. వరదలకు విరిగిపోయిన చెట్లు సహాయక చర్యల్లో రెస్క్యూ సిబ్బంది వాయువేగంతో స్పందించారన్నారు. జూలై 4న టెక్సాస్ రాష్ట్రంలో కుండపోత వర్షాలు కురిశాయి. ఆరోజు అర్ధరాత్రి 1 గంటలకు టెక్సాస్‌లోని గ్వాడలూపే నదిలో నీటిమట్టం వేగంగా పెరిగిపోయింది. దీన్ని మొట్టమొదట ఆరోన్ బరేరా అనే వ్యక్తి కళ్లారా చూశారు. ఈ నదీతీరంలో ఏర్పాటుచేసిన ఒక సమ్మర్ క్యాంప్‌లో ఆయన ఫెసిలిటీస్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. దీనిపై వెంటనే ఆరోన్ బరేరా తన బాస్‌కు సమాచారాన్ని అందించారు. ఆ వెంటనే నదీతీరంలో ఉన్న క్యాంపును ఖాళీ చేయించి ప్రదేశానికి తరలించారు. క్యాంపులో ఉన్న దాదాపు 70 మంది పిల్లలు, పెద్దలను సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లారు. అయితే సమీపంలోని హంట్ అనే ప్రాంతంలో ఉన్న మరో సమ్మర్ క్యాంపును వరద జలాలు కుదిపేశాయి. అయితే అక్కడ వెంటనే సహాయక చర్యలు చేపట్టి, క్యాంపులో ఉన్న పిల్లలు, పెద్దలను రక్షించారు. వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

# బంగ్లాను ఖాళీ చేసేస్తున్నా.. మాజీ చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై 7:** మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తనకు కేటాయించిన అధికారిక బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదు. కాలపరిమితి దాటినా ఆయన ఆ ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదు. దీంతో విసుగెత్తిన సుప్రీంకోర్టు రెండు రోజుల క్రితం కేంద్రానికి లేఖ రాసింది. మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌పై విమర్శలు రావడంతో ఆయన స్పందించారు. ఇంట్లో ఉన్న లగేజీ మొత్తం ప్యాక్ చేసుకున్నామని, త్వరలోనే భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి మరో ప్రభుత్వ కిరాయి ఇంటికి వెళ్లనున్నట్లు చెప్పారు. చంద్రచూడ్ భార్య కల్పన కాగా, ఆ జంటకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆ ఇద్దరూ దివ్యాంగులే. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యూఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ 5లో ఆయన నివాసం ఉంటున్నారు. తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాలో ఎందుకు ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుందో డీవై చంద్రచూడ్ చెప్పారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఉన్న లగేజీని ప్యాకప్ చేశామని, కొంత లగేజీ కొత్త ఇంటికి తరలించామని, కొంత స్టోర్‌రూమ్‌లో ఉందన్నారు. సీజేఐ డీవై చంద్రచూడ్ 2024, నవంబర్ 8వ తేదీన రిటైర్ అయ్యారు. బంగ్లా ఎక్స్‌టెషన్ గురించి పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే తన కూతుళ్లు దివ్యాంగులని, వాళ్లు ఎప్పుడూ వీల్‌చైయిర్‌లో ఉంటారని, వాళ్ల ఆరోగ్యం దృష్ట్యా బంగ్లా ఖాళీ చేయడం ఆలస్యం అయ్యిందన్నారు. కూతుళ్లు ప్రియాంకా, మహి వింత వ్యాధితో బాధపడుతున్నారని, వాళ్ల అవసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని, కూతుళ్లు ఇద్దరికీ నిమలైన్ మయోపథి అనే వ్యాధి ఉందని, జన్యుపరమైన ఆ వ్యాధి వల్ల వాళ్ల ఎముక మాంసం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు వాళ్లకు చాలా ఉన్నత ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని, ప్రత్యేకమైన నర్సులు వాళ్లను చూసుకుంటారని, కూతుళ్లకు అనువైన రీతిలో ఉండే ఇంటి కోసం వెతికామని, కానీ ఢిల్లీలో అలాంటి ఇళ్లు దొరకడం లేదని, ఇద్దరు కూతుళ్లను చూసుకోవాల్సిన బాధ్యత తమమీదే ఉందన్నారు. అయితే కొత్త ఇళ్లు పూర్తి అయిన సమాచారం అందగానే ఆ ఇంట్లోకి వెళ్లనున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తన పెద్ద కూతురు ప్రియాంకా 44 రోజుల పాటు ఐసీయూలో చికిత్స పొందినట్లు చెప్పారు. సిమ్లాలో హాలీడే కోసం వెళ్లినప్పుడు ఆ అమ్మాయి చాలా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ట్రాచెస్టమీ ట్యూబ్‌తో ఆమె చికిత్స జరుగుతోందన్నారు. తమ కూతుళ్లకు నిరంతరం ఛాతి, శ్వాసకోస, నరాల సంబంధిత థెరపీ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రెగ్యులర్‌గా పెయిన్, స్పీచ్ చికిత్స కూడా జరుగుతోందన్నారు. గతంలో మాజీ సీజేఐలు కూడా అధికార నివాసాల్లో ఎక్స్‌టెన్షన్ తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీజేఐ యూయూ లలిత్, ఎన్వీ రమణ తో పాటు ఇతర టాప్ జడ్జిలు ఆ అవకాశాన్ని వాడుకున్నట్లు చంద్రచూడ్ చెప్పారు. రిటైర్మెంట్ సమయంలో జరిగిన పరిణామాల గురించి జస్టిస్ చంద్రచూడ్ వివరిస్తూ తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సీజేఐ సంజీవ్ ఖన్నాతో బంగ్లాను ఖాళీ చేసే అంశాన్ని మాట్లాడినట్లు చెప్పారు. సీజేఐ బంగ్లాలోనే కొనసామని జస్టిస్ ఖన్నా తనకు చెప్పినట్లు చంద్రచూడ్ తెలిపారు. ఎందుకంటే జస్టిస్ ఖన్నా ప్రభుత్వ బంగ్లాలో ఉండాలనుకోలేదన్నారు. ఖన్నా హామీ నేపథ్యంలో చంద్రచూడ్ అక్కడే ఉంటున్నారు. రిటైర్మెంట్ తర్వాత కేవలం ఆర్నెళ్ల వరకే ఎక్స్‌టెన్షన్ ఉంటుంది. కానీ ఈ ఏడాది మే 31 వరకు అదనంగా పొడిగింపు ఇచ్చారు. ఆ కాలపరిమితి దాటడంతో చంద్రచూడ్‌ను బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ కేంద్రానికి సుప్రీం లేఖ రాసింది.

# భారత్ రక్షణ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా డిమాండ్

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, జూలై 7:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతీయ రక్షణ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 2024లో ప్రపంచ సైనిక వ్యయం 2.7ట్రిలియన్ డాలర్లకు పైగా పెరిగిందని, భారత్ కోసం ఓ పెద్ద మార్కెట్ ఎదురుచూస్తోందని అన్నారు. సోమవారం డీఆర్‌డీఓ భవనంలో డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన కంట్రోలర్స్ కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ప్రపంచం ఇప్పుడు మన రక్షణ రంగం వైపు చూస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికులు చూపిన పరాక్రమం, అలాగే మన దేశీయ పరికరాల సామర్థ్యాన్ని ప్రదర్శించిన తీరు వల్ల ఇక్కడి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ప్రపంచంలోని కొన్ని దేశాల జీడీపీ కంటే భారత్ రక్షణ బడ్జెట్ ఎక్కువ. ప్రజలు కష్టపడి సంపాదించిన ఆదాయంలో గణనీయమైన భాగాన్ని రక్షణ మంత్రిత్వ శాఖకు కేటాయించినప్పుడు దానిని సమర్థవంతంగా వినియోగించే బాధ్యత కూడా పెరుగుతుంది. రక్షణ వ్యయం పెరగడం ఒక్కటే కాదు. దాన్ని సరైన లక్ష్యాల కోసం, సరైన సమయంలో, సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉంది అని రాజనాథ్ సింగ్ చెప్పారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన గవర్నమెంట్ ఈ మార్కెట్ ప్లేస్ పోర్టల్ నుంచి రక్షణ ఉత్పత్తుల కొనగోళ్లకు అనుమతి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఈ నిర్ణయం వల్ల పారదర్శకత, సమర్థత పెరుగుతుంది. అంతేకాదు సమగ్ర వేతన వ్యవస్థ, డేటాబేస్ నిర్వహణపై కూడా ఈ విభాగం పని చేస్తోందని తెలిసింది. ఇక శాంతంగా ఉన్నామంటే అది కేవలం ఒక భ్రమ మాత్రమే అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మనం ప్రశాంతంగా ఉన్న సమయాల్లో కూడా అనిశ్చితికి సిద్ధంగా ఉండాలి. ఆకస్మిక మార్పులు మన ఆర్థిక, కార్యచరణ పరిస్థితులను మారుస్తాయి. పరికరాల ఉత్పత్తినిపెంచడమేకాదు. నూతన సాంకేతికతలతో ఎప్పటికప్పుడు వినూత్న పద్ధతుల్లో స్పందించగలిగేలా సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. జులై 7 నుంచి 9 వరకు జరగనున్న ఈ కంట్రోలర్స్ కాన్ఫరెన్స్‌ను డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తోంది. సోమవారం ఈ సమావేశాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు, రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, ఫైనాన్షియల్ అడ్వైజర్ ఎస్‌జీ. దస్తీదార్, డిఫెన్స్ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్ మయాంక్ శర్మ పాల్గొన్నారు.

## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

# మినీబస్సు కారు ఢీ: 8 మంది మృతి



**హోషియార్‌పూర్,జూలై 7:** పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిలాల్లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి, రోడ్డుపై బోల్తా పడింది. దీంతో ఎనిమిది మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉన్నాడు. ఘటనలో గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. దాసుహాహాజీపూర్ రహదారిలోని అడ్డా సాగర్ సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనితో చట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టాలని చూశారు. కానీ బస్సు బోల్తాపడి ఉండడంతో లోపల ఉన్నవారిని రక్షించేందుకు జేసీబీ వాహానాన్ని ఉపయోగించాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో సహా 15 మందికి పైగా గాయపడ్డారు. ఇక బస్సు ఢీకొనడంతో కారులోని వారికి కూడా గాయాలు అయ్యాయి. గాయపడిన వారందరినీ స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే క్షతగాత్రుల గురించి వారి కుటుంబాలకు సమాచారం అందించాం. ప్రస్తుతం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం పంపించాం. ప్రాథమిక దర్యాప్తులో అధిక వేగంతో బస్సు నడపడమే ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తును ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు. మా ఇల్లు ఇక్కడకు సమీపంలోనే ఉంది. నేను ఇంటి బయట సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉన్నాను. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి వచ్చాను. బస్సు లోపల నుంచి పిల్లలు, మహిళల అరుపులు వినిపించాయి. ఏదో ఒక విధంగా బోల్తా పడిన బస్సులోకి వెళ్లి ప్రయాణికులను ఒక్కొక్కరిగా బయటకు తీసుకువచ్చాను. ప్రస్తుతం ప్రయాణికుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. చాలా మంది అక్కడికక్కడే మరణించారు. ప్రత్యక్ష సాక్షివిచారం వ్యక్తం చేసిన సీఎంఈ ప్రమాదంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సోషల్‌మీడియా వేదికగా విచారం వ్యక్తం చేశారు.

## ఓటర్ల జాబితాల సవరణలపై సుప్రీంలో పిటిషన్

# విచారణకు స్వీకరించిన న్యాయమూర్తుల బెంచ్

**న్యూఢిల్లీ, జూలై 7:** ఓటర్ జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ నెల 10న సుప్రీంకోర్టు విచారించనున్నది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది.

ఎన్నికల కమిషన్ తీసు కున్న చర్యల చెల్లుబాటును పరిశీలించనున్నట్లు పేర్కొంది. పలువురు దాఖలుచేసిన ఈ పిటిషన్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్జి బెంచ్ గురువారం కేసును విచారించేందుకు అంగీకరించింది.

ఈ పిటిషన్‌లపై ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేయాలని బెంచ్‌ను సిబల్ కోరగా విచారణ జరుగుతుందని జస్టిస్ సుధాన్షు తెలిపారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను సవాల్ చేస్తూ ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాతో పాటు ఏడీఆర్ సంస్థ పిటిషన్ దాఖలు చేశారు. ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వెంటనే అమలు చేయాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను కొట్టివేయాలని మనోజ్ ఝా కోరారు.

ఈసీ ఉత్తర్వులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కువ్యక్తిగత స్వేచ్ఛ), ఆర్టికల్ 325 (కులం, మతం, లింగం ఆధారంగా ఎవరినీ ఓటరు జాబితా నుంచి మినహాయించకూడదు), ఆర్టికల్ 326 (18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులు)లను ఉల్లంఘిస్తుందని ఆదేశాలను రద్దు చేయాలని మనోజ్ ఝా కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రాజ్యాం గంలోని నిబంధనలు ఉల్లంఘించిందని ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే దేశంలో పెద్ద సంఖ్యలో ఓట్లు కోల్పోయే అవకాశం ఉంటుందని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలను బలహీనంగా మారు స్తుందన్నారు.

ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సైతం పిటిషన్ దాఖలు చేసింది.



# ముంబై ఉగ్రదాడులకు సహకరించింది నేనే!

## విచారణలో తహవూర్‌రాణా ఒప్పుకోలు

**ముంబయి,జూలై 7:** ముంబై 26/11 ఉగ్రదాడుల కేసులో ప్రధాన కుట్రదారుడైన తహవూర్ హుస్సేన్ రాణా, విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. సుదీర్ఘ దౌత్య పోరాటం తర్వాత భారత్‌కు అప్పగించబడిన 64 ఏళ్ల రాణా, ముంబై పోలీసుల క్రైమ్ బ్రాంచ్ విచారణలో దాడుల వెనుక ఉన్న కుట్ర గుట్టు విప్పాడు. దాడుల మాస్టర్‌మైండ్ డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి తాను ఎలా సహాయపడిందీ పూసగుచ్చినట్లు వివరించాడు. ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ వంటి ప్రధాన ప్రాంతాలను లక్ష్యాలుగా గుర్తించడంలో హెడ్లీకి సహకరించానని రాణా అంగీకరించాడు. దాడులకు ముందు ఉగ్రవాదులు నిఘా పెట్టేందుకు వీలుగా 'ఇమ్మిగ్రెంట్ లా సెంటర్' పేరుతో ఒక ముసుగు కంపెనీని ఏర్పాటు చేయాలనే ఆలోచన తనదేనని రాణా ఒప్పుకున్నాడు. ఈ కంపెనీ ముసుగులోనే హెడ్లీ భారత్‌లోని పలు నగరాల్లో పర్యటించి సమాచారం సేకరించాడు. గతంలో తాను పాకిస్థాన్ సైన్యంలో కెప్టెన్ హోదాలో డాక్టర్‌గా పనిచేసినట్లు రాణా వెల్లడించాడు. సియాచిన్ వంటి సున్నిత ప్రాంతాల్లో పని చేస్తున్నప్పుడు అనారోగ్యం కారణంగా విధులకు దూరమవడంతో తనను సైన్యం నుంచి పారిపోయిన వ్యక్తిగా ప్రకటించారని తెలిపాడు. ఈ రికార్డును సరిచేయిస్తానని హెడ్లీ హామీ ఇవ్వడంతోనే తాను ఉగ్రకుట్రలో భాగమైనట్లు చెప్పాడు. పాకిస్థాన్ సైనిక యంత్రాంగం, గూఢచార సంస్థ ఐఎస్ఐ, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థలతో తాను చురుగ్గా సమన్వయం చేసుకున్నట్లు అంగీకరించాడు. దాడుల సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సాజిద్ మీర్, అబ్దుల్ రెహ్మాన్ పాషా, మేజర్ ఇక్బాల్ వంటి పాక్ అధికారులు తనకు తెలుసని కూడా రాణా అంగీకరించినట్లు సమాచారం. నవంబర్ 2008లో దాడులకు కొద్దిరోజుల ముందు తాను ముంబైలోని పోవాయ్‌లో ఒక హోటల్‌లో బస చేసి, దాడులకు ముందు దుబాయ్ మీదుగా బీజింగ్ వెళ్లిపోయినట్లు రాణా విచారణలో తెలిపాడు. ఈ కేసులో రాణా పాత్రను 14 మంది సాక్షులు ధృవీకరించినట్లు క్రైమ్ బ్రాంచ్ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది.

# శివసేన బ్రదర్స్‌ను కుదిపేస్తున్న బాల్‌థాకరే విడియో!



**ముంబయి,జూలై 7:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా రాజకీయంగా దూరంగా ఉంటున్న థాకరే సోదరులు ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే మరాఠీ భాష పరిరక్షణ కోసం ఒక్కటయ్యారు. ఇదే సమయంలో, వారి తండ్రి, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేకు చెందిన ఓ పాత వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో హిందీ భాషను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయడాన్ని విజయంగా అభివర్ణిస్తూ శనివారం ముంబైలో ఉద్ధవ్, రాజ్ కలిసి ఓ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా, రాబోయే ముంబై నగర పాలక సంస్థ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని ఉద్ధవ్ థాకరే ప్రకటించారు. బీజేపీ ప్రభుత్వం హిందీని ప్రజలపై రుద్దడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, బాల్ థాకరే పాత వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ వీడియోలో, 'నేను మహారాష్ట్రలో మరాఠీ వాడిని కావచ్చు, కానీ భారతదేశంలో నేను హిందువును. మనం భాషా గుర్తింపుల కంటే హిందుత్వానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయనమాట్లాడారు. తండ్రి సిద్ధాంతాలకు భిన్నంగా కొడుకులు భాషా రాజకీయాలు చేస్తున్నారంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. మహారాష్ట్రలో 1నుంచి 5వ తరగతి వరకు హిందీని తప్పనిసరి చేస్తూ ఏప్రిల్‌లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ వివాదం రాజుకుంది.

# బిలావల్‌భుట్టో వ్యాఖ్యలపై సయీద్ కుమారుడి ఫైర్!



**కరాచి,జూలై 7:** పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలు ఆ దేశంలో తీవ్ర దుమారం రేపాయి. భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులను అప్పగించేందుకు సిద్ధమంటూ ఆయన చేసిన ప్రతిపాదనపై లష్కరే తోయిబా (ఎల్ఈటీ) చీఫ్ హాఫీజ్ సయీద్ కుమారుడు తల్హా సయీద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిలావల్ వ్యాఖ్యలను బాధ్యతారాహితమైనవిగా అభివర్ణించిన తల్హా, పాకిస్థానీయులను కాకుండా భారత నాయకులనే తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. భారత్‌తో విశ్వాసం పెంచే చర్యల్లో భాగంగా హాఫీజ్ సయీద్, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ వంటి ఉగ్రవాదులను అప్పగించేందుకు పాకిస్థాన్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇందుకు భారత్ కూడా సహకరించేందుకు సుముఖత చూపాలని అన్నారు.

ఈ వ్యాఖ్యలపై ఆదివారం ఓ వీడియో విడుదల చేసిన తల్హా సయీద్ తీవ్రంగా స్పందించారు. "శత్రుదేశమైన భారత్‌కు మా నాన్నను అప్పగించాలని బిలావల్ సూచించడం పాకిస్థాన్‌కు అంతర్జాతీయంగా అవమానం కలిగించింది. దీన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తాం" అని హెచ్చరించారు. భుట్టో కుటుంబం ఎప్పుడూ పాశ్చాత్య దేశాలు, భారత్ వాదనకే మద్దతు ఇస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వివాదంపై లష్కరే తోయిబా రాజకీయ విభాగమైన పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్థాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోంది భారతేనని ఆరోపించింది. కాగా, అమెరికా ట్రెజరీ విభాగం హాఫీజ్ సయీద్‌తో పాటు ఆయన కుమారుడు తల్హాను కూడా అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చిన విషయం తెలిసిందే.

# 'గెలాక్సీ లీడర్'ను ధ్వంసం చేసిన ఇజ్రాయెల్

## హూతీలపై దాడి!



**టెల్‌అవీవ్, జూలై 7:** దాదాపు రెండేళ్ల క్రితం హైజాక్‌కు గురైన 'గెలాక్సీ లీడర్' నౌకను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఇరాన్‌తో కాల్పులు విరమణ ఒప్పందం కుదరిరిన తర్వాత తొలిసారి ఇజ్రాయెల్ దళాలు యెమన్‌లోని హూతీ రెబల్స్ స్థావరాలపై వైమానిక దాడులు చేశాయి. ఈ నౌకను 2023లో హూతీలు హైజాక్ చేసి యెమెన్ పోర్టులో ఉంచారు. దీనిలో 25 మంది బందీలను కొన్నాళ్ల తర్వాత విడుదల చేశారు. ఈ నౌకను ఇజ్రాయెల్‌కు చెందినదిగా సదరు రెబల్స్ అనుమానిస్తున్నారు. దీంతోపాటు ఇజ్రాయెల్‌కు చెందిన మొత్తం నౌకలను లక్ష్యంగా చేసుకొంటామని హూతీలు హెచ్చరించారు. 'గెలాక్సీ లీడర్' నౌక హైజాక్‌ను ఇజ్రాయెల్, పశ్చిమదేశాలపై సాధించిన విజయంగా చెప్పుకోవడం మొదలుపెట్టింది. తుర్కియే నుంచి భారత్‌కు వెళుతుండగా దీనిని హైజాక్ చేశారు. ఈ నౌకను హూతీలు ఇతర ఓడలపై దాడులకు వాడటం మొదలుపెట్టారు. దీనిపై ఓ రాడార్ వ్యవస్థను బిగించారు. దాని సాయంతో ఎర్రసముద్రంపై నుంచి వెళుతున్న నౌకలను ట్రాక్ చేయడం మొదలుపెట్టారు. దీంతో ఇజ్రాయెల్ దళాలు ఈ నౌకను తాజా దాడుల్లో ధ్వంసం చేశాయి. దీంతోపాటు రేవులైన హుదైద్, సలీఫ్, రస్ ఇసాలోని లక్ష్యాలపై బాంబులు వేశాయి. వీటితోపాటు ఓ విద్యుత్తు కేంద్రాన్ని కూడా పేల్చేసింది.

**ఎర్ర సముద్రంలో నౌకలపై దాడులు:** అంతకు ముందు హూతీ రెబల్స్ ఎర్ర సముద్రంలో లైబీరియా పతాకంపై ప్రయాణిస్తున్న నౌకపై దాడులు చేసింది. దీంతోపాటు గ్రీస్‌కు చెందిన బల్క్ క్యారియర్‌పై కూడా దాడి జరిగింది. డ్రోన్లు బోట్లు ఈ నౌకను ఢీకొన్నాయి. దీంతోపాటు రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడి జరిగింది.

# తూర్పు ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

## 18 కి.మీ. ఎత్తుకు ఎగసిపడుతున్న బూడిద



**పడాంగ్, జూలై 7:** తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం సోమవారం బద్దలైంది. ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవోటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్లు ఇండోనేసియా భూగర్భశాస్త్ర ఏజెన్సీ పేర్కొంది. అగ్నిపర్వతం నుంచి దాదాపు 18 కి.మీ. ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని తెలిపింది. దీంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. 'అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. త్వరగా గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నాం' అని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతంలో బూడిద ఇప్పటికీ ఎగసిపడుతోందని, పెద్ద మొత్తంలో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఆకాశంలోకి భారీగా బూడిద ఎగసిపడుతుండడంతో పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయినట్లు బాలి విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. గతేడాది నవంబరులో లకిలకి పర్వతం బద్దలు కావడంతో 9 మంది మరణించారు. ఈ యేడాది మార్చిలోనూ అగ్నిపర్వతం పలుమార్లు బద్దలైంది.

## హిమాచల్‌ప్రదేశ్‌లో బ్యాంక్‌ను ముంచెత్తిన వరద

# బంగారం, డబ్బు ఏమయ్యాయో..?



**సిమ్లా, జూలై 7:** బంగారం, డబ్బు, ఆస్తిపాస్తుల దస్త్రాలు బ్యాంకుల్లో ఉంచి నిశ్చింతగా ఉంటారు ప్రజలు. కానీ హిమాచల్‌ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ఆ ఆశలు గల్లంతయ్యాయి. బ్యాంక్‌లోకి వరదనీరు ముంచెత్తడంతో తమ సొమ్ము ఏమైందోనని డిపాజిటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని ఎనిమిదివేల మంది ప్రజలకు ఒక కోఆపరేటివ్ బ్యాంక్ ఉంది. అయితే గత నెల నుంచి కురుస్తున్న వర్షాల ప్రభావం దానిపై పడింది. వాన నీరు, కొట్టుకొచ్చిన శిథిలాలు బ్యాంక్ రెండు అంతస్తుల భవనంలోని మొదటి ఫ్లోర్‌ను ముంచెత్తాయి. దాంతో దాని షటర్లు దెబ్బతిన్నాయి. ఈ విపత్తుతో కోట్లాది రూపాయల నగదు, బంగారం డిపాజిట్లపై ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది. స్థానిక వ్యాపారి ఒకరు మాట్లాడుతూ 'మా ప్రాంతంలో ఉన్న బ్యాంక్ ఇదొక్కటే. చాలా కాలం నుంచి ఇది నడుస్తోంది. దీనిలో ప్రతిరోజు భారీ సంఖ్యలో లావాదేవీలు జరుగుతుంటాయి. ఇప్పుడు అందులో ఉంచిన నగదు, బంగారం, పత్రాలు ఏమైఉంటాయో?'అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వరదల్లో ఏవైనా కొట్టుకుపోయి, దోపిడీకి గురికావొచ్చని స్థానికులు కాపలా కాస్తుండటం గమనార్హం.

జూన్ 20నుంచి జూలై 6వ తేదీ వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో 23 సార్లు ఆకస్మిక వరదలు వచ్చాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో ఇప్పటివరకు 78 మంది ప్రాణాలు కోల్పోయారు. 37 మంది ఆచూకీ లేకుండా పోయారు. వారికోసం గాలింపు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా సోమ, మంగళ, బుధవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్, ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

**ఇంట్లో అనాథగా 11 నెలల చిన్నారి:** గతవారం నుంచి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో 11 నెలల చిన్నారి అనాథగా మారింది. రాత్రి సమయంలో భారీ వర్షం కురుస్తుండటంతో నీరు ఇంట్లోకి రాకుండా పక్కకు పంపేందుకు రమేశ్‌కుమార్ కుటుంబం ఇంటిబయటకు వచ్చింది. అప్పుడే కొండచరియ విరిగిపడటంతో రమేశ్‌తో పాటు భార్య, తల్లి ప్రాణాలు కోల్పోయారు. ఇదేమీ తెలియని 11 నెలల చిన్నారి ఉదయం వరకు ఇంట్లోనే ఒంటరిగా ఉండిపోయింది. సహాయకబృందాలు పాపను రక్షించాయి. అయిన వాళ్లు చనిపోవడంతో ఆ పాప అనాథగా మారింది.

వార్త, విజయవాడ, మంగళవారం 8, జులై 2025

# సివిల్ సర్వీస్ అధికారులు ప్రజలకు సేవచేసే అవకాశం ఎక్కువ!

## ఉన్నతస్థాయికి చేరుకోవడానికి విద్యకు మించిన ఆయుధం లేదు

## : ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు కె.వి.మోహానరావు

**విజయవాడ జులై 07 ప్రభాతవార్త ప్రతినిధి:** సివిల్స్ పరీక్షలలో ఉత్తీర్ణతసాధించి ఉన్నత అధికారులను నేరుగా ప్రజలకు సేవచేసే అవకాశం ఎక్కువగా వుంటుందని పలువురు ఉన్నతాధికారులు వ్యాఖ్యానించారు. ఇటీవల ప్రకటించిన సివిల్స్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు ఎంపికైన గులూరు సాయిషణ్ముఖ, ప్రభుత్వ అదనపు కార్యదర్శిగా పదవీవిరమణ చేసిన యు.మురళీకృష్ణలకు న్యూస్ ఆధ్వర్యంలో ఆదివారం ఐ.వి.ప్యాలెస్‌లో జరిగిన అభినందన సభలో వారు ప్రసంగించారు. సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకోవడానికి విద్యకు మించిన ఆయుధంలేదని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు కె.వి.మోహానరావు వ్యాఖ్యానించారు. విద్య వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు న్యూనతను అధిగమించ వచ్చునని ఐఎఎస్ అధికారి, రైతు కారికసంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు వ్యాఖ్యానించారు. హైదారాబాద్‌కు చెందిన ఐడిఎస్‌టి ప్రిన్సిపాల్ కె.వి.రావు మాట్లాడుతూ సివిల్స్ సీర్వస్‌లో ఉత్తీర్ణత సాధించడం విషయం కాదన్నారు. సి.ఐ.డి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డాక్టర్ కె.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంకితభావం కలిగిన వారు మాత్రమే సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారని వ్యాఖ్యానించారు. సివిల్స్ విజయం సాధించిన యువ అధికారి సాయిషణ్ముఖ మాట్లాడుతూ తాను సాధారణ విద్యార్థినని అయినా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం పట్టుదలతోపాటు నిరంతక కృషి కారణంగా సివిల్‌ర్యాంక్ సాధించానని తెలిపారు. షణ్ముక తండ్రి నరసింహయ్య మాట్లాడుతూ తన కుమారుని కోసం తాను కూడా అనేక విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. ఉద్యోగవిరమణ చేసిన మురళీ కృష్ణ మాట్లాడుతూ ఒక అధికారిగా కులమతాలకు అతీతంగా తన శక్తి మేరకు సేవలందించడం తనకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం.రవీంద్రనాధ్‌బాబు అధ్యక్షత వహించిన ఈ అభినందన సభలో ఇంకా డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ ఇ.మీరా ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.వి.నాంచారరావు ప్రకాశంజిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి, ట్రజరీ విభాగ రిటైర్డ్ జాయింట్ డైరక్టర్ సురేంద్రబాబు , రిటైర్డ్ జాయింట్ కలెక్టరు.

# మామిడి కొనుగోళ్లలో ఫలితాలిస్తున్న ప్రభుత్వ చర్యలు



## - ప్రభుత్వ చర్యలతో కేజీ రూ.12లకు కొనుగోలు..

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**విజయవాడ,, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి:** తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నుల మేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. సీఎంఓ కార్యాలయ సమాచారాన్ని అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్థం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్థం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే లేఖ రాసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

# మామిడి కాయల్లో ఎన్ని రకాలుంటాయో తెలియని జగన్ మామిడి రైతులకు పరామర్శా?

## - టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూలై 7:** మామిడి కాయల్లో ఎన్ని రకాలు ఉంటాయో కూడా తెలియని జగన్మోహన్ రెడ్డి మామిడి రైతుల పరామర్శకు వెళ్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంలో ఈ నెల 9న మామిడి రైతులను పరామర్శించడానికి దండుపాళ్యం బ్యాచ్ బయలుదేరుతుందని, ప్రశాంతమైనటువంటి వాతావరణం కలిగిన ప్రాంతంలో గందరగోళం రేపడానికే జగన్ రెడ్డి బంగారుపాళ్యం పర్యటన కుట్రకు దారితీశారన్నారు. జగన్మోహన్ రెడ్డి రైతులను పరామర్శించే తీరు వెయ్యి ఎలుకల్ని తిన్న పిల్లి కాశీ యాత్రకు బయలుదేరినట్లు ఉందన్నారు. అసలు మామిడి పంట గురించి, వ్యవసాయం, రైతుల గురించి జగన్మోహన్ రెడ్డికి సరైనా అవగాహన ఉందా? పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. రైతుల కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు తెలిసినటువంటి చంద్రబాబుపై జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని, మామాడి రైతులకు ఫ్యాక్టరీ నుంచి కేజీకి రూ.8 ఇస్తే ప్రభుత్వం నుండి రూ.4 లు మద్దతు ధర ఇస్తానని భరోసా ఇచ్చి ఆదుకున్న దార్శనికుడు చంద్రబాబు అని అన్నారు. అలాంటి వ్యక్తిని దూషించడం సిగ్గుచేటని, పచ్చ కండువా వేసుకుని పరామర్శల పేరుతో గ్రామాల్ని, పట్టణాల్ని సందర్శిస్తూ రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.

# శాకంబరిగా దుర్గమ్మ అభయ ప్రదానం

## - పూజాదికాలతో ప్రారంభమైన ఆలయ అలంకారం

**ఇంద్రకీలాద్రి, జూలై 7, ప్రభాతవార్త** జగన్మాత దుర్గమ్మ వారు శాకంబరి మాతగా మంగళవారం నుండి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ మేరకు ఆలయంతో పాటు ఉపాలయాలను కూడా వర్ణమయ కూరగాయలు, పండ్లతో ముచ్చటగా అలంకరిస్తున్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన కూరలు, పండ్లకు పూజాదికాలు నిర్వహించారు. అనంతరం 200 మంది అలంకార ఏర్పాట్లలో ముమ్మరంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని , సకల లోకాల క్షేమం కోసం జరిగే ఈ ఉత్స వాల్లో భాగంగా మంగళవారంనాడు శాకంబరి మాతగా దుర్గమ్మవారు దర్శనమిస్తారని, భక్తులు దుర్గమ్మ దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం వున్నందున అంతరాలయ దర్శనం, విఐపి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ ప్రకటించారు. జూలై 10 వరకు 3రోజులపాటు వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. 200 మంది సేవకులు ఆలయ అలంకరణలో పాల్గొంటున్నారన్నారు. - ఉత్సవ వివరాలు: 8వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్‌వరుణం, పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, అంకురార్పణ తో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 10 వ తేదీన గురువారం సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణము, హోమము, శాంతి పౌష్టిక హోమాలు, మంటపపూజ, ఉదయం 9.30కు పూర్ణాహుతి నిర్వహిస్తారు. దుర్గమ్మ శాకంబరి మాతగా దర్శనమిచ్చే మూడురోజులు దర్శనాలు ప్రతిరోజు మాదిరి యధావిధిగా వుంటాయని ఇఓ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో చాలాకాలం పాటు స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచిన బంగారాన్ని సోమవారం ఇఓ వికె శీనా నాయక్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అప్పగించారు.



శాకంబరి ఉత్సవాల అలంకారంకోసం వచ్చిన కూరలు, పండ్లకు పూజా నిర్వహిస్తున్న దృశ్యం



ఎస్‌బిఐ అధికారులకందించిన దుర్గమ్మవారి బంగారం

# ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకుల్లో పథకాల అమలు తీరుపై త్వరలో సమీక్ష

## - సత్యసాయి, ప్రకాశం, అన్నమయ్య జిల్లాలను కూడా ఆకాంక్షిత జిల్లాల జాబితాలో చేర్చాలి

## - 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,జూలై 7,ప్రభాతవార్త :** రా ష్ట్రంలోని ఆకాంక్షిత జిల్లాలు,బా ్లకుల్లో అమలు చేయబడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి నివేదిస్తామని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.వికసిత్ భారత్ - స ్వరా ్ణంధ్ర 2047సాధనలో భాగంగా రాష్ట్రంలోని ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకుల్లో అభివృద్ధి ్ధని వేగవంతం చేయాల్సి న అవసరం ఎంతో ఉందని,మరికొన్ని జిల్లాలను ఈ జాబితాలో చేర్చాల్సి న అవసరం ఉందని,అందుకు తగ్గట్లుగా కసరత్తు ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకుల్లో సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ సబ్‌కా సాత్-సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్ (అందరితో కలిసి - అందరి అభివృద్ధి కోసం-అందరి విశ్వాసంతో)స్ఫూర్తితో డబుల్ ఇంజన్ సర్కార్ పలు పథకాలను,ప్రాజెక్టులను అమలు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో పేదరికం తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ప్రాజెక్టులతో కలపి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,ప్రాజెక్టులు మరియు పి4 కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తున్నాయని, ఇందులో "ఆకాంక్షిత జిల్లా" లు మరియు "ఆకాంక్షిత బ్లాకు" ల పనితీరు చాలా కీలకం అన్నారు. దేశంలో 117 అభివృద్ధి చెందని మరియు సామాజిక ఆర్థిక వృద్ధిలో అత్యంత కఠిన సవాళ్ళు ఎదుర్కొంటున్న జిల్లాలను,బ్లాకులను ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకులుగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు,ప్రాజెక్టులను అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా,పార్వతీపురం, మన్యం మరియు వైఎస్సార్ కడప మూడు జిల్లాలతో పాటు మండల స్థాయిలోని 15బ్లాక్‌లు ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకులు ఉన్నాయన్నారు .ఆయా ప్రాంతాల్లో తీవ్ర మౌలికసదుపాయాల కొరత,ఒక ప్రాంతం ఉండి మరో ప్రాంతానికి మరియు ఇతర ప్రాంతాలకు చాలా పరిమితమైన కనెక్టివిటీ ఉండడం మరియు దైనందిన కార్యకలాపాలు నిర్వహణకు అవసరమైన ప్రాథ మిక సౌకర్యాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు మనకు కనిపిస్తారన్నారు దేశంలో 2011-12 సంవత్సరంలో అతి తీవ్ర పేదరికం 16.20శాతం ఉండగా,ప్రధాని నరేంద్ర ఎ ె ా డ ీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అతో ్యదయ స్ఫూర్తితో పాలన సాగిసు ్తన్నందున 2022-23నాటికి 2.30శాతం తగ్గిందన్నారు.ప్రస్తుతం దేశంలోని 20కోట్ల మందిపైగా ప్రజలు అతి తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారని,రాబోయే కొద్ది సంవత్సరాల్లో ఇంకా చాలా భారీ స్థాయిలో ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి అతి తీవ్ర పేదరికం ఛాయలు లేకుండా పోతాయని ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు అంచనా వేస్తున్నాయన్నారు.ప్రపంచంలో సగటు ప్రజల ఆదాయం అంతరం భారతదేశం 25.50శాతంతో 4వ స్థానంలో,అమెరికాలో 41.80శాతం,చైనాలో 35.70శాతం మరియు ఆస్ట్రేలియాలో 32.40శాతం గా ఉందన్నారు. ఇందుకు కారణం 2014అనంతరం అర్హులైన పథకాలు,ప్రాజెక్టులు మరియు లీకేజి లేకుండా గత 11సంవత్సరాలు అమలు పర్చడం మరియు రూ.55కోట్ల జన్‌ధన్ ఖాతాల ద్వారా అర్హులైన పేద ప్రజలకు

# రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10కోట్లు ఖర్చు పెట్టింది

## - నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి లోకేష్



**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త** రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10కోట్లు ఖర్చు పెట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత సామరస్యానికి ప్రతీకైన నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా దర్గా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బారా షహీద్ దర్గాను సందర్శించారు. ముస్లిం మత పెద్దలు నారా లోకేష్‌కు గలఫ్‌ను అలంకరించారు. దర్గాలో ఉన్న మహ్మద్ ప్రవక్త అనుచరులు 12 మంది అమరవీరుల చిహ్నాలపై చాదర్‌లను కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో ఆరోగ్యం రొట్టెను స్వీకరించి మంత్రి పి.నారాయణ, మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలకు పెంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చక్కటి పాలన అందిస్తున్నాం. 2014 తర్వాత రొట్టెల పండుగ అద్భుతంగా జరిగేది. ఆనాడు నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నిధులు కేటాయించారు. అనేక పనులు చేపట్టారు. ఈ సారి కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రూ.10 కోట్లు ఈ కార్యక్రమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఆలోచన ఒక్కటే.. తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని, దేవుడు ఆరోగ్యంగా చూసుకోవాలనే లక్ష్యంతో మేమంతా ప్రార్థిస్తూ ఉంటామన్నారు. ఈ రోజు రొట్టెల పండుగలో ఏ రొట్టె తీసుకోవాలనేది భాగా చర్చించా. నేను బలంగా నమ్మేది బాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకోవడం జరిగింది.

# మామిడి రైతులకు 'కూటమి' ప్రభుత్వం చేయూత

## - రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూలై 7:** మామిడి రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర గురించి అవగాహన లేని జగన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు లేని పోని ఆరోపణలు చేస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ (ఎపిఎస్ఎం) చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్తూరు, తిరుపతి, మరియు అన్నమయ్య జిల్లాల్లో ప్రధానంగా సాగు చేయబడే తోతాపురి మామిడి రకంపై చర్చ జరిగిందని, ఈ రకం మామిడి సుమారు 80,000 హెక్టార్లలో (2 లక్షల ఎకరాలు) పండించబడుతుందన్నారు. ఈ పంట దిగుబడి వాతావరణం మరియు ప్రకృతి పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని, ఒక సంవత్సరం ఎక్కువ దిగుబడి వస్తే, మరో సంవత్సరం తక్కువ వస్తుందన్నారు. గత సంవత్సరం 2.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందని, కానీ ఈ సంవత్సరం ఉద్యానవన శాఖ గణాంకాల ప్రకారం 6.7 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు మద్దతు ఇవ్వడానికి అనేక చర్యలు చేపట్టిందని, తోతాపురి మామిడి కిలో రూ. 12 ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించటం జరిగిందన్నారు. ఇందులో రూ. 8 ఫ్యాక్టరీలు చెల్లిస్తాయని, మిగిలిన రూ.4 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ ధర విధానం రైతులకు లాభదాయకంగా ఉంటుందని, వారి కుటుంబ ఆర్థిక అవసరాలను తీరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 9 తేదిన నుండే చర్యలు మొదలు పెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ నెలలోనే పల్ప్ ఫ్యాక్టరీ యజమానులతో చర్చలు జరిపారని, కరోనా సమయంలో 40,000 టన్నుల పల్ప్ నిల్వ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించేందుకు మరియు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మామిడి ఎగుమతులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.



# గత ప్రభుత్వంలో చంపుతామని బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు

## - తెనాలి వైసిపి మాజీ ఎమ్మెల్యే పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూలై7:** తెనాలి వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ పినతండ్రి కొడుకు రాజశేఖర్.. తమను బెదిరించి పది లక్షలు డబ్బులు తీసుకోవడమే కాకుండా.. తమను చంపుతామని తమ పొలాన్ని రాయించుకున్నాడని.. నాడు శికుమార్ అండతో బలవంతంగా జరిగిన రిజిస్ట్రేషను రద్దు చేసి అన్నబత్తుని రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా చుండూరు మండలం చినపరిమి గ్రామానికి చెందిన మొవ్వా వెంకటేశ్వర్లు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు . కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బింగిదొడ్డి గ్రామానికి చెందిన కె. బాలమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత 60 సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న భూమిని పత్రికా విలేకర్లుగా ఉంటూ కొందరు తమ భార్యల పేర్ల మీదకు మార్చుకొని పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారని.. వాటిని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేశారు.

# ఏడు గ్రామాల ప్రజలచే వలసదేవర

## - వర్షాల కోసం పురాతన ఆచారం కొనసాగింపు!

**శాంతిపురం, జూలై 7 ప్రభాతవార్త** పిల్లా జెల్లాఅందరూ కలసి కోడికూయగానే ఒక్కచోటకు చేరుకుని గ్రామానికి దూరంగా వలస దేవరకు బయలుదేరారు.. గ్రామంలో ఎవరూ ప్రవేశించకుండా చుట్టుపక్కల ముళ్ల కంపలు వేసేశారు.. ఏడు గ్రామాల ప్రజలు ఒక్క చోటకు చేరి పూజలు నిర్వహించిన అనంతరం అందరూ కలసి సహపంక్తి భోజనాలు చేసి సాయంత్రం చీకటి పడ్డాక మరలా గ్రామాలవైపుకు బయలుదేరారు.. ఇదంతా దేనికోకాదు మరి.. వర్షాలు బాగా కురిసి ప్రజలు, పశుపక్ష్యాదులు సుఖసంతోషాలతో ఉండాలనే ఒక్క కోరికతో మాత్రమే. ఈ కార్యక్రమాన్ని సోమవారం చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం కర్లగట్ట పంచాయతీ పరిధిలో ఉన్న ఏడు గ్రామాల ప్రజలు నిర్వహించారు. తాత ముత్తాతల కాలం నుంచి వస్తున్నఈ ఆచారాన్ని నేటికీ కొనసాగించడం విశేషం. అప్పట్లో వర్షాలు లేక కరువు వచ్చినసమయంల పశు పక్ష్యాదులకు నీరు లేక, పంటలసాగుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులంతా ఒకరోజు వసనాసం వెళ్లాలి అని నిర్ణయించుకున్నారు.

# ఐక్యవేదిక సమ్మెలో లక్ష మంది ఉద్యోగులు!

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 7. ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డి మాండ్ చేస్తూ ఈ నెల 9న కేంద్ర కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యా య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రా ల్లోని బ్యాంక్, బీమా కంపెనీలకు చెందిన లక్ష మంది ఉద్యోగులు పాల్గొంటారని టిఎస్- ఎపి రాష్ట్రాల జాయింట్ ఫోరం ఆఫ్ ఫైనాన్సి యల్ సెక్టార్ యూని యన్స్ ప్రకటించాయి. ఎపిటిబి ఇఫ్ రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో జెఎఫ ఎఫ్ఎస్‌యు జా తీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు, పలు యూనియన్స్ నాయ కులు వాల్ పోస్టర్లను

# దోస్త్-2025లో 1.43 లక్షల మంది ప్రవేశాలు

## ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ 64 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కాలేదు, 9, 10 తేదీల్లో ఇంట్రాకాలేజెస్ ఆప్షన్లు

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలం గాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 957 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1,43,037 మంది చేరారు. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు. శాతవాహన యూనివర్సిటీలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కూడా ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మూడు విడతల్లో సీట్లను కేటాయించారు. రెండు, మూడో విడతల్లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఇచ్చిన గడువు కాస్త శనివారం(జులై 5)తో ముగిసింది. దీంతో 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన ట్టయింది. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా దానిని కాస్త జులై 5 వరకు పొడిగించారు. అదికాస్త శనివారంతో ముగిసింది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును జూన్ 28న విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.

వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రెండు, మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500.. రూ. 1000 ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి శనివారం (జులై 5) వరకు అవకాశం కల్పించగా .. గడువు కాస్త ముగిసింది. ఉస్మా నియా వర్సిటీలో 1,95,397 సీట్లు ఉండగా.. 67,157 మంది చేరారు.

కాకతీయ యూనివర్సిటీలో 1,07,080 సీట్లు ఉండగా 33,289 మంది చేరారు. శాతవాహన యూనివర్సిటీలో 38,220 సీట్లు ఉండగా.. 14,022 మంది చేరారు.

పాలమూరు యూనివర్సిటీలో 34,220 సీట్లు ఉంటే వాటిలో 10,638 మంది చేరారు. తెలంగాణ యూనివర్సిటీ 33,110 సీట్లు అందుబాటులో ఉంటే 9959 మంది చేరారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 26,660 సీట్లు ఉండగా వాటిలో 6589 మంది చేరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో 1850 సీట్లు ఉండగా అందులో 1255 మంది చేరారు.

# తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధిపై భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ప్రశంస

## ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 7:** తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం క్రీడారంగం అభివృద్ధికి తీసుకుం టున్న చర్యలను భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ప్రశంసించారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని ఆయన అధికారికనివాసంలో కపిల్‌దేవ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడాభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లను సీఎం రేవంత్‌రెడ్డి కపిల్‌దేవ్‌కు వివరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు తెలంగాణలో క్రీడాభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాల్లో తాను భాగస్వామినవుతానని కపిల్‌దేవ్ ముఖ్యమంత్రికి తెలియ జేశారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతోపాటు పలు దేశాల్లో తాము సందర్శించిన క్రీడా యూనివర్సిటీలు. ప్రముఖులతో తమ భేటీ.

# కొత్త టిమ్స్ హాస్పిటళ్లలో ఆధునిక సాంకేతిక పరికరాలు కొనాలి



## రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫర్నీచర్ కొనాలి

## ప్రతి వస్తువుకూ వారంటీ ఉండేలా చూడాలి

## టిజిఎంఎస్ఐడిసిపై సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న టిమ్స్ హాస్పిటల్స్‌తోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక టెక్నాలజీ ఉన్న మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది, పేషంట్ల అవసరాలకు అనుగుణంగా ఫర్నీచర్‌ను కొనుగోలు చేయాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. టిజిఎంఎస్ ఐడిసిపై మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వినియోగిస్తున్న ఎక్విప్‌మెంట్ ఏమిటో డాక్టర్లను అడిగి తెలుసు కోవాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫర్నీచర్ కొనుగోలు చేయాలన్నారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్టుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలన్నారు. కొనే ప్రతి వస్తువుకూ వారంటీ ఉండాలని, మెయింటనెన్స్ విషయంలో సప్లయర్లను బాధ్యులుగా చేయాలన్నారు. ఒక్క వస్తువు కూడా రిపేర్‌లో, నిరుపయోగంగా ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీ లను మంత్రి వివరాలు అడిగారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్, డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం 3 నెలలకు సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని టిజిఎంఎస్ఐడిసి అధికారులకు మంత్రి సూచించారు.

ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి సాంపిల్స్ సేకరించాలని, 24 గంటల లోపల రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశించారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు.

**వెల్‌నెస్ సెంటర్ల తనిఖీలు..**

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు వెల్‌నెస్ సెంటర్లలో ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. వెల్‌నెస్ సెంటర్లపై వస్తున్న వార్తల విషయంలో అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు.




# పదేళ్లలో బాగుపడింది నలుగురే

## ఫామ్‌హౌస్‌కు రోడ్లు వేసుకున్న కెసిఆర్

## జుక్కల్ అభివృద్ధిని విస్మరించారు..

## మంత్రి కోమటిరెడ్డి నిశిత విమర్శ

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** వెనుకబడిన జుక్కల్ అభివృద్ధి చెందితేనే అభివృద్ధికి నిజమైన అర్థం అని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో సోమవారం రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఫామ్ హౌజ్‌కు రోడ్డు వేసుకొని జుక్కల్ వంటి వెనుకబడిన ప్రాంతంను కెసిఆర్ విస్మరించారని వెంకటరెడ్డి నిందించారు. మద్దెలచెరువు పిట్లం రోడ్, తిమ్మనగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బిడ్జ్ ను ప్రారంభించిన మంత్రి, బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీ కాంత రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. జుక్కల్ లో డైనమిక్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంత రావు ఉన్నాడని, ఇప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఆయనకు తోడుగా ఉంటానని నాకు ఇప్పుడు జుక్కల్ బాధ్యత కూడా తోడయిందని తెలిపారు. గత పదేళ్లలో కొడుకు, బిడ్డ, అల్లుడు బాగుపడ్డారు కానీ తెలంగాణ ప్రజలు కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ అధికారంలోకి రాకున్నా బాధపడలేదనీ..ఏదైతే ఆశయంతో తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామో అవి నెరవేరలేదన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 160 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, జుక్కల్ లాంటి వెనుకబడిన నియోజకవర్గం అభివృద్ధి చెందినపుడే నిజమైన అభివృద్ధి జరిగినట్లన్నారు. నిరంతరం మమ్మల్ని విమర్శించే హరీశ్‌రావు వచ్చి జుక్కల్ రోడ్లు చూడాలన్నారు. అంతకు ముందు పిట్లం, బిచ్కుంద లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.

**కామారెడ్డి సమగ్రాభివృద్ధికి పటిష్టచర్యలు : మంత్రి కోమటిరెడ్డి**

కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని, ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర ట్రామా సెంటర్ అవసరం ఉందని , హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని, వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని, భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించ వద్దని అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పట్టా ఉన్న భూమి సొంతం కావడం లేదని కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్యాయత్నం

## సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ

**భువనగిరి, జూలై 7 ప్రభాతవార్త :** యేళ్ల తరబండ నుంచి తన భూ సమస్యలను పరిష్కరించడం లేదంటూ ఓ రైతు ఏకంగా ప్రజావాణి కార్యక్రమంలో తన గోడును వెళ్లబోసుకుంటూ ఏకంగా ఒంటిపై పెట్రోల్ పోసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో కల కల సృష్టించింది . వివరాల్లోకి వెళితే యాప్రాల్ గ్రామానికి చెందిన రైతు తడకలపల్లి ఆజిరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 345లో మూడు గుంటలు, సర్వేనెంబర్ 346లో ఎకరం 32 గుంటల భూమిని చీమల లింగం అనే వ్యక్తి నుంచి ఖరీదు చేసుకొని మే 9 ,2005న డాక్యుమెంట్ నెంబర్ 2226/2005 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని బొమ్మలరామ్నార తాసిల్దార్ కార్యాలయంలో అమెండ్మెంట్ నెంబర్ 47/200708 ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నారు .అందుకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను సైతం పొందారు. తాను 2011వరకు పహాని రికార్డుల్లో సైతం నా పేర రెవెన్యూ అధికారులు నా యొక్క భూముల వివరాలను పొందుపరిచారు. అప్పటినుంచి ఆన్ లైన్ రికార్డుల్లో నా పేరు రావడం లేదంటూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఇదే విషయంపై జిల్లా అధికారుల ఫిర్యాదు చేసుసుకున్న నా సమస్య పరిష్కారం నోచుకోవడం లేదంటూ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ మూత తీసి సోమవారం కలెక్టరేట్ మందిరములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని గోడు వెళ్లబోసుకునే ప్రయత్నం చేస్తుండడంతో అప్రమత్తమైన పోలీసులు పెట్రోల్ బాటిల్ లాక్కోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు .సమస్య జటిలంగా ఎందుకు మారిందో పూర్తి నివేదిక రూపకంగా తక్షణమే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు బొమ్మలరామ్నార తాసిల్దార్ ను ఆదేశించారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో రైతు ఆగి రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నుంచి తిరిగి వెళ్లిపోయారు.

# సంస్థాగత నిర్మాణం కోసం ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిల నియామకం


**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాలవారీగా ఇన్‌చార్జిలను పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ నియమించారు. పిసిసి చీఫ్, ఎఐసిసి సోమవారం జిల్లా ఇన్‌చార్జిలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధివిధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను పిసిసి చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిలను ఆయన ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిల వివరాలిలా ఉన్నాయి ఖమ్మం- వంశీచంద్‌రెడ్డి, నల్లగొండ-సంపత్‌కుమార్, వరంగల్-అడ్లూరి లక్ష్మణ్, మెదక్-పొన్నం ప్రభాకర్, హైదరాబాద్-జగ్గారెడ్డి, మహబూబ్‌నగర్- కుసుమకుమార్, ఆదిలాబాద్-అనీల్‌యాదవ్, కరీంనగర్-అద్దంకి దయాకర్, నిజా మాబాద్- అజ్మతుల్లా హుస్సేన్, రంగారెడ్డి-శివసేనరెడ్డి నియామకం అయ్యారు.

# కెసిఆర్ అవినీతి నిర్వాకం వల్లే కూలిన మేడిగడ్డ

## సరైన సమయంలో ఎరువు సరఫరా చేసి రైతును ఆదుకొంటాం

## ఎమ్మెల్యే దేవరకద్ర జి.మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వ అవినీతి నిర్వాకం వలన మేడిగడ్డ కూలిపోయిం దనీ, ఆ బ్యారేజీలో నీళ్లు నిల్వ చేస్తే దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల ప్రాణాలకు పొంచి ఉందని ఎన్‌డిఎస్ఏ తేల్చి చెప్పినదని



ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం సిఎల్‌పి మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ హరీశ్‌రావు సూచనలు కాదు ఎన్‌డిఎస్ఎ సూచ నలను తమ ప్రభుత్వం పాటిస్తోంది. కొత్త బిచ్చ గాడు పొద్దెరగడన్నట్లు హరీశ్‌రావు మాట్లా డుతున్నాడని దుయ్య బట్టారు. కన్నెపల్లి, కల్వకుర్తి పంప్‌హౌస్‌లు మీరు ఓపెన్ చేస్తారా? మేము ఓపెన్ చేయాలా అని హరీశ్‌రావు మాట్లాడు తున్నడనీ మీరు కన్నెపల్లి, కల్వకుర్తి దగ్గరకు వస్తే మీ కాళ్లు విరగ్గొడతారు జాగ్రత్త అని హరీశ్‌రావుకు మధుసూదన్‌రెడ్డి హెచ్చ రించారు. బిఆర్ఎస్ నాయకులు ఎక్కడైనా ప్రాజెక్టుల దగ్గరకు వస్తే తాట తీస్తామని ఆయన అన్నారు. ముచ్చుమర్రి నుంచి ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీళ్లు తోడుకుపోతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదని ఆవేదన చెందారు. కేసీఆర్ సర్కార్ చేసిన తప్పిదాల వల్లనే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను అప్పనంగా తీసుకెళ్తుతోంది.. కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ చేసిన దోపిడీ వల్ల తెలంగాణ 100 యేళ్లు వెనక్కి పోయింది. కెసిఆర్‌ను తెలంగాణ బాపు అంటున్నారు ఫోన్ ట్యాపింగ్ చేసి భార్యాభర్తల జీవితాలు నాశనం చేసిన వ్యక్తి తెలంగాణ బాపు అయితడా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్షన్నర కోట్ల అవినీతిలో ప్రధాన కారకుడు కెసిఆర్ కేటిఆర్ వలే పశువులు కూడా ప్రవర్తించవని ఆయన అన్నారు. వాళ్లు చేసిన అవినీతిపై విచారణ జరుగుతుంటే బనకచర్ల అంశాన్ని ముందుకు పెట్టి పక్క దారి పట్టిస్తున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోరాటం చేస్తే బనకచర్లను తాత్కాలికంగా కేంద్రం ఆపిందని వివరించారు. బనకచర్లకు బిఆర్ఎస్ పార్టీనే మూల కారణమని ఆరోపించారు. రైతులను ఏవిధంగా ఆదుకోవాలో, వాళ్లకు ఎరువులు ఎప్పుడు ఇవ్వాలో రైతు కుటుంబాల నుంచి వచ్చిన తమకు తెలుసు అని ఆయన చెప్పారు.

# డ్వాక్రా గ్రూపు సభ్యులకు శుభవార్త

## మహిళా స్వయం సహాయక బృందాల

## ప్రమాద బీమా పథకం 2029 వరకు పొడిగింపు

## ఉత్తర్వులు జారీ చేసిన పంచాయతీరాజ్‌శాఖ

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త :** తెలంగాణలోని మహిళా స్వయం సహాయక బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రమాదవశాత్తు సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం అందుతుంది. ఈ పథకం ద్వారా ఇప్పటికే 409 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఈ వెసులుబాటుతో 1.67 లక్షల మంది కొత్త సభ్యులు బృందాల్లో చేరారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఈ నిర్ణయం ద్వారా తెలుస్తోంది. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జి) సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త అందించింది. వారికి అందించే ప్రమాద బీమా పథకాన్ని 2029 సంవత్సరం వరకు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బీమా పథకం స్త్రీ నిధి ద్వారా అమలు జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మహిళా స్వయం సహాయక బృందాలకు ఈ ప్రమాద బీమాను అందు బాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రమాద బీమా పథకం ప్రకారం.. ఏదైనా ప్రమాదవశాత్తు (ఎస్‌హెచ్‌జి) సభ్యులు మరణిస్తే, వారి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం లభిస్తుంది. ఈ పథకం ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 409 మంది కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం అందించిన ఈ వెసులుబాటు, ఆర్థిక భద్రత కారణంగా మహిళలు స్వయం సహాయక బృందాల్లో చేరడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఇప్పటివరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు ఈ బృందాల్లో చేరారు. సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రమాద బీమా పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగిస్తూ కొత్త జీవోను విడుదల చేసింది. మహిళా స్వయం సహాయక బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్వావలంబనకు, సామాజిక సాధికారతకు కీలకమైన వేదికలు. ఈ బృందాల ద్వారా మహిళలు చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించడంతో పాటుచిన్న తరహా పొదుపును ప్రోత్సహిస్తున్నారు. తద్వారా తమ కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నారు. అయితే.. అనేక సందర్భాల్లో దురదృష్టవశాత్తు జరిగే ప్రమాదాలు వారి జీవితాలను, వారి కుటుంబాల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశం తోనే తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం మహిళా సాధికారతకు, గ్రామీణా భివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనడంలో సందేహం లేదు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఇది ఒక పెద్ద ఊరట అని చెప్పవచ్చు. దీని ద్వారా వారికి ఎలాంటి దురదృ ష్టకర సంఘటన జరిగినా.. వారి కుటుంబం ఆర్థిక కష్టాల్లో చిక్కుకోకుండా కొంతమేర రక్షణ లభిస్తుంది.

# కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్న యువత

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7, ప్రభాతవార్త :** 'నేటి దేశయువత పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డి)కి సిద్ధంగా కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్నారు' అని గవర్నర్, కాకతీయ విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ సందర్భంగా వివిధ ఫ్యాకల్టీ పీహెచ్‌డీ అభ్యర్థులకు పట్టాలు, వివిధ సబ్జెక్టుల మొదటి ర్యాంక్ పొందిన వారికీ గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేస్తూ విద్యార్థులు, పరిశోధకులు, ఉపాధ్యా యులు, ఆహ్వానితులు, ప్రముఖులను ఉద్దేశించి కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రసంగించారు. ప్రయోగాశాలకే కాకుండా, జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉత్తర తెలంగాణలోనే ఒక మహత్తర విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందిందన్నారు. న్యాక్ ఎ+ గ్రేడింగ్, 151 - 200 బ్యాండ్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, దేశంలోనే మూడో గ్రీన్ మెట్రిక్, జాతీయ స్థాయిలో ఫార్మసీ కళాశాల 84వ ర్యాంకింగ్ ఇవన్నీ విశేష విజయాలు అని, ఇవన్నీ కేవలం వనరులవల్ల మాత్రమే సాధ్యం కాదు ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థుల విజన్, పట్టుదలవల్ల సాధ్యమైనవన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అన్నట్టు విద్యఅంటే శరీరం, మనస్సు, ఆత్మ అన్నింటిలోనే అత్యుత్తమని వెలికి తీయడమే", జాతీయ విద్యా విధానం 2020 దిశగా ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాల మెరుగుదల దీనికి అనుగుణంగా కృత్రిమా మేధా, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్సు, న్యూట్రిషన్ సైన్సు కోర్సులు కాకతీయ యూనివర్సిటీలో ప్రారంభిం చడం అభినందనియం అన్నారు. స్నాతకోత్సవం అంటే ఒక ముగింపుకాదని, ఒక కొత్త ప్రయాణ మని మాజీ రాష్ట్రపతి ఎ.పి.జే. అబ్దుల్ కలాం అన్న మాటలు గుర్తుచేశారు. భారత ప్రధాని సూచించిన క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కొలాబరేషన్, క్యురియాసిటి, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యా లు 21వ శతాబ్దపు దిక్సూ చిలు అన్నారు. ప్రతీగొప్ప నాయకుడు ఒకప్పుడు విద్యార్థి అన్నా రు. ధైర్యంగా ముందుకు సాగాలని, మార్పును ఆమోదించాలని, దయ, నైపుణ్యంతో సేవ చేయాలన్నారు.



సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**ప్రతి విద్యార్థి జీవితం ఆనందభరితమైన క్షణం: డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి**

ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు, శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుగ్రహీత డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవం అ నేది ప్రతి విద్యార్థి జీవితం ఆనందభరి తమైన క్షణం అన్నారు. మీ విజయానికి కారణ మైన తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, మిత్రులకు కృతజ్ఞత గా ఉండాలన్నారు. గ్రామీణప్రాంతం, తెలుగు మాధ్యమం అడ్డంకి కాదన్నారు. మన లక్ష్యం ము ఖ్యమని, కేవలం జ్ఞానముంటే సరిపో దని, దాన్నెలా ఉపయోగించుకోవాలో తెలియాలన్నారు.

# నగరంలో విదేశీయులు అక్రమ తిష్ట

## ఇద్దరు నైజీరియన్లు, టాంజనీయా, సూడానీయనీలు అరెస్ట్

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** నగరంలో విదేశీయులు అక్రమంగా తిష్టవేసిన నల్గురుని సోమవారం హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. వీసా గడువు అయిపోయినా ఉండడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘాపెట్టి అరెస్ట్ చేశారు. ఇద్దరు నైజీరియన్లు, టాంజనీయ, సుడానీయాన్ దేశస్తులను అదుపు లోకి తీసుకుని స్వదేశాలకు పంపిస్తున్నట్లు నార్త్‌జోన్ డీసీపీ సురేంద్ర పేర్కొన్నారు. ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారని, డ్రగ్స్ విక్రయాలపై నిఘాపెట్టడంతో వారు పట్టుబడ్డారు. అయితే కేసు నమోదు చేయకుండా వారిని స్వదేశాలకు పంపిస్తున్నట్లు వివరించారు. బంగ్లాదేశ్‌కి చెందిన మహ్మద్ హాసీబుల్ నాలుగేళ్ల క్రితం ట్రాఫికర్లకు రూ.25వేలు ఇచ్చి పశ్చిమబెంగాలీ మీదుగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కత్తాలో కరాటే శిక్షకుడిగా పని చేశారు. సోషల్‌మీడియాలో జయచౌదరీ పరిచయం కావడంతో ప్రేమగా మారి వివాహం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లో జుమాటో, స్విగ్గీలో ఫుడ్ డెలివరీ ఏజంట్లుగా పని చేస్తున్నారు. స్థానిక ఏజంట్లు మహ్మద్ ముఖీద్, సాయికిరణ్ రజనీకాంత్ సహాయంతో నార్సింగ్ మున్సిపాలిటిలో ఔట్‌సోర్సింగ్ ఆపరేటర్ సుధీర్‌కుమార్ నకిలీ బర్త్‌డే సర్టిఫికేట్లు పొందారు. దీన్ని ఆధారంగా హాసిబుల్ ఓటరు, ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేసుకోగా తన స్నేహితుడు రోహన్‌సాహా, అతని భార్యను ఏడాదిక్రితం మలక్‌పేటకు తీసుకవచ్చి నకిలీ ఆధార్‌కార్డు ఇప్పించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నకిలీ ఆధార్, ఓటరు కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం



అబ్దుల్లాపూర్‌మెట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేస్తున్న భవన యజమాని పిట్టల రాజుముదిరాజ్

## 40 నెలలుగా భవన అద్దె బాకీ

## పక్షం రోజుల్లో పూర్తి అద్దె చెల్లించేలా చర్యలు తీసుకుంటానని సబ్‌రిజిస్ట్రార్ హామీ

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జూలై 7, ప్రభాతవార్త :** ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి 40 నెలల అద్దె చెల్లించడం లేదంటూ ఆ భవన యజమాని తాళాలు వేసిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, భవన యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కేంద్రంలోని ఓ ప్రైవేటు భవనంలో గత 17 సంవత్సరాల నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యం కొనసాగుతోంది. అయితే గత 40 నెలలుగా ఈ కార్యాలయానికి సంబంధించిన అద్దెను చెల్లించకుండా భవన యజమాని అయిన పిట్టల రాజు ముదిరాజ్‌ను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో విసుగు చెందిన ఆయన సోమవారం ఉదయం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేశారు. తనకు చెల్లించాల్సిన అద్దె డబ్బులు పూర్తిగా చెల్లించిన తర్వాతే కార్యాలయ తాళాలు తీస్తానని భీష్మించుకు కూర్చున్నాడు. బ్యాంకు రుణం తీసుకుని ఈ భవనాన్ని నిర్మించానని, ప్రతి నెల అద్దె సక్రమంగా వస్తే ఈఎంఐ చెల్లించేందుకు అవకాశం వస్తుందని భావించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తన భవనాన్ని అద్దెకు ఇస్తే ప్రతి సారి అద్దె చెల్లించే విషయంలో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని భవన యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయ పనివేళల్లో సుమారు గంటన్నర పాటు కార్యాలయానికి తాళం వేయడంతో ఇటు అధికారులు, అటు ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన ప్రజలకు కొంతమేర ఇబ్బందులు ఎదురైంది. దీంతో స్పందించిన స్థానిక సబ్‌రిజిస్ట్రార్ సునితా రాణి వచ్చే 15 రోజుల్లో పూర్తి అద్దె డబ్బులు వచ్చేలా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీనివ్వడంతో భవన యజమాని కార్యాలయ తాళాలు తీశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా సబ్ రిజి స్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేశారన్న సమా చారం.

# మానవీయకోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త :** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచిం చారు. సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రిగారు సమావేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో40నుంచి 50 సంవత్సరాల నుంచిసాగుచేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు, బైండ్ల శ్రీనివాస్ తదితరులు

# వర్గీకరణతో విద్య, ఉద్యోగాల్లో మాలలకు తీవ్రనష్టం

## రోస్టర్ విధానాన్ని సవరించి న్యాయం చేయాలి

## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు జరిగిన అన్యాయంపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు ఈ నెల 11న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో జరిగే మాలమహానాడు రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క ఉద్యో గం కూడా గ్రూప్3కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయి లో కుట్ర చేసిందో అర్థమవుతుందని ఈ వర్గీకరణపై న్యాయపోరాటం చేస్తూనే ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాం గం కల్పించిన 15శాతం విద్య, ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతోపాటు 22, 41వ రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా మాలలను అణచివేసే కుట్ర చేసిం దని, మాలల హక్కుల కోసం రాజ్యాంగ రక్షణ కోసం భవిష్యత్ కార్యా చరణ ను రూపొందిస్తామని అన్నారు. సమావేశంలో గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.లలిత, మరిపల్లి శ్రీకాంత్, రాజేష్, రాకేష్, శివశంకర్, బాలకృష్ణ, శాలిం రాజు, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 11న 'దీర్ఘాయుష్మాన్ భవ'

కార్తీక్‌రాజు, నోయల్, మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా ఎం.పూర్ణానంద్ దర్శకత్వంలో త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీ కృష్ణ నిర్మించిన దీర్ఘాయుష్మాన్ భవ చిత్రం విడుదలకు సిద్దమైంది. కాగా ఈ చిత్రం ట్రైలర్, ప్రోమోస్, పాటలను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీరిలీజ్ కార్యక్రమంలో పలువురు అతిథులు ఆవిష్కరించారు. ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్,



ఫిలిం ఛాంబర్ సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రోమోస్‌ను ప్రముఖ నటుడు ఓ.కల్యాణ్, పాటలను జబర్దస్త్ ఆర్.పి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, మాట్లాడుతూ, కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బావుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆస్తిస్తున్నాను అని అన్నారు. చిత్రాన్ని నట్టీస్ ఎంటర్ టైన్మెంట్స్ డిస్ట్రిబ్యూషన్ తరపున థియేటర్లలో విడుదల చేస్తున్న నట్టి కుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. చిన్న సినిమాకు 230 గంటల షోను కేటాయించాలి. మల్టీ ప్లెక్స్ లలో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. నటుడు జబర్దస్త్ ఆర్.పి. మాట్లాడుతూ, నట్టి కుమార్ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు అంటే తప్పకుండా ఈ చిత్రంలో మంచి కంటెంట్ ఉంటుందని భావిస్తున్నాను. చిన్న సినిమాల సమస్యలు తొలగితే, పరిశ్రమకు మరింత మేలు జరుగుతుందన్న నమ్మకం ఉంది అని అన్నారు. చిత్ర నిర్మాత వంకా యలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ, ఈ నెల 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. అన్ని ఎమోషన్స్ ఉన్న చక్కటి చిత్రమిదిఅన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ, ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓ;కల్యాణ్, నటుడు జెమినీ సురేష్, గీత రచయిత రాంబాబు గోషాల తదితరులు.

# 'ది 100' ప్రీరిలీజ్

ఆర్కే సాగర్ కమ్ బ్యాక్ ఫిల్మ్ ది 100. ఈ హై ఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ పాటలు, హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం జూలై 11న థియేటర్స్‌లోకి రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. తెలంగాణ మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మంచి మెసేజ్‌తో ఈ సినిమాని నిర్మించిన నిర్మాతలకు ధన్యవాదాలు. రైట్ టైంలో రైట్ సినిమా ఇది. సినిమా ట్రైలర్ చూస్తున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనే సినిమా ఫస్ట్ డే చూడాలని నిర్ణయించుకున్నాను. సైబర్ క్రైమ్ నేపథ్యంలో వున్న ఈ సినిమా సమాజానికి చాలా ముఖ్యం.ఈ సినిమాని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కూడా చూసి మెచ్చుకున్నారంటే కచ్చితంగా ఈ సినిమా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది. అందరికీ ఆల్ ది బెస్ట్. సాగర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ ప్రీరిలీజ్ ఫంక్షన్ ఫ్యామిలీ ఫంక్షన్ లా అనిపిస్తుంది. అంజనమ్మ నా సినిమా టీజర్‌ని రిలీజ్ చేశారు. వారికి ధన్యవాదాలు. మాజీ ఉపరాష్ట్రపతి వర్యులు వెంకయ్య నాయుడు సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించారు. వారికి ధన్యవాదా లు సజ్జనార్, నాగబాబు అందరు కూడా బ్లెస్సింగ్స్ ఇచ్చారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. పవన్ కళ్యాణ్ ట్రైలర్‌ని లాంచ్ చేస్తే అందరికీ రీచ్ అవుతుందని ఆయన్ని వెళ్లి అడిగాను. ఆయన మా ట్రైలర్‌ని లాంచ్ చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనకి ధన్యవాదాలు. ఐటి మినిస్టర్ శ్రీధర్ అన్నతో నాకు చాలా మంచి బాండ్ ఉంది. ఆయన సినిమా చూసి నాకు బ్లెస్సింగ్స్ ఇచ్చారు. అది ఎప్పటికీ మర్చిపోలేను. మంత్రి కోమటిరెడ్డికి థాంక్యూ. మిశా మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇది రెగ్యులర్ సినిమా కాదు. అద్భుతమైన సోషల్ మెసేజ్ ఉన్న సినిమా. తప్పకుండా చూడాల్సిన సినిమా. సాగర్ గారితో పని చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమాలో నేను చేసిన క్యారెక్టర్ ఇప్పటి వరకు ఎప్పుడూ చేయలేదు. అంత కొత్తగా ఉంటుంది. సొసైటీ మీద ఉన్న ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత అది మీకు అర్థం అవుతుంది. ఈసినిమాలో ఉన్న మెసేజ్ అందరి గుండెల్లోకి వెళుతుంది. ఈ కథ చెప్పడం చాలా ఇంపార్టెంట్. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది.




# 'ఎలీ ఇండియా' మేగజైన్ కవర్ పేజీపై నభా నటేష్

ప్రముఖ మేగజైన్ ఎలీ ఇండియా తన జూలై ఎడిషన్ కవర్ పేజీపై బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్‌ను పబ్లిష్ చేసింది. తన పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో సౌత్ ఇండియన్ సినిమాలో నభా తనదైన ప్రత్యేకతను సంపాదించుకుందని ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీ స్టోరీలో పేర్కొంది. ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీపై పబ్లిష్ కావడం నభా నటేష్‌కు దక్కిన మరో గౌరవంగా భావించవచ్చు. ఇటీవలే నభా స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకోవడం విశేషం. నభా లేటేస్ట్‌గా తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తోంది. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు మూవీలో నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. అలాగే నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి



# 'సమంత' స్టైలిష్ లుక్

స్టైలిష్ లుక్స్‌లో ఎప్పుడూ టాప్‌లో ఉండే సమంత తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేసింది. రెడ్ శారీ, హెవీ డిజైన్ ఉన్న బ్లౌజ్‌తో యాక్టివ్‌గా స్ట్రీట్‌లో వాక్ చేసిన ఫోటోలు చూసిన నెటిజన్లు, సామ్ ఇన్ ఫైర్ మోడ్ అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. డెట్రాయిట్ వీధుల్లో ప్రాజెక్టు షూటింగ్ సమయంలో తీసిన ఈ స్టన్నింగ్ లుక్ ఆమె న్యూయేజ్ ఫ్యాషన్‌కు బ్రాండ్ అంబాసడర్ అని మరోసారి రివీల్ చేసింది. ఈ లుక్‌లో సమంత ధరించిన రెడ్ చీరకు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయిన బ్లౌజ్ డిజైన్, అలాగే హెయిర్‌స్టైల్, మేకప్ అన్నీ మినిమల్‌గా ఉండటమే కాకుండా క్లాస్‌నెస్‌తో స్టైల్ బ్లెండ్ అయినట్టుగా కనిపించింది. నడకలోని ఆ కాన్ఫిడెన్స్, ఫేస్‌లో ఆ కళ ఆమె అందాన్ని మరో లెవెల్‌కు తీసుకువెళ్లాయి లక్షల్లో లైక్స్, వేలల్లో కామెంట్స్ రావడంతో ఆమె ఫాలోయింగ్ ఏ రేంజ్‌లో ఉందో చెప్తుంది. ఇక సమంత కెరీర్‌పరంగా ప్రస్తుతం బిజీగాఉంది. ప్రస్తుతం రక్తబ్రహ్మాండ అనే ప్రాజెక్టుతో పాటు ఓ షో హోస్ట్ చేయబోతున్నట్లు టాక్. ఇటీవలే హెల్త్ ఇష్యూస్ నుంచి రికవరీ అయి మళ్లీ ఫిట్‌గా రీ ఎంట్రీ ఇచ్చిన సమంత, ఇప్పుడు రెగ్యులర్‌గా వర్కౌట్, పిలేట్స్, స్పిరిచువల్ ట్రావెల్స్‌తో మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ముందుకు సాగుతోంది. ఆమె లైఫ్ స్టైల్ యూత్‌కు పెద్ద ఇన్‌స్పిరేషన్. పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఎప్పుడూ ఓపెన్‌గా ఉంటూ, కొత్తగా ఏదైనా ట్రై చేయడంలో ముందుండే సమంత, ఇప్పుడు మళ్లీ తన ఫోటోషూట్‌లు, హెల్త్ అప్‌డేట్స్‌తో సోషల్ మీడియాలో జోరుగా కొనసాగుతోంది. ప్రత్యేకించి ఈ రెడ్ చీర లుక్ ఆమెను మళ్లీ ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చింది.





హెబ్బా పటేల్ నయా లుక్

# తల్లి పాత్రలో మెప్పించిన ఐశ్వర్య రాజేష్

తెలుగమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్య రాజేష్. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగుఆడియన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఐశ్వర్య ఆ సినిమాలో వెంకటేష్‌కు భార్యగా, నలుగురు పిల్లల తల్లిగా నటించి మెప్పించారు. తాజాగా అమెరికాలో జరుగుతున్న తానా మహాసభలకు ఐశ్వర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సినిమాలోని తన పాత్ర గురించి ఐశ్వర్య మాట్లాడారు. సినీ ఇండస్ట్రీలో ఉన్న స్టీరియోటైప్ క్యారెక్టర్ లను చేయడానికి తాను మొహమాటపడనని, కెరీర్లో తన క్యారెక్టర్ సెలక్షన్ గురించి, తాను ఎలాంటి పాత్రలను చేయాలనుకుంటున్నారో ఆమె ఈ సందర్భంగా మాట్లాడారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఐశ్వర్య నలుగురు పిల్లల తల్లిగా నటించిన సంగతి తెలిసిందే. ఇంటికెళ్లి ఏడాదిన్నరవుతుంది ఐశ్వర్య వయసేమీ మరీ ఎక్కువ కాదు. ఈ ఏజ్ లో నలుగురు పిల్లల తల్లిగా నటిస్తే తర్వాత ఆఫర్లకు ఇబ్బందవుతేదేమోనని చాలా మంది ఇలాంటి పాత్రలు చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. కానీ ఐశ్వర్య మాత్రం ఆ పాత్రను ఒప్పుకోవడమే కాకుండా ఆ పాత్రలో ఒదిగిపోయి సినిమా సక్సెస్‌లో కీలక పాత్ర పోషించారు. యాక్టర్లకు వయసు పరిమితి ఉండదని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మంచి నటిగా రాణించాలంటే ఎలాంటి క్యారెక్టర్‌నైనా చేయాల్సిందేనని, ఇలాంటి క్యారెక్టర్లు చేయడానికి వయసు అడ్డం కాదని, తాను చాలా సినిమాల్లో తల్లిగా నటించానని ఐశ్వర్య పేర్కొన్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నలుగురు పిల్లలకు తల్లిగా నటించిన తాను, ఒకవేళ ఆ సినిమాకు పార్ట్2 ఉంటే తనకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ తనతో చెప్పారని తానా సభల్లో ఐశ్వర్య వెల్లడించారు. ఐశ్వర్య మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# 'ఓ భామ అయ్యో రామ'లో అలరిస్తున్న సత్యభామ

కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కథానాయిక మాళవిక మనోజ్ సోమవారం పాత్రికేయులతో ముచ్చటించారు. **ఓ భామ అయ్యో రామ సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?** నేను తమిళంలో నటించిన చిత్రం జోలో నా అభినయం చూసి దర్శకుడు రామ్ ఓ భామ అయ్యో రామ చిత్రంలో హీరోయిన్‌గా సెలక్ట్ చేసుకున్నాడు. కథ వినగానే నాకు ఎంతో నచ్చింది. **స్టోరీలో మీకు నచ్చిన అంశాలేమిటి?** అది సింగిల్‌లైన్‌లో చెప్పలేను. చాలా డిఫరెంట్‌గా అనిపించింది. గతంలో నేను చేసిన సినిమాల్లో విలేజ్ సింపుల్ గర్ల్‌గా చేశాను. ఈసినిమలో నా పాత్ర ఎంతో మోడ్రరన్‌గా, హైపర్‌గా, అటిట్యూడ్‌తో ఉంటుంది. ప్రతి నటికి కావాలసిన వైవిధ్యమైన పాత్ర లభించింది. ఈ చిత్రంలో సత్యభామ అనే పాత్రలో కనిపించాను. **ఈ పాత్ర కోసం ఏమైనా హోమ్ వర్క్ చేశారా?** ఈ సినిమా కోసం ఎలాంటి వర్క్ షాప్, హోంవర్క్ చేయలేదు. నా రియల్‌లైఫ్‌కు ఎలాంటి కంపారిజిన్ లేని పాత్ర సత్యభామ పాత్ర. నాకు తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను. **తెలుగులో నటించడం ఎలా అనిపించింది?** చాలా హ్యాపీగా అనిపించింది. తెలుగు టెక్నిషియన్స్, ఆర్టిస్ట్‌ల్లో ఎంతో ప్రొఫెజనలిజం వుంది. ఎంతో కంపర్టబుల్‌గా నటించాను. లాంగ్వేజ్ తప్ప నాకు తెలుగులో ఎలాంటి ప్రాబ్లమ్ అనిపించలేదు. అన్ని లాంగ్వేజ్‌ల మాదిరిగా నాకు ఇక్కడ ఎక్కడ కంఫర్టబుల్‌గా అనిపించింది. **ఈ చిత్రంలో ఛాలెంజింగ్ అనిపించిన సన్నివేశం ఏమైనా?** ఈ సినిమాలో కోసం నాకు స్విమింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక నేను భయపడుతూనే స్విమింగ్ చేశాను. నాకు ఎంతో భయమేసిన సినిమా కోసం చేశాను. **తెలుగు నేర్చుకున్నారా?** ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తెలుగు నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను. తెలుగు అర్థం అవుతుంది.. తమిళం నుంచి తెలుగులోకి డబ్ అయినా సినిమాలు చూస్తుంటాను. ఇటీవల తెలుగు హిట్3 సినిమా చూశాను.



# సెల్ఫీ స్టైల్‌తో జ్యోతి పూర్వాజ

ఇన్‌స్టాగ్రామ్‌లో మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చిన నటి జ్యోతి పూర్వాజ్ తాజా ఫోటో షేర్ చేసి నెట్టింట గ్లామర్ హీట్ పెంచింది. రెడ్ కలర్ టాప్‌లో మెరిసి పోయిన ఆమె స్టైలిష్ లుక్‌కు సెల్ఫీ మిర్రర్ పోజ్‌తో ప్రత్యేకతను జతచేసింది. ఆమె వేసిన క్రీమ్ కలర్ ట్రౌజర్‌కు కలిపిన ఫ్యాషన్ సెన్స్ కూడా అభిమానులను ఆకట్టుకుంది. ఈ ఫోటోలో ఆమె కళ్లలో కనిపించిన కాన్ఫిడెన్స్, చిరునవ్వు, హేర్ స్టైలింగ్ అన్నీ కలసి ఓ స్టన్నింగ్ ఇంప్రెషన్ ఇచ్చాయి. ఇంటికెళ్లి ఏడాదిన్నరవు తుంది జ్యోతి పూర్వాజ్ చాలా కాలంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన ప్రత్యేక శైలిని చూపిస్తోంది. మోడలింగ్‌లో తక్కువ కాలంలోనే గుర్తింపు సంపాదించిన ఆమె, సినిమాల్లోనూ చిన్న చిన్న పాత్రలతో కెరీర్‌ను నెమ్మదిగా నిర్మించుకుంటోంది. టీవీ షోలు, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా జనానికి మరింత చేరువైంది. గతంలో ఆమె కొన్ని చిత్రాల్లోనూ నటించి తన నటనా ప్రతిభను ప్రూవ్ చేసుకుంది. ఇప్పుడు ఆమె పూర్తి స్థాయిలో వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. గ్లామర్‌తో పాటు, స్మార్ట్‌నెస్ కలిపిన నటిగా ఆమెను ప్రేక్షకులు గుర్తించడంతో అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ఆమె క్రేజ్‌ను చూపిస్తుంది. ఒక్కో ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్ రావడం, కామెంట్స్‌తో నిండిపోవడం చూస్తుంటే ఆమెకు ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో తెలుస్తోంది.



# 'పూరిసేతుపతి' రెగ్యులర్ షూటింగ్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ పూరిసేతుపతి. ఈ ప్రాజెక్ట్‌ను జెబి మోషన్ పిక్చర్స్ జెబి నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్ లో పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ నిర్మిస్తున్నారు. చార్మీ కౌర్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త కథానాయికగా నటిస్తోంది. ఇటీవలే లాంచ్ అయిన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించింది. ప్రస్తుతం విజయ్ సేతుపతి, సంయుక్త, ఇతర తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎలాంటి బ్రేక్స్ లేకుండా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుంది. దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమా ప్రతి అంశంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రూ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌గా పూరి సేతుపతి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది.

తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్
నిర్మాతలు: పూరి జగన్నాథ్, జెబి నారాయణరావు కొండ్రోళ్ల, ప్రెజెంట్స్: ఛార్మీ కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్, సీఈఓ: విషు రెడ్డి
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



# గోరింటాకు సులువుగా..



ఆషాఢం వచ్చింది. ఈ మాసమనగానే మనకి గుర్తొచ్చేది గోరింటాకే! ఎర్రగా పండిన చేతులతో అమ్మాయిలు చేసే సందడే వేరు కానీ అందరికీ గోరింటాకు రుబ్బి, పెట్టుకునే ఓపిక, అవకాశం ఉండదు కదా! అలాంటి వారికి సాయపడేలా బోలెడు మార్గాలున్నాయి.

**సులువుగా ఇంజెక్షన్ ...**

కోన్‌తో అందమైన డిజైన్లు వేయడం అందరికీ అంత సులువేమీ కాదు. అలాంటి వారికి ఈ ఇంజెక్షన్లు మేలు. ఒకరకంగా లిక్విడ్ హెన్నా అని చెప్పొచ్చు. కొద్దికొద్దిగా ఒత్తుతూ చేతులపై డిజైన్లు వేయడమే. చిన్న చిన్న మెలికలు, చుక్కలతో మాయ చేసేయొచ్చు అనుకునేవాళ్లు ఈటిని ఎంచుకుంటే సరి. లేదంటే ట్యూబ్స్ సాయమైన తీసుకోవచ్చు. ఇవైతే వంగిపోతాయి. కోన్ పట్టుకోవడానికి



వీలుగా లేదు అన్న బెంగా ఉండదు.

ఇప్పుడు వేడుకేదైనా అరచేతిలో మెసేజ్ ఉండాల్సిందే! పెళ్లి, సీమంతం, పుట్టనరోజు ఏదైనా తగ్గట్టుగా బొమ్మలతో అరచేతిలో అందంగా తీర్చిదిద్దించుకుంటున్నారు. పెట్టేవాళ్లు నిపుణులైతే సరే. లేదంటే ప్రయత్నం వృథా, మనకీ బాధ.




ఇదంతా ఎందుకొచ్చింది అనిపిస్తే 'ఫిగర్' లేదా డిజైన్ స్టెన్సిల్స్‌ని తెచ్చుకుంటే సరి. ఆక్రిలిక్‌వి వస్తున్నాయి. వాటిని ఇంక్‌ప్యాడ్‌కి అద్ది, చేతిమీద గుర్తు వేయడమే. దాని ఆధారంగా కోన్‌తో గీసుకుంటూ వస్తే సరి. కోరుకున్న డిజైన్ చేతులమీద చక్కగా ఇమిడి పోతుంది. గోరింట పెట్టుకుని కడిగేసిన క్షణం నుంచి చేతులు పదే పదే చూసుకుని మురవని అమ్మాయుండదు. ఆ రంగు మీద అంత మనసు పారేసుకుంటాం. ఎంత జాగ్రత్తనైనా పెట్టుకోనీ ఎంతసేపైనా ఉంచుకోని రంగు వెరవక మానదు



కదా! కోన్‌తో పెట్టినవైతే మరీ త్వరగా రంగు పోతుంది. ఎంత వాస్తవం తెలిసినా ఆ సమయంలో మనసుకాస్త బాధపడుతుంది. ఇంకొన్ని రోజులు ఉంటే బాగుణ్ణు అని అనిపిస్తుంది. ఇలాంటప్పుడే మెహందీ ఆయిల్‌సాయం కావాలి. దీన్ని మెహందీలో కలిపి పెట్టుకోవచ్చు. లేదా పెట్టుకున్నాక అద్దినా సరే. గోరింట మంచి రంగు వచ్చేలా చూడటమే కాదు, ఎక్కువ రోజులు నిలిచి ఉండేలానూ చేస్తుందట. □

# మంచుకొండల్లో ఒంటరిగా 24 రోజులు ..




కొంతమంది సోలోగా విహారయాత్రలు చేస్తూ.. అందుకు సంబంధించిన ఫొటోలు. వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. ఈ కొందరు పలు సాహసాలు కూడా చేస్తారు. అయితే ఇలా సాహసాలు చేయడం వల్ల కలిగే సంతోషం సంగతి అటుంచితే.. కొన్ని సందర్భాల్లో అనుకోని. ప్రమాదాలు ఎదురుకావచ్చు. జార్జియాకు చెందిన టిఫనీ స్లేటన్(28)కి కూడా ఇటీవల ఇలాంటి అనుభవమే ఎదురైంది.

కాలిఫోర్నియా సియెర్రా నెవడా పర్వతాలను సందర్శించడానికి వెళ్లిన ఆమె... ప్రయాణం మొదట్లోనే అనుకోకుండా కొండపై నుంచి జారి లోయలో పడింది. అప్పటినుంచి 24 రోజుల పాటు తీవ్ర ప్రతికూల వాతావరణంలో మగ్గిన ఆమె.. ఎట్టకేలకు బతికి బయటపడింది. అదెలాగో తెలుసుకుందాం..

స్లేటన్ బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె ఆచారి క్రీడాకారిణిగా రాణించింది. డయాలసిస్ టెక్నిషియన్‌గా వైద్య పరిజ్ఞానం కూడా ఆమెకు ఉంది. అంతేకాదు.. వ్యవసాయ విద్యకు సంబంధించి కోర్సు కూడా పూర్తిచేసింది.

**మూడు రోజులు అనుకుని...**

కాలిఫోర్నియాలోని సియెర్రా నెవడా పర్వతాలపై షేవర్, హాంటింగ్టన్ అనే రెండు సరస్సులున్నాయి. సముద్ర మట్టానికి 3500 అడుగుల ఎత్తుపై ఉన్న ఈ సరస్సుల చుట్టూ అందమైన ప్రదేశాలున్నాయి. వీటిని మూడు రోజుల్లో సందర్శించేలా స్లేటన్ ప్లాన్ వేసుకుంది. ఈ క్రమంలోనే ఇటీవలే ఎలక్ట్రిక్ బైక్, రెండు స్లీపింగ్ బ్యాగ్‌లు, టెంట్‌తో పాటు కొన్ని రకాల స్నాక్స్ తీసుకుని బయలుచేరింది. ప్రయాణం మొదట్లోనే అనుకోని ఎదురవడంతో స్లేటన్ కొండ పైనుంచి జారి లోయలో పడింది. దాంతో రెండు గంటల పాటు స్పృహ కోల్పోయింది. ఆ తర్వాత తేరుకున్న ఆమె తన దగ్గర ఉన్న ఓ పరికరంతో మోకాలి గాయానికి అత్యవసర చికిత్స చేసుకుంది. ఆపై ప్రధాన రహదారి చేరుకోవడానికి ప్రయత్నించింది. కాని, అప్పటికే మంచు తుఫాన్ ప్రభావం వల్ల చుట్టుపక్కల మంచు పేరుకుపోవడంతో ఏం చేయాలో ఆమెకు తోచలేదు.

**అవే ఆహారం...** స్లేటన్ తన దగ్గర ఉన్న ఫోన్‌లో ఎమర్జెన్సీ నంబర్(911)కు ఐదుసార్లు ప్రయత్నించింది. అయితే. సిగ్నల్స్ అందకపోవడంతో ఆమె ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ముందుకు సాగే క్రమంలో ఒకచోట అదృష్టవశాత్తే జీపీఎస్ పనిచేయడంతో జనావాసాలు ఉన్న ప్రాంతాలను అన్వేషించింది. అప్పుడు ఆమెకు 28 కిలోమీటర్ల దూరంలో ఒక లొకేషన్ కనిపించింది. అయితే మంచు తుఫాన్ కావడం వల్ల ఆమె వెంట తెచుకున్న సామగ్రిని మొత్తం కోల్పోయింది. చివరగా ఆమె దగ్గర ఒక లైటర్, చాకుతో పాటుకొన్ని స్నాక్స్ మాత్రమే మిగిలాయి. మొదట ఐదు రోజుల్లోనే ఆమె ఆదిగాహన ఉండడంతో..తానున్న ప్రదేశంలో లభించిన ఉల్లి జాతికి చెందిన 'వైల్డ్ లీక్స్' అనే చెట్ల ఆకులను ఆహారంగా తీసుకోవడం మొదలుపెట్టింది. ఇక తన దగ్గరున్న లైటర్ సహాయంతో మంచుని వేడి చేసుకొని నీళ్లుగా మార్చుకొని తాగింది ఇక 'మాంజానిట' మొక్క నుంచి వచ్చే పండ్లు పైన్ నీడిల్స్ మొక్కలోని ఆకులతో ప్రతిరోజూ టీ తయారు చేసుకొని తాగేదట!

**రిసార్ట్ యజమాని రాకతో..**

స్లేటన్ ఆ అపరిచిత ప్రదేశం నుంచి బయటపడడానికి కైసర్ పాస్ అనే రహదారి వెంబడి ప్రయాణించాల్సి వచ్చింది. ఇది అత్యంత ప్రమాదకరమైన వాటిలో ఒకటి. 9వేల అడుగుల ఎత్తు 12 అడుగుల వెడల్పుతో మంచు పేరుకున్న ఈ రహదారిని అతికష్టం మీద దాటిన ఆమె.. వెర్మిలియన్ వ్యాలీ అనే రిసార్ట్‌కి చేరుకుంది. ఈ ప్రాంతంలో తరచుగా వచ్చే మంచు తుపాన్ల కారణంగా ఈ రిసార్ట్‌ను చలికాలం మూసేస్తారట. అయితే ఆ రిసార్ట్ యజమాని.. ఎవరికైనా షెల్టర్ అవసరమైనప్పుడు ఉపయోగించుకునేందుకు వీలుగా క్యాబిన్ డోర్‌ను ఓపెన్ చేసి ఉంచుతారట. అదృష్టవశాత్తూ అక్కడ చలికాలం పూర్తవడంతో రిసార్ట్‌ని తిరిగి ఓపెన్ చేయడానికి ఆ యజమాని అక్కడికి చేరుకోవడంతో అటువైపుగా వస్తున్న స్లేటన్‌ని గమనించాడు. అప్పటికే స్లేటన్ తల్లి దండ్రులు ఆమెపై మిస్సింగ్ కేసు పెట్టారు. దీంతో ఆమె కోసం ఐదు రోజుల పాటు పోలీసులు తీవ్రంగా వెతికారు కూడా ఈ విషయాలపై అవగాహన ఉన్న యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. గడ్డకట్టుకుపోయే చలి, మంచు తుపాన్ల మధ్య గడిపినా.. డీహైడ్రేషన్, చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తప్ప ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా 24 రోజుల పాటు తీవ్ర వాతావరణ పరిస్థితులు ఎదుర్కొని.. 13 మంచు తుపాన్లను తట్టుకొని.. ఇటీవలే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయింది స్లేటన్, తన సాహసల యాత్రకు సంబంధించిన వివరాలను ఇటీవలే మీడియాతో పంచుకోగా ఆమె స్టోరీ బయటి ప్రపంచానికి తెలిసింది. అంతేకాదు.. ఈ 24 రోజుల పాటు సాగిన తన సాహస యాత్ర సినిమా కథకు ఏమాత్రం తీసిపోదని ఆమె చెప్పడం కొసమెరుపు. □

# కస్టర్ పౌడర్



ఇంట్లోనే.. మనందరికీ చాలా ఇష్టమైన వాటిల్లో కస్టర్డ్ ఒకటి. మార్కెట్లో దొరికే కస్టర్డ్ పౌడర్ కస్టర్డ్ చేసుకుంటాం కదా! నిజానికి ఆ పౌడర్ కూడా కొనకుండా ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకు పావు గంట సమయం కూడా పట్టదంటే అతిశయం కాదు. ఏమేం కావాలో, ఎలా చేయాలో చూడండి. కప్పు పంచదార, చెంచా వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, అర కప్పు చొప్పున మొక్కజొన్న పిండి, పాలపొడి, పావు చెంచా ఫుడ్ కలర్ అవసరమౌతాయి. మిక్సీ జార్‌లో పంచదార, మొక్కజొన్న పిండి వేసి.. మెత్తగా గ్రైండ్ చేయాలి. ఏ మాత్రం బరకగా ఉండకూడదు కనుక, జల్లెడ పట్టాలి. అందులో వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, పాలపొడి, ఫుడ్ కలర్ కలిపి.. తడి లేని పొడి సీసాలో భద్రం చేసుకుంటే.. కావాలనుకున్నప్పుడు కస్టర్డ్ చేసుకోవచ్చు. అందులో మామిడి, అరటి, కర్బూజ, ద్రాక్ష.. ఇలా ఆయాకాలాల్లో దొరికే తాజా పండ్ల ముక్కలు కలపాల్సి ఉంటుంది. పండ్లు అందుబాటులో లేకుంటే డ్రైఫ్రూట్స్ వేయొచ్చు. నాలుగు కప్పుల పాలకు 3 టేబుల్ స్పూన్ల కస్టర్డ్ పౌడర్, పిస్తా, జీడిపప్పు, బాదం, ఖర్జూరాలు ఒక్కోటీ ఐదు చొప్పున, రెండు టేబుల్ స్పూన్ల కిస్‌మిస్ అవసరమౌతాయి. □

# నలుగురిలో మాట్లాడలంటే భయమా?

కొంతమంది నలుగురితో మాట్లాడడానికి భయపడుతుంటారు. ఇలాంటి స్థితిని 'సోషల్ యాంగ్జైటీ డిజార్డర్/సోషల్ ఫోబియా అంటారు. టీనేజ్ వయసు నుంచి ప్రారంభమయ్యే ఈ మానసిక సమస్య కారణంగా.. మన రోజువారీ జీవనశైలి, పనులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తద్వారా వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో అవకాశాల్ని మిస్సవు తామంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని ఆదిలోనే పరిష్కరించుకుంటే భవిష్యత్తులో సమస్య ఉండదంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..

**అసలెందుకిలా? ...** సోషల్ ఫోబియాకు ఇదీ కచ్చితమైన కారణం అని చెప్పలేమంటున్నారు నిపుణులు. అయితే మన జీవితంలో జరిగే కొన్ని చెడు సంఘటనలు..



ఉదాహరణకు శారీరక, మానసిక వేధింపులు, అత్యాచారానికి గురవడం, ఇంట్లో ఎప్పుడూ గొడవలతో కూడిన వాతావరణం ఉండడం, కొంతమందిలో వంశపార్యంగానూ ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉంటుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. అంతేకాదు.. పిల్లల్ని అతిగా అదుపులో పెట్టడం, అతి సురక్షితంగా పెంచడం వల్ల కూడా వారిలో ఈ తరహా సమస్య వస్తుందట! ఇక దీని తాలూకు లక్షణాలు 13 ఏళ్ల దాటిన తర్వాత నుంచి ఒక్కొక్కటిగా మొదలవుతాయంటున్నారు నిపుణులు. వాటినెలా పసిగట్టలంటే..!

- అరచేతులు, అరికాళ్లలో విపరీతమైన చెమటలు పుట్టడం.
- భయంతో వణుకు పుట్టడం, మాటలు తడబడడం
- గుండె కొట్టుకునే వేగం పెరగడం
- ఏదైనా కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చినప్పుడు.. వారం, పది రోజుల ముందు నుంచే దాని గురించి ఆందోళన చెందడం.
- ఒకవేళ కార్యక్రమంలో పాల్గొన్నా.. వెనకవెనకే ఉండిపోవడం.. ఈ క్రమంలో తమను ఇతరులు గమనిస్తున్నారేమోనన్న భయం వారిని వెంటాడుతుంటుంది.
- భయం, నెర్వస్‌నెస్‌తో, ఇంటర్వ్యూకు హాజరు కాలేకపోవడం, నలుగురిలో తినలేకపోవడం, షాపింగ్‌కి వెళ్లలేకపోవడం, ఆఖరికి పబ్లిక్ టాయిలెట్స్/ విశ్రాంతి గదుల్ని వాడుకోవడానికీ వెనకాడడం.

**ఈ చిట్కాలతో ఫలితం ..** అయితే ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే మాత్రం సోషల్ ఫోబియాగా అనుమానించి వెంటనే మానసిక వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వారు చేయించే కొన్ని రకాల తెరపీలు, కౌన్సెలింగ్‌తో పాటు మన జీవనశైలిలోనూ పలు మార్పులు చేసుకోవడం ముఖ్యంటున్నారు.

- యాంగ్జైటీని ప్రేరేపించే కెఫిన్ సంబంధిత పదార్థాలకు దూరంగా ఉంది. ఈ క్రమంలో కాఫీ, చాక్లెట్, సోడా.. వంటి వాటిని తీసుకోకూడదు.
- సోషల్ ఫోబియా వల్ల ఒక దశలో నిసరద కరువవుతుందంటున్నారు నిపుణులు. అంతేకాదు ఈ నిద్రలేమి వల్ల సమస్య మరింత తీవ్రమవుతుందంటున్నారు. కాబట్టి టెన్షన్స్ ఏవీ లేకుండా హాయిగా నిద్ర పట్టాలంటే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు దూరంగా ఉండడం, వ్యాయామాలు చేయడం వంటి చిన్న చిన్న చిట్కాల్ని పాటించాలి.
- ఒత్తిడిగా, భయంగా అనిపించినప్పుడు కాసేపు ధ్యానంపై ధ్యాస పెట్టండి శ్వాస సంబంధిత వ్యాయామాలు చేయండి. తద్వారా ఫలితం ఉంటుంది.
- నలుగురితో కలవడానికి భయపడితే జీవితంలో ఏదీ సాధించలేం. కాబట్టి దీన్ని క్రమంగా అధిగమించే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం మన ఫ్రెండ్స్ సర్కిల్‌ని పెంచుకుంటూ పోవాలి. మనసులోని నెగెటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టి. మనకు తెలిసిన వారు, బంధువులు ఇరుగుపొరుగు వారు.. ఇలా ఒక్కొక్కరితో కమ్యూనికేషన్‌ని పెంచుకుంటూ పోతే క్రమంగా మార్పు కనిపిస్తుంది. □

# అందమైన మేని కోసం..



శరీరం చురుకుగా ఉండాలన్నా.. అందమైన మేని సొంతం అవ్వాలన్నా రోజూ తగినన్ని నీటిని తీసుకోవడం తప్పని సరి. ఒకసారి పనిలో పడితే చాలు. తలమున్నకలైపోతారు మనలో చాలామంది. ఇక నీళ్లేం గుర్తుంటాయి. మీరూ ఇదే బాపతా? అయితే ఇలా ప్రయత్నించి చూడండి.

- ఇంట్లో ఉన్నా, ఎక్కడికైనా వెళుతున్నా.. వెంట వాటర్ బాటిల్ తప్పనిసరి అన్న నియమం పెట్టుకోండి. అది కళ్ల ముందు ఉంటే అదే మీకు నీళ్ల తాగాలన్న విషయాన్ని గుర్తుచేస్తుంది. దాన్నీ గమనించుకోవట్లేదు అనిపిస్తోందా? అయితే ఎన్నిగంటలకు ఎన్ని నీళ్ల తాగాలో సూచించే బాటిళ్ల వస్తున్నాయి. వాటిని కొనుక్కోండి ఫిట్‌నెస్ యాప్‌ని వేసుకుంటే సరి. ఓ రిమైండర్ పెట్టుకుంటే అదే గుర్తుచేస్తూ ఉంటుంది.
- అస్తమానూ నీళ్లే తాగాలంటే బోర్ కొట్టడం కాయం. దానిలో నారింజ, నిమ్మ, కీర, ఖర్జూర, ఎండుద్రాక్ష వంటివాటిల్లో నచ్చినవి వేసి ఉంచండి. కావాల్సిన పోషకాలు అందడమే కాదు.. తాగాలనే ఉత్సాహం కలుగుతుంది. మజ్జిగ, పాలు, జ్యూస్, కొబ్బరినీళ్లు.. ఇలా ప్రయత్నించినా మంచిదే.
- పుచ్చకాయ, కీర బత్తాయి, నారింజ, వంటి నీరు సమృద్ధిగా ఉండే పండ్లను తీసుకోండి ఇవీ శరీరానికి కావాల్సిన నీళ్లని భర్తీ చేస్తాయి. □

# బ్రేకప్ చెబుతున్నారా?



చిన్నప్పుడి నుంచి ఇద్దరు స్నేహితులు స్నేహం ప్రేమగా మారడంతో పెళ్లితో ఒకటవ్వాలను కుదారు. అయితే అప్పటి వరకు ఏ విషయాన్నైనా ఒకేలా ఆలోచించే వాళ్లిద్దరూ వివాహం చేసుకోవాల నేటప్పటికి భిన్న ధ్రువాలుగా మారారు. విభేదాలు పెరగడంతో బ్రేకప్ చెప్పు కొన్నారు. అలాగే ప్రేమ వివాహంతో ఒక్కటైనా.. జంట ఏడాదిలోపే దూరమయ్యారు. బ్రేకప్ చెప్పడం లేదా విడిపోవడంపై నిపుణులేం చెబుతున్నారంటే..

ప్రేమబంధంలో ఉన్నప్పుడు అభిప్రాయభేదాలు లేనట్లు కనిపిస్తుంది. ఎదుటివారూ చెప్పే ప్రతిదాన్నీ ఆమెదిస్తారు. తీరా అది వైవాహిక బంధంగా మారేటప్పటికి అప్పటివరకు స్నేహితులుగా ఉన్నవారిద్దరి ఆలోచనాతీరుపై పరిస్థితుల ప్రభావం పడుతుంది. స్నేహంలో ఇద్దరే ఉంటారు. బాధ్యతలుండవు. అయితే పెళ్లి అనేసరికి ఇరు కుటుంబాలు, వేరు వేరు సంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది. కొత్త బాధ్యతలొస్తాయి. తల్లి దండ్రులూ, తోబుట్టవుల అభిప్రాయాలనూ ఆ ఇద్దరూ గౌరవించాల్సి ఉంటుంది. పెళ్లికాకుండానే ఇవన్నీ వారి ఆలోచనాతీరును మారుస్తాయి. స్నేహంగా ఉన్నప్పుడు అవతిలివ్యక్తి తీరు ఒకలా కనిపించడం ఎదుటి వారిని ఇబ్బంది పెడుతుంది. ఇప్పుడే ఇలా ఉంటే పెళ్లైన తర్వాత మరెన్ని సమస్యలొస్తాయో అనే భయం ఆ ఇద్దరినీ ఏడడుగులు వేయ కుండానే విడిపోయేలా చేస్తుంది.

**పెళ్లైతే...** వైవాహికబంధంలోకి అడుగుపెట్టే టప్పుడు నూతన దంపతులు భవిష్యత్తును రంగులప్రపంచంగా ఊహించుకుంటారు. ఎలాంటి సమస్య వచ్చిన కలిపి పరిష్కరించు కుండామని కలలు కంటారు. అలాగే అనుకోని సమస్య ఎదురైనప్పుడు దంపతుల్దిరూ కలిసి సమన్వయం చేస్తా. అయితే ఆ సమస్యలెక్కువైనప్పుడు మాత్రం బరువు మెయాలేకపోతారు. తాము ఊహించిన జీవితం అది కాదనే నిరాశకు లోనవుతారు. అక్కడితో ఆ బంధం నుంచి బయటపడాలనుకుంటారు. అలాకాకుండా ఇరువులో ఏ ఒక్కరైనా సరైన రీతిలో ఆలోచించి సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తే వివాహబంధాన్ని కలకాలం నిలుపుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పెళ్లిముందు ఉన్న స్నేహాన్ని కొనసాగిస్తూ ఒకరిని ఒకరు గౌరవించుకుంటే చాలు. ఏ మసస్య అయినా ఆశాశ్వతమే అవుతుంది. సహనాన్ని పాటిస్తే, ఊహించినట్లుగా జీవితాన్ని తీర్చి దిద్దుకోవచ్చు. బ్రేకప్‌కు అవకాశం లేకుండా చేయొచ్చు. □



# సాయం మరవని స్వామీజీ !

తన ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తర్వాత.. స్వామి వివేకానంద స్వదేశానికి తిరిగి వచ్చారు. కొన్నాళ్లకు ఆళ్వారుకు చెందిన కొందరు ప్రముఖులు ఆయనను విందుకు ఆహ్వానించారు. కానీ స్వామీజీ ప్రపథమంగా ఓ పేద వృద్ధురాలి ఆహ్వానాన్ని మన్నించారు. వివేకానంద అతి సాధారణమైన వ్యక్తిలా, పాదచారిగా దేశమంతా పర్యటిస్తున్నప్పుడు సమయానికి భోజనం కూడా లభించేది కాదు. ఆయన ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే! అలాంటి సమయంలో ఆ వృద్ధురాలు స్వామీజీ ఆకలిని గుర్తించి ప్రేమగా చపాతీలు తెచ్చి ఇచ్చేది. ఆమె కారుణ్యాన్ని ఆయన మర్చిపోలేదు. ఆళ్వారుకు రాగానే.. గతంలో తాను తిన్న చపాతీలను, వాటిని వడ్డించిన ఆ వృద్ధురాలిని గుర్తుచేసుకున్నారు. ఆ కబురు విన్న వృద్ధురాలి ఆనందానికి అవధుల్లేవు. ఆమె మునుపటిలా ఎంతో భక్తి శ్రద్ధలతో చపాతీలు చేసి వివేకానందకు వడ్డించింది. స్వామీజీ ఆ చపాతీలను తృప్తిగా ఆరగించి సోదర సాధువులతో 'ఈ పెద్దావిడ చూపించే మాతృవాత్సల్యం మరవ లేనిది. ఆమె ప్రేమతో పెట్టే ఆహారం ఎంత పవిత్రమైందో కదా! అన్నారు. అంతేకాదు వివేకానంద సెలవు తీసుకొని వెళ్ల బోతూ.. ఆ ఇంటి యజమానిని దగ్గరకు పిలిచారు. కొంత డబ్బు ఆయన చేతిలో పెట్టి.. ఆ వృద్ధురాలికి గోప్యంగా ఇవ్వమని చెప్పారు. □



ఆధ్యాత్మికం

# తిన్నాకా ఆకలా?



'అరె.. ఇందాకే తిన్నా కదా! అయినా ఆకలి అనిపిస్తోందేంటి? అంటూ ఏదో ఒక తినుబండారం కోసం వెతకడం! తీరా తిన్నాక మరీ ఎక్కువగా తినేస్తున్నా, బరువు పెరుగుతున్నా అని బాధపడటం. ఇలా మీకూ జరుగుతోందా? దానికి కారణాలేంటో తెలుసా?

- మనకు ఎక్కువ మొత్తంలో ప్రొటీన్, తక్కువ కార్బోహైడ్రేట్స్, కొవ్వులు అవసరమవుతాయి ప్రొటీన్.. గ్లూకోన్ వంటి హార్మోను విడుదలకు కారణమవుతుంది. దీంతో కడుపు నిండినట్లుగా అనిపించి, ఆకలి భావనను దరిచేరనీయదు. అదే అది తగినంత పరిమాణంలో శరీరానికి అందకపోతే ఇలాంటి భావన కలుగుతుంది. కాబట్టి, ప్రొటీన్ సరిగా అందుతోందా అన్నది చెక్ చేసుకోండి.
- పీచు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నారా? ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అంతేకాదు ఆహారంపైకి మనసు మళ్లకుండానూ చూస్తుంది. శరీరానికి ఇది తగినంత అందకపోయినా ఇలా ఆకలి అనిపిస్తుంది. అందుకే ఫైబర్ అధిక మోతాదులో అందించే ఆహారాన్ని తీసుకోవాలి.
- డైట్ అంటే చాలామందికి తక్కువ మోతాదులో తినడమే! ఆనీ మన శరీరంలో స్ట్రెచ్ రెసెపార్ట్స్ ఉంటాయి. ఇవి తీసుకుని పరిమాణం బట్టే కడుపు నిండిందా లేదా అన్న అంచనాకి వస్తాయి. నిండకపోతే మెదడుకి ఆకలి సంకేతాలను పంపిస్తాయి. కాబట్టి , కడుపు నిండా తినండి.. కాకపోతే కెలోరీలు తక్కువ ఉండేలా చూసుకుంటే చాలు. కడుపుపై, మనసూ రెండూ నిండిపోతాయి.
- .మన శరీరంలో ఉండే ప్రధాన హార్మోన్లలో లెప్టిన్ కూడా ఒకటి. ఇది కడుపు నిండిందన్న సంకేతాన్ని మెదడుకు చేరవేస్తుంది. ఇది సరిగా ఉత్పత్తి కాకపోతేనే ఇదిగో ఇలా ఎంత తిన్నా మనసు ఆహారంకేసి లాగేస్తుంది. కాబట్టి, హార్మోనుల్లో అసమతుల్యత ఉండేమో చెక్ చేసుకోవాలి. లేదంటే బరువూ అదుపులో ఉండదు. ఒత్తిడి కూడా అతిగా ఆహారం ముఖ్యంగా స్వీట్లు, జంక్ ఫుడ్‌వైపు మనసు మళ్లేలాచేస్తుంది. కాబట్టి, దీన్నీ చెక్ చేసుకోవాలి.
- సరిగా నిద్రపోతున్నారా? నిద్రలో శరీరం తనని తాను రిపేర్ చేసుకుంటుందని తెలుసుగా? కానీ ఇంటి పనులు, కుటుంబానికి అన్నీ అమర్చాలని మన దాన్నే నిర్లక్ష్యం చేస్తాం. కానీ తగినంత నిద్రలేకపోతే జీవక్రియలన్నీ కుంటుపడతాయి. హార్మోనుల్లో సమస్యలు ఏర్పడి అతిగా ఆకలేస్తుంది. కాబట్టి, రోజులో 7 గంటలు నిద్రకు కేటాయించడం తప్పనిసరి. □

## పోలిగ్రాస్ స్కిల్ అవార్డుకు
# దీపిక నామినేట్



**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్2024-25 సీజన్‌లో ప్రపంచ నంబర్ 1 నెదర్లాండ్స్‌పై ఉత్కంఠభరితమైన సోలో గోల్ చేసినందుకు భారత ఫార్వర్డ్ దీపిక పోలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డుకు నామి నేట్ అయింది. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (సీ.బీ) తాజాగా నామినేషన్లను ప్రకటించింది, ఈ నెల 14వ తేదీ ఉదయం 3:29 వరకు ఓటింగ్ తెరిచి ఉంటుంది. విజేతను పూర్తిగా ప్రపంచ అభిమానుల ఓటింగ్ ద్వారా నిర్ణయిస్తారు, తద్వారా ఈ సీజన్‌లో అత్యంత నైపుణ్యం కలిగిన మరియు చిరస్మరణీయమైన క్షణం లేదా లక్ష్యాన్ని గుర్తిస్తారు. ఫిబ్రవరి 2025లో భువనేశ్వర్‌లో జరిగిన లీగ్ లెగ్‌లో దీపిక అద్భుతమైన ప్రదర్శన చేసి అకట్టుకుంది. కళింగ స్టేడియంలో డచ్ జట్టును 2-2తో డ్రాగా ముగించి, ఉత్కంఠభరితమైన షూటౌట్‌లో విజయం సాధించింది. 35వ నిమిషంలో, భారతదేశం రెండు గోల్స్ వెనుకబడి ఉండగా, 21 ఏళ్ల ఫార్వర్డ్ ఎడమ పార్శ్వం గుండా డ్రిబుల్ చేస్తూ, డచ్ డిఫెన్స్‌ను వెంబడించి, బేస్‌లైన్‌ను అనుసరించి డిఫెండర్ స్టిక్ మీదుగా బంతిని ఫ్లిక్ చేసి, గోల్ కీపర్‌ను దాటి స్మాష్ చేస్తూ అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అలాగే మహిళల విభాగంలో దీపికతో పాటు మరో ఇద్దరు అసాధారణ నామినీలు ఉన్నారు. ఆస్ట్రేలియాపై జరిగిన మ్యాచ్‌లో స్పెయిన్‌కు చెందిన ప్యాట్రిసియా అల్వారెజ్ అద్భుతమైన 3డి నైపుణ్యాలను ప్రదర్శించి తన స్థానాన్ని సంపాదించుకుంది. అల్వారెజ్ అద్భుతమైన బంతి నియంత్రణను ప్రదర్శించింది, పరుగెడుతున్న గోల్ కీపర్‌పై బంతిని గారడీ చేసి, దానిని ప్రశాంతంగా నెట్‌లోకి లాగింది. మరో నామినీ ఆస్ట్రేలియా మహిళా జట్టు, ఇంగ్లాండ్‌పై సొగసైన జట్టు గోల్‌కు గుర్తింపు పొందింది. హాకీరూస్ ప్రత్యర్థి హాఫ్‌లో ఐదు స్పష్టమైన పాస్‌లతో సరళమైన పాసింగ్ సీక్వెన్స్‌ను అమలు చేసి అద్భుతమైన ముగింపులో ముగిసింది.

## కామన్వెల్త్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో..
# విద్యా పిళ్లైకి స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రారంభ కామన్వెల్త్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్యూయిస్ట్ విద్యా పిళ్లై హేబాల్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. మారిషస్‌లోని బాలాక్లావాలో సోమవారం జరిగిన తొలి 6-రెడ్ స్నూకర్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ అయిన పిళ్లై, దక్షిణాఫ్రికాకు చెందిన మెరీనా జాకబ్స్‌ను 5-5తో ఓడించి తన పోటీతత్వాన్ని ప్రదర్శించింది, నిర్ణయాత్మక షూటౌట్‌లో భారత స్టార్ 3-1తో విజయం సాధించింది. హెబాల్, చైనీస్ 8బాల్ అని కూడా పిలుస్తారు, ఇది పూల్ మరియు స్నూకర్ యొక్క అంశాలను మిళితం చేసే ఒక ఆధునిక క్యూ క్రీడ, ఇది చైనీస్‌శైలి టేబుల్‌పై గట్టి పాకెట్స్ మరియు ఖచ్చితత్వం, వ్యూహం మరియు షాట్ మేకింగ్‌ను నొక్కి చెప్పే విభిన్న నియమాలతో ఆడబడుతుంది. ఈ క్రీడలో 47 ఏళ్ల విద్యా అద్భుతమైన ఫామ్‌తో మ్యాచ్‌ను ప్రారంభించి 5-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మిడిల్ ఫ్రేమ్‌లలో జరిగిన రెండు వ్యూహాత్మక తప్పిదాలు దక్షిణాఫ్రికా క్యూయిస్ట్ జాకబ్స్‌పూర్తి ప్రయోజనాన్ని చేకూర్చాయి. జాకబ్స్‌కు అనుకూలంగా ఆట వేగం మారుతున్నప్పటికీ, విద్యా సంయమనంతో ఉండి, తన లోతైన వ్యూహాత్మక జ్ఞానం మరియు అపారమైన మ్యాచ్ అనుభవాన్ని ప్రదర్శించడంతో ఈ షూటౌట్‌లో బలంగా పుంజుకుంది, ఫలితంగా విద్యా 3-1 తేడాతో విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.

## వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో..
# యుకీ భాంబ్రీ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో 2025 వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్ నుంచి భారత్ డబుల్ స్పెషలిస్ట్ యుకీ భాంబ్రీ మరియు భాగస్వామి జియాంగ్ జిన్యు నిష్క్రమించారు. రౌండ్ ఆఫ్ 16 పోరులో రెండో సీడ్ మార్సెలో అరెవాలో మరియు షుయ్ జాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో, ఇండోచైనీస్ జంట 6-7(6), 3-6తో వరుస సెట్లలో ఓడిపోయింది. భాంబ్రీ మరియు జియాంగ్ పోటీకి అత్యుత్తమ ఆరంభాలను ఇవ్వలేదు. వారు కేవలం మూడవ గేమ్‌లోనే నిష్క్రమించి ప్రత్యర్థులకు 1-3 ఆధిక్యాన్ని ఇచ్చారు. అయితే ఏడో గేమ్‌లో తిరిగి విజయం సాధించి మొదటి సెట్‌లో లోటును 3-4కి తగ్గించారు. దాని నుండి ఇద్దరూ తమ సర్వీస్‌లను నిలబెట్టుకున్నారు. భాంబ్రీ మరియు జియాంగ్ మొదటి పాయింట్ గెలుచుకోవడం ద్వారా టైబ్రేక్‌ను బాగా ప్రారంభించారు. అయితే, అరెవాలో మరియు షుయ్ త్వరలోనే 3-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లి వారిని నిరాశపరిచారు. ఇండోచైనీస్ జంట 6-6తో సమం చేయడానికి తిరిగి పోరాడింది. కానీ బ్యాక్‌హ్యాండ్ తప్పిదం కారణంగా కీలకమైన సెట్ పాయింట్‌ను వదులుకుంది. రెండో సెట్‌లో భాంబ్రీ మరియు జియాంగ్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నారు, కానీ ఐదవ గేమ్‌లో వారు విఫలం అయ్యారు. ఈ ఇరువిరి జోడీ అరెవాలో-షుయ్‌లను ఇబ్బంది పెట్టడంలో విఫలమయ్యారు, దీంతో వారు తమ సర్వీస్‌లను నిలబెట్టుకున్నారు. తొమ్మిదవ గేమ్‌లో మరోసారి బ్రేక్ చేశారు. గంటా 24 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో అందరూ క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు.







# టెస్టులో సిక్సర్ల కింగ్స్
## బ్యాటర్ల ధనా ధన్ బాదుడు.. టాప్ 5లో చోటు దక్కని భారత్

**న్యూఢిల్లీ:** టీ20లు వచ్చిన తర్వాత టెస్ట్ క్రికెట్ కాస్త వెనుకబడింది. కానీ ఆటగాళ్లు కూడా కాలనుగుణంగా ఆటతీరు మార్చుకున్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ టెస్ట్ క్రికెట ఆటను వన్డే, టీ20లతో పోలిస్తే తక్కువ మంది చూస్తుంటారు. కానీ ఇప్పుడు కాలం మారింది. టీ20ల ప్రభావం టెస్టుల మీద పడింది. ఇప్పుడు బ్యాటర్లు టెస్టుల్లో కూడా సిక్సర్లతో దుమ్మురేపుతున్నారు. వేగంగా పరుగులు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన పలువురు బ్యాటర్లు ఉన్నారు. సిక్సర్ల టాప్ 5 హీరోల్లో బెన్ స్టోక్స్ 133 సిక్సర్లతో అగ్రస్థానంలో నిలవగా, మెకల్లమ్, గిల్‌క్రిస్ట్, సౌథీ, గేల్ వంటి దిగ్గజాలు కూడా ఈ జాబితాలో ఉన్నారు. ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ ప్రస్తుత కెప్టెన్ బెన్ స్టోక్స్ అగ్రెసివ్ క్రికెట్‌కు సరికొత్త ఉదాహరణ. అతను ఇప్పటివరకు 112 టెస్టుల్లో 201 ఇన్నింగ్స్‌లలో 6781 పరుగులు చేశాడు. ఇందులో ఏకంగా 133 సిక్సర్లు ఉన్నాయి. ఈ సంఖ్యతో స్టోక్స్ టెస్ట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. అతని బ్యాటింగ్ సగటు 35.31 కాగా, 786 ఫోర్లు కొట్టాడు. స్టోక్స్ బ్యాటింగ్ స్టైల్ ఇంగ్లాండ్ బజ్‌బాల్ ఆటతీరులో ముఖ్యమైన భాగం. అలాగే న్యూజిలాండ్ మాజీ కెప్టెన్, ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ కోచ్‌గా ఉన్న బ్రెండన్ మెకల్లమ్, టెస్ట్ క్రికెట్‌లో దూకుడు ఆటకు పునాది వేశాడు. అతను 101 టెస్ట్ మ్యాచ్‌లలో 6453 పరుగులు చేశాడు. అందులో 107 సిక్సర్లు ఉన్నాయి. అతని బ్యాటింగ్ సగటు 38.64 కాగా, 776 ఫోర్లు బాదాడు. బజ్‌బాల్ స్టైల్‌కు ఆద్యుడి చెబుతారు. మెకల్లమ్ దూకుడు ఆటతీరు టెస్ట్ క్రికెట్ పాత ఆలోచనలను మార్చేసింది. మూడో స్థానంలో ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఉన్నారు. అతను బ్యాట్‌తో కూడా ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించాడు. 96 టెస్ట్ మ్యాచ్‌లలో 137 ఇన్నింగ్స్‌లలో 5570 పరుగులు చేశాడు. అతని ఖాతాలో 100 సిక్సర్లు ఉన్నాయి. అతని సగటు 47.60 కాగా, 677 ఫోర్లు కొట్టాడు. ఇక న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీ, బ్యాటింగ్‌లోనూ చాలా ప్రమాదకరం. అతను 107 టెస్టులలో 2245 పరుగులు చేసి, 98 సిక్సర్లు బాదాడు. అతని బ్యాటింగ్ సగటు 15.48 మాత్రమే అయినా, లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు చేయడంలో అతన్ని మించిన వాళ్ళు లేరు. కాగా యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ కేవలం టీ20 క్రికెట్‌లో మాత్రమే కాదు టెస్టుల్లోనూ సిక్సర్ల కింగ్. అతను 103 టెస్టుల్లో 182 ఇన్నింగ్స్‌లలో 7214 పరుగులు చేశాడు. అందులో 98 సిక్సర్లు ఉన్నాయి. అతని సగటు 42.18 కాగా, 1046 ఫోర్లు కొట్టాడు. గేల్ స్టైల్ టెస్ట్ క్రికెట్‌లో కూడా టీ20 లాగే ప్రమాదకరంగా ఉండేది.

# నార్వే చెస్ టోర్నీ విజేతగా కార్ల్‌సెన్
## గుకేష్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** నార్వే గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్‌లో సూపర్ యునైటెడ్ టైటిల్‌ను మాగ్నస్ కార్ల్‌సెన్ కైవసం చేసుకున్నాడు. ప్రస్తుత ప్రంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ సంచలన ఓటమితో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్సెన్ వేగవంతమైన చెస్ ఫార్మాట్లలో తన ఆధిపత్యాన్ని పునరుద్ఘాటించాడు. సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్ క్రొయేషియా 2025 ను ఒక రౌండ్ మిగిలి ఉండగానే గెలుచుకున్నాడు.

నార్వేజియన్ 22.5 పాయింట్లతో ముగించాడు, వెస్లీ సో (20 పాయింట్లు), ముందు టైటిల్‌ను ఖాయం చేసుకున్న భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ 19.5 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచాడు. ప్రతిష్టాత్మకమైన గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరిగిన ఈ ఈవెంట్‌లో ఎలైట్ ఆటగాళ్ల బలమైన ఫీల్డ్ ఉంది. బ్లిట్జ్ విభాగంలో కార్ల్‌సెన్ ప్రదర్శన ఒప్పందాన్ని ఖరారు చేసినప్పటికీ, వేగవంతమైన రౌండ్లలో గుకేష్ అద్భుతమైన ప్రదర్శన మొదట్లో దృష్టిని ఆకర్షించింది. భారత్‌కు చెందిన గుకేష్ టోర్నమెంట్‌ను అద్వితీయంగా ప్రారంభించాడు. తొమ్మిది రౌండ్ల రాపిడ్ విభాగంలో, అతను అద్భుతమైన 14 పాయింట్లు సాధించి, ప్రారంభంలోనే ఆధిక్యంలోకి వెళ్లి మిగిలిన ఫీల్డ్‌పై ఒత్తిడి పెంచాడు.

అయితే, బ్లిట్జ్ విభాగం సవాలుతో కూడుకున్నది కావడంతో పాటు, హై స్పీడ్ ఫార్మాట్‌లో లయను కనుగొనడంలో ఇబ్బంది పడుతున్న గుకేష్ మొదటి తొమ్మిది బ్లిట్జ్ గేమ్‌లలో కేవలం 1.5 పాయింట్లు మాత్రమే సాధించగలిగాడు.

బ్లిట్జ్ యొక్క రిటర్న్ లెగ్‌లో కోలుకున్నప్పటికీ, కార్ల్‌సెన్ యొక్క స్థిరత్వాన్ని అందుకోలేకపోయాడు. అతను అలిరేజా ఫిరోజ్జా (ఫ్రాన్స్), జాన్‌క్రిజ్‌టోఫ్ డుడా (పోలాండ్) కంటే సగం పాయింట్ ముందంజలో ఉండి ఇద్దరూ 19 పరుగులు చేశారు. రాపిడ్ సెగ్మెంట్ తర్వాత గుకేష్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడిన కార్ల్‌సెన్ శక్తివంతమైన పునరాగమనం చేశాడు. బ్లిట్జ్ మొదటి అర్ధభాగంలో అతను 7.5/9 స్కోరు సాధించాడు. రెండవ అర్ధభాగంలో 4/8 జోడించి, చివరి రౌండ్‌కు ముందు టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

# యాంటీ అమెరికా అయితే 10% సుంకాలు
## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక




**వాషింగ్టన్, జులై 7:** బ్రిక్స్ కూటమిలోని దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరించే ఏ దేశంపైనైనా సరే 10 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తామని, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బ్రెజిల్‌లో బ్రిక్స్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధా న్యం సంతరించుకుంది. ఈ సదస్సులో భారత ప్రధాన మంత్రితో పాటు ఇతర సభ్య దేశాల నేతలు అమెరికా సుంకాల విధానాన్ని పరోక్షంగా ప్రస్తావించిన నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది. ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలపై చైనా స్పందించింది. సుంకాల యుద్ధంలో ఎవరూ విజేతలు గా నిలవరని, తాము ఘర్షణను కోరు కోవడం లేదని పునరుద్ఘాటించింది. రక్షణాత్మక వాణిజ్య వైఖరి సరైంది కాద ని చైనా పేర్కొంది. గతంలో అమెరికాచైనాల మధ్య తీవ్రమైన వాణిజ్యయుద్ధం నడిచినప్పటికీ, ఆ తర్వాత కుదిరిన ఒప్పందంతో అది తాత్కాలికంగా సద్దు మణిగింది. కాగా, బ్రిక్స్ కూటమిపై ట్రంప్ ఇటీవల కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆడుకోవాలని చూస్తే, వాణిజ్యపరంగా వారిని దెబ్బతీస్తానని బెదిరించారు. నా హెచ్చరికలతోనే బ్రిక్స్ ప్రతిపాదన బలహీనపడింది. ఒకవేళ వారు మాకు వ్యతిరేకంగా ముందుకెళితే 100 శాతం సుంకాలు వేస్తాను. అప్పుడు నా దగ్గరకే వచ్చి వేడుకుంటారు అని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ప్రారంభమైన బ్రిక్స్ కూటమిలో ఇటీవల ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా సభ్య దేశాలుగా చేరాయి.

# కల్యాణ్ జ్యుయెలర్స్ నికరరాబడుల్లో 31% వృద్ధి


**ముంబై, జూలై 7:** ఆభరణాల విక్రేత కల్యాణ్ జ్యుయెలర్స్ నిరకర రాబడులు 31 శాతం పెరిగాయి. బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు, మరోవైపు భౌగోళిక ఉద్రిక్తతలున్నప్పటికీ కంపెనీ సమిష్టి నికరరాబడులు 5557.63 కోట్లుగా ప్రకటిం చింది. ఈ ఆర్థికసంవత్సరం ఏప్రిల్-జూన్‌త్రైమాసికం లో భారీ లాభాలు ఆర్జించినట్లు నిపుణులు చెపుతు న్నారు. భారత్‌లో సంస్థ కార్యకలాపాలు 31శాతం పెరిగాయి. రాబడుల వృద్ధికూడా పెరిగిందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక అంతర్జాతీయ లావాదేవీల ద్వారా కూడా రాబడులు 31శాతం పెరిగాయి. మొత్తం రాబడుల్లో 15శాతం గ్లోబల్ రెవెన్యూయే ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. మధ్య ప్రాచ్య దేశాల నుంచి 26శాతం రాబడులు రాగా డిజి టల్ ప్లాట్‌ఫామ్ పరంగా చూస్తే 67శాతం రాబడులు పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ 10 షోరూమ్‌లు ప్రారంభించింది. ఎనిమిది కేండీర్‌షోరూమ్‌లు ఉన్నాయి. అమెరికాలో కూడా కల్యాణ్ షోరూమ్‌ను ప్రారంభిం చింది. కంపె నీ భవిష్య త్తులో 170కి పైగా కొత్త షోరూమ్‌లు ప్రారంభిం చాలని నిర్ణయిం చింది. కల్యాణ్‌బ్రాండ్‌మీద కేండీర్ ఫార్మాట్స్‌లో కూడా భారత్, విదేశాల్లోను విస్తరించాలని



నిర్ణయించింది. జూన్ 30వ తేదీ నాటికి కంపెనీ వివిధ బ్రాండ్లను ప్రవేశ పెట్టి 406 షోరూమ్‌లు ప్రారంభించింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గాముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. రిలయన్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించగా.. మీడియా, డిఫెన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,398.08 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,432.89) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,262.23 83,516.82 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 9 పాయింట్ల లాభంతో 83,442.50 వద్ద




స్థిరపడింది. నిఫ్టీ 25,461 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.88గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.